కార్మికలోకం

మార్చి 2002

లోపలి పేజీలలో....
అంతర్జాతీయ మహిళా దినోత్సవ
అనుబంధం

వెల 5/-





GREEN TRIANGLE FOR SAFETY

మార్చి 4 న జాతీయ భద్రతా దినం

మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఎంప్లాయీస్ యూనియన్.

(రి.నం. బి-361, సి.ఐ.టి.యు.)

రిజిష్టర్డు ఆఫీస్ : 22-1-1033, ధారుల్ షఫా, హైదరాబాద్, ఆం.ప్ర. ఫోన్ : 4572961.

బ్రాంచ్ ఆఫీస్ : యం.సి.హెచ్. కాంప్లెక్స్, ట్యాంక్ బండ్, హైదరాబాద్. ఫోన్ : 3229320

జోహార్ ..కామ్రేడ్ ఆలీ అక్తర్ ....

హైదరాబాద్ పాతబస్తీలో ఆనాటి గుడిసెల సంఘం నాయకుడు. తర్వాత మున్సిపల్ కార్మికుల నాయకుడు. తుది శ్వాస విడిచేవరకు మున్సిపల్ కార్మికులు.. కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధనలో ప్రత్యక్ష పాత్రధారి. 1970లో సి.ఐ.టి.యు. ఆవిర్భావం నుండి హైదరాబాద్‌లో సంఘం పెరుగుదలకు అవిరళ కృషి చేసిన అందరిచే ఆత్మీయంగా "అలీసాబ్" అని పిలువబడే కా॥ అలీ అక్తర్ తేది 9-2-2002 న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి సంతాపం తెలియ చేస్తునాం.



ఆయన 1931లో బీబీనగర్‌లో జన్మించారు మెట్రిక్యులేషన్ వరకు చదివారు. ఉమ్మడి ఎ.ఐ.టి.యు.సి.లో హట్స్(గుడిసెల) యూనియన్ కార్యదర్శిగా కృషిచేసారు. దానికప్పడు కా॥ రాజబహదూర్ గౌడ్, కా॥ బ్రిజ్‌రాణి నాయకత్వం వహించేవారు. 1959లో మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్‌కి అధ్యక్షులయ్యారు. అమరజీవి కా॥ లక్ష్మిదాస్ ఆ యూనియన్‌కు సారధ్యం వహిస్తుండేవారు. వారి నాయకత్వంలో మున్సిపల్ కార్మికుల హక్కుల సాధనకు అనేక పోరాటాలు జరిగాయి. 1970లో సి.ఐ.టి.యు. ఏర్పడినప్పడు అలీఅక్తర్ ఆ సంస్థలో చేరి మున్సిపల్ కార్మికులను సమీకరించారు. తన తుదిశ్వాస విడిచేవరకు అకుంటిత దీక్షతో మున్సిపల్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు సి.ఐ.టి.యు. అభివృద్ధికి కృషిచేసారు.

హైదరాబాద్ నగరంలో కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు, హౌసింగ్ సొసైటీలు, లేబర్ కాంట్రక్ట్ సొసైటీలు ఏర్పాటు చేసి వేలాది కార్మికుల సౌకర్యార్థం వాటిని నిర్వహించారు. హుడ్కో ఋణాలు ఇప్పించి వందలాది మంది పేదల ఇళ్ళ నిర్మాణానికి సహకరించారు.

1985లో 29 రోజులు రిలే నిరాహారదీక్షలు నిర్వహించి కాంట్రాక్టు కార్మికులకు బస్‌పాస్‌లు, టవల్స్, చెప్పలు, కొబ్బరినూనె ఇప్పించారు.

తెలుగుదేశం ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలను ప్రపంచబ్యాంక్ అప్పు కోసం కార్మిక చట్టల సవరణలను షరతుగా అమలు జరుపుతున్న పూర్వరంగంలోను యం.సి.హెచ్. కాంట్రాక్ట్ కార్మికులకు రూ॥ 1,950/- కనీసవేతనంగా సాధించటానికి, ఆయన ఎంతో కృషిచేస్తూ వచ్చారు.

దాదాపు 40 సం॥ల పాటు యూనియన్ అధ్యక్షులుగా కా॥ ఆలీఅక్తర్, ప్రధాన కార్యదర్శిగా కా॥ శివమ్మ ఉమ్మడిగా హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ ఎంప్లాయీస్ యూనియన్‌లో ప్రతి పోరాటంలో వీరు ఇరువురు ఉమ్మడిగా నాయకత్వం వహించారు

కా॥ అలీఅక్తర్ కి శ్రద్ధాంజలి.

అంజయ్య
కోశాధికారి

శివమ్మ
ప్రధాన కార్యదర్శి

కార్మిక లోకం
సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ మాసపత్రిక

సంపుటి 18 సంచిక 3
విడి ప్రతి వెల : రూ. 5
సం॥ర చందా - 50

విషయ సూచిక

సంపాదకీయం ---------------- 1
ఐక్య సదస్సు ------------------- 2
పోరు బాటలో గ్రామ సేవకులు ------ 3
ఎపిఎస్ఇబి వర్థంతి ------------ 5
అంగన్‌వాడీ వర్క్‌షాప్ ---------- 6
రైస్‌మిల్ సదస్సు ------------------ 8
ఆరోగ్య సమస్యలు ------------ 12
జాతీయ బద్రత ప్రత్యేకఅనుభందం --- 15-23
యన్‌పిఆర్ స్మారక సభ ------- 24
అనంత రైతాంగ పోరాటం ---- 26
రాష్ట్ర బడ్జెట్ ---------------- 27
కేంద్ర బడుడ్జెట్ -------------- 28
జాతీయ పరిణామాలు -------- 29
మహిళా స్పెషల్ ----------- 30-36
సిమెంట్ కార్మకుల పోరాటం -- 37
ఇపిజెడ్ ---------------------- 38
ఏ.పి పబ్లిక్ సెక్టార్ వర్క్‌షాప్39-40

సంపాదక వర్గం
పర్సా సత్యనారాయణ
ఎం.ఎ. గఫూర్, ఎస్. వీరయ్య
ఆర్. సుధాభాస్కర్
రోజా, అరుణ
ఎడిటర్ : వై. సిద్ధయ్య
మేనేజర్ : పి.రాజారావు

సంపాదకీయం

మార్చి 14 - నిరసనోద్యమం

కేంద్ర మంత్రివర్గం ప్రభుత్వం పారిశ్రామిక వివాదాల చట్టానికి సవరణకు పచ్చజెండా పూపింది. 1000 మందిలోపు కార్మికులున్న సంస్థల మూసివేత, లాకౌట్, రిట్రెంచిమెంట్లకు ఇకపై ప్రభుత్వ అనుమతి పనిలేదు. యజమానులకు పూర్తి స్వేచ్ఛ. ఇది కార్మికుల బేరసారాల హక్కుపై సమ్మెటపోటు.

11 లక్షల మందిని అదనపు సిబ్బంది పేర వుద్యోగాలకు ఎసరు పెట్టారు. వారంతా వీధులపాలు అవుతారు.

కార్మిక వర్గం పై వాజ్‌పేయి ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. స్వదేశీ పెట్టుబడి దారులకు, బహుళజాతి సంస్థలకు కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు పోటీపడి గులాంగిరీ చేస్తున్నాయి. కార్మిక హక్కులను కాలరాయాలని పలు చట్టాలలో మార్పుకు సిఫారసు చేసింది చంద్రబాబు ప్రభుత్వం. ఈ సిఫార్సులను కేంద్రం ఆమోదం కోసం చాలా నెల్లక్రితమే పంపింది.

వినాశకరమైన ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధనాలను విడనాడవలసిందిగా కేంద్ర కార్మిక సంఘాలు పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ తదితర అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి దాని మిత్రపక్షాలను ప్రజలు తిరస్కరించారు. ఇందుకుకారణం ప్రపంచబ్యాంకు విధానాల అమలు. ప్రజలపై భారాలు. వారిలో పెరిగిన అసంతృప్తి. ఈ వాస్తవాలను బిజెపి అంగీకరించటంలేదు.

ఈ ఫలితాల వల్ల ఎన్.డి.ఎ. సర్కారుకు ఎలాంటి ప్రమాదం లేదని, తమ విధనాలు మార్చుకోనవసరం లేదని ఎన్.డి.ఎ. కన్వీనరు జార్జిఫెర్నాండజ్ బుకాయిస్తున్నారు.

ఈ దాడుల వేగం మరింత పెంచుతూ బడ్జెట్ కూడా ప్రతిపాదించారు.

టి.యు. చట్టాలలో మార్పుల సిఫారసుల కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన 2వ లేబరు కమిషన్ తన సిఫార్సులను ఇంతవరకు ఇవ్వలేదు. అంతవరకు కూడా సర్కారు ఓపిక పట్టలేకపోతున్నది. జెట్ వేగంతో అమలు పరిచేందుకు వురకలు వేస్తున్నది.

అదే వేగంతో ఈ దాడులను త్రిప్పికొట్టాలి. సరిగ్గా ఇదే సమయానికి కేంద్ర కార్మిక సంఘాల మధ్య ఐక్యత ఒకడుగు ముందుకు వేయటం, ఐక్య ప్రతిఘటనకు ఉపక్రమించటం ముదావహం.

ఇంతకాలంగా ఐక్యకార్మికోద్యమానికి దూరంగా వుంటూ, సంస్కరణలకు స్వాగతం పలికిన ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వం ప్రతిఘటనలో కలసి రావాలని నిర్ణయించటం సంతోషకరం.

కేంద్ర, రాష్ట ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చి 14న దేశ వ్యాపిత నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఫిబ్రవరి 19న జరిగిన కార్మిక సంఘాల రాష్ట సదస్సు నిర్ణయించింది. ఆ రోజు రాష్టమంతా నిరసన కార్యక్రమాలు వెల్లువెత్తాలి.

ఐక్య ప్రతిఘటన కొనసాగాలి. కార్మిక వర్గంలో పోరాటాల పట్ల విశ్వాసం పెంచాలి. ఈ క్రమం కేవలం ప్రదర్శనలకే పరిమితం కారాదు. సమ్మె వంటి సమరశీల రూపం తీసుకోవాలి. పలురంగాలు, సంస్థల కార్మికులు పాలకుల విధానాలకు వ్యతిరేకంగా విడి విడి పోరాటాలు చేస్తున్నారు. ఆ పోరాటాలన్ని, ఒకే ప్రవాహంగా మారాలి. పాలకుల దాడులకు ధీటైన ప్రతిఘటన ఇవ్వాలి. పార్లమెంటులో ఐ.డి. చట్టంలో మార్పుల బిల్లు ఆమోదం పొందకుండా చూడాలి.

కార్మిక సంఘాల రాష్ట్రస్థాయి ఐక్య సదస్సు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్మిక వ్యతిరేఖ విధానాలపై కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలని నిర్ణయించాయి. హైదరాబాద్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 19న కార్మిక సంఘాల ఐక్య సదస్సు జరిగింది. సదస్సులో ఏడు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. సి.ఐ.టి.యు. అఖిల భారత కార్యదర్శి డబ్ల్యు. ఆర్. వరదరాజన్, రాష్ట్ర ప్రధాన కర్మదర్శి సుందరేశన్, ఐ.ఎఫ్.టి.యు. ప్రధాన కార్యదర్శి డి.వి. కృష్ణ, ఐ.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు ఎల్లయ్య, ఎ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొట్లూరి నాగేశ్వర రావు, యు.టి.యుసి. (ఎల్.ఎస్) నాయకులు నరసింహరావు సదుస్సులో ప్రసంగించారు.

వందల సం॥లుగా సాధించుకున్న హక్కులను పాలకులు కాలరాస్తున్నారు. కార్మికులు కొత్త యూనియన్‌లు ఏర్పాటు చేసుకోకుండా చట్టాలు తెస్తున్నారు. పి.ఎఫ్‌లో కోత విధుస్తున్నారు, ప్రభుత్వం విధానాలు ఇలానే కొనసాగితే కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్ధక మవుతుందని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు.

తీర్మానాలు : సదస్సు మొత్తం 12 తీర్మానాలను ఆమో దించింది అందులో ముఖ్య మైనవి , మార్చి 14న దేశవ్యాప్తంగా నిరసన దినం పాటించాలి. ఐక్య పోరాటాలు నడపాలి. జిల్లాల వారీగా సదస్సులు నిర్వ హించాలి. కార్మికుల ను, కర్షకులను చైతన్యవంతులను చేయాలి. జీవో 26ను సవరించాలి.

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయితీ కార్మికుల యూనియన్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ఒంగోలు బైపాస్‌రోడ్డులో ఫిబ్రవరి 16న రాస్తారోకో నిర్వహించారు.

జిల్లా గౌరవాధ్యక్షులు ఎ. రామాంజనేయులు, ఎం. సాంబశివరావు, సి.హెచ్. శ్రీనివాసరావు, కాలం సుబ్బారావు, గ్రామ సేవకులనుద్దేశించి ప్రసంగించారు.

డిమాండ్స్ :

పంచాయితీ కార్మికులను వీలు కల్పించే జీవో 26ను సవరించాలి, జివో 112 ప్రకారం అందరికీ రెగ్యులరైజ్ చేయాలి, అర్హులైన వారిని గ్రామ కార్యదర్శులుగా నియమించాలి, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

గేదెలతో ప్రదర్శన

ప్రభుత్వ ఉద్యోగులను రోడ్డున పడేసే జీ.వో.24ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 30న విశాఖపట్నంలో గేదెలతో ఊరేగింపు జరిపారు. సి.ఐ.టి.యు. ఆఫీసు నుంచి కలెక్టరేట్ వరకు ఈ ఊరేగింపు జరిగింది. సి.ఐ.టి.యు. నాయకత్వంలో ఆర్ & బి., ఇరిగేషన్ ఉద్యోగులు, సి.ఐ.టి.యు. కార్యకర్తలు పెద్దయెత్తున ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శన అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన బహిరంగ సభలో వర్క్‌చార్జ్‌డ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాలరావు, సిటు నాయకుడు జి.యన్.రాజేశ్వర రావు ప్రసంగించారు. అన్ని శాఖలలో పనిభారం ఎక్కువగా ఉంది. అదనంగా సిబ్బంది అవసరం వుంది. అయినా మిగుల సిబ్బంది ఉన్నారనే సాకుతో ప్రభుత్వం వారిని తొలగించే ప్రయత్నం చేస్తున్నదని వారు ఆరోపించారు. గత 20 సంవత్సరాలుగా రెగ్యులర్ స్కేల్స్‌తో పని చేస్తున్న ఇరిగేషన్, ఆర్ & బి, పంచాయితీరాజ్ శాఖలలో వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగులందరినీ మిగుల

సిబ్బంది పేరుతో తొలిగించాలని చూస్తున్నదని వారు ఆరోపించారు.

ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతున్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ విధానలను ఐక్యంగా తిప్పికొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. సభానంతరం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలిస్తూ, జీ.వో.24ను కలెక్టరేట్ ఎదుట తగుల బెట్టారు.

చదవండి ! చదివించండి !!

కార్మిక వర్గ మాస పత్రిక "కార్మిక లోకం"

విడి ప్రతి : రూ.5/- సంవత్సర చందా : రూ. 50/-

పోరాడి గెలిచిన గ్రామసేవకులు

ఒక్క కలం పోటుతో 55వేల మంది గ్రామ సేవకులను ఒదిలించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యత్నించింది. రెవిన్యూశాఖ భవిష్యత్తు గురించి వివరించే జీవో నెం. 369లో గ్రామ సేవకులనబడేవారున్నారన్న స్పృహకూడా లేకుండా వీరిని గురించి కనీస ప్రస్తావన చేయలేదు. 2001 ఆగష్టు, సెప్టెంబరు మాసాలలో జరిగిన ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశాలలో గ్రామ సేవకులను తొలగించాలన్న ప్రతిపాదనకూడా పరిశీలించారు.



అందువల్లనే, ఉద్దేశ పూర్వకంగానే జీవోలో గ్రామ సేవకుల గురించి ప్రస్తావించలేదు. ప్రమోషన్ లిస్టులన్నీ నిలుపుదల చేస్తూ మెమో. నం. 299 జారీ చేశారు. జీవో నెం. 774 ద్వారా వీరందరినీ గ్రామ పంచాయితీలకు మునిసిపాలిటీలకు పంపించి చేతులు దులుపుకోవాలనుకున్నది. ఉన్న ఉద్యోగులకే గ్రామ పంచాయితీలు, మునిసిపాలిటీలు వేతనాలు చెల్లించలేక పోతున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు సాధించుకున్న హక్కుల జీవోలన్నీ రద్దు చేసింది. అప్పటికే వేతవనాల పెంపుకోసం సంవత్సర కాలంగా ఆందోళన చేస్తున్న గ్రామ సేవకులకు ఈ పరిమాణాలతో గుండెల్లో రాయి పడ్డట్టయింది. వెన్వెంటనే ఉద్యోగాలు కాపాడుకునేందుకు, వేతనాలు ప్రతి నెలా గ్యారెంటీగా చెల్లించేందుకు పోరాటం ప్రారంభించాల్సి వచ్చింది.

గ్రామ సేవకుల సంఘంతో గానీ, రెవిన్యూ అసోసియేషన్‌తో గానీ కనీసం చర్చించడానికి కూడా ప్రభుత్వం సిద్ధ పడలేదు. పైగా ఓబులేషు, గోపాలరావు, సతీష్ వంటి తొత్తులతో ప్రభుత్వం మంచి చేసిందని, వెంటనే గ్రామ పంచాయితీలలో చేరాలని ప్రకటనలు చేయించి గందరగోళ పరచేందుకు ప్రయత్నించింది.

ఇన్ని ప్రయత్నాలను కూడా గ్రామ సేవకులు ఒక తాటిమీద నిలిచి పోరాడి ఎదుర్కొన్నారు. ధర్నాలు, ప్రదర్శనలు, అర్ధనగ్న ప్రదర్శనలే కాకుండా రోదన వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. జనవరి 21న రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ కార్యలయాలను ముట్టడించిన తరువాత గాని ప్రభుత్వం చర్చలకు సిద్దపడలేదు. హామీలు వ్రాత పూర్వకంగా వచ్చేదాకా పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. అనేక చోట్ల మంత్రులను ఘెరావ్ చేశారు. ఫిబ్రవరి 25న వేలాది మంది గ్రామ సేవకులు హైదరాబాద్ నగర నడి బొడ్డున కదం తొక్కారు. ఫలితంగా ముఖ్యమంత్రితోనూ,. మంత్రి వర్గ ఉపసంఘంతోనూ చర్చలు జరిగాయి. అప్పటికే వేతనాలు ట్రెజరీలనుండే చెల్లించే విధంగా జనవరి 26 విడుదలయ్యింది. జాబ్ చార్ట్ వెలువడింది. మరికొన్ని రద్దయిన సౌకర్యాలు పునరుద్దిస్తూ ఆదేశాలు జారీ అయినాయి. 20 శాతం ప్రమోషన్లు రిజర్వేషన్‌తో సహా మిగతా జీవోలన్నీ నెల రోజుల్లోగా విడుదుల చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. జీవోలలో సవరణలు, ఇతర సమస్యలు చర్చించేందుకు గ్రామ సేవకుల నాయకులతో అధికారులు నిర్ణయించారు. ఈ రెండు మాసాల వేతనాలు వెంటనే అందరికీ చెల్లించడానికి అంగీకరించారు.

రెండు నెలల సమరశీల పోరాటంతో ప్రభుత్వ ఎత్తుగడను గ్రామ సేవకులు చిత్తు చేశారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసుకొని రానున్న కాలంలో తగు సమయంలో వేతనాలకోసం పోరాడాలని నిర్ణయించారు. ఏమైనా ఉద్యోగ భద్రతకు ముప్పు ఇంకా పోలేదని, ఎప్పుడైనా ఈ సమస్య మళ్ళీ ముందుకు రావచ్చుననీ గ్రామ సేవకుల నాయకులు హెచ్చరించారు. ఎలాంటి సమస్యలెదురైనా పోరాటానికి సిద్దంగా ఉండాలని గ్రామ సేవకులకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రితోను, మంత్రివర్గ ఉపసంఘంతోను జరిగిన చర్చలలో సిపిఐ(ఎం) శాసన సభాపక్ష నాయకులు నోముల నర్సింహయ్య, గ్రామ సేవకుల సంఘం గౌరవాధ్యక్షులు,

ఉప్పెనలా కదలిన గ్రామసేవకులు

ఫిబ్రవరి 25, హైదరాబాద్ మహానగరం రైల్వే స్టేషన్‌లు, బస్టాండులు, ప్రధాన కూడళ్ళు .... అంతటా గ్రామసేవకులే. చేతిలో సద్దిమూట, చంకన పసిబిడ్డలతో స్త్రీలు, తలగుడ్డ బిగించి, ఒకచేత కఱ్ఱ, బ్యానర్లుపట్టి, ప్లేకార్డులు ధరించి.... గుంపులు గుంపులుగా, చీమలదండుల్లా.... అందరిగమ్యం ఇందిరాపార్క్‌కే.

ఇందిరాపార్క్ నుండి సుందరయ్య పార్క్ వరకు వుప్పెన తరంగాల్లా గ్రామసేవకుల భారి ర్యాలీ కదిలింది. రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వ విధానాల పట్ల ఆక్రోశం, పోరాటాలపట్ల విశ్వాసంతో నిండిన నినాదాలు నగర వీధుల్లో మిన్నుముట్టాయి. డప్పులమోత, పాటలహోరు, కదం తొక్కుతూ, పదంపాడుతూ క్రమశిక్షణ యుతంగా వ్యూహాత్మకంగా ప్రదర్శన సాగింది.

సుందరయ్య పార్క్‌వద్ద జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ గ్రామసేవకుల సంఘం అధ్యక్షులు డి.రాజలింగం అధ్యక్షత వహించారు. సంఘం గౌరవాధ్యక్షులు నర్రా రాఘవరెడ్డి, సి.పి.ఐ.(యం) శాసనసభా పక్షనాయకులు నోముల నర్సింహయ్య, కాంగ్రెస్ శాసనసభ్యులు టి.జీవన్‌రెడ్డి, బొమ్మా వెంకటేశ్వర్లు, ఎం.రత్నాకరరావు, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు కె.లక్ష్మయ్య, సిఐటియు ప్రధాన కార్యదర్శి యస్.వీరయ్య, సంఘం లీగల్ అడ్వయిజర్ జి.రాములు, సంఘం ప్రధానకార్యదర్శి ఎన్.లక్ష్మినారాయణ ప్రసంగించారు. వక్తలందరూ గ్రామసేవకుల సుదీర్ఘపోరాటానికి తమ మద్దతు తెల్పారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని దుయ్యబట్టారు. సమస్యలు సత్వరం పరిష్కరించకపోతే వుద్యమాన్ని వుధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మాజీ శాసన సభ్యులు నర్రా రాఘవరెడ్డిగారు, గౌరవ సలహాదారు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.రాములు, గ్రామ సేవకుల సంఘం అధ్యక్షులు దొంతుల రాజలింగం, సహాధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు అంజయ్య. ప్రధాన కార్యదర్శి టి. లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాఘవులు పాల్గొన్నారు.

మార్చి 8న మునిసిఫల్ ఉద్యోగుల కలెక్టరేట్ ధర్నాలు

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉద్యోగులకున్న మెడికల్ ఇన్వాలిడేషన్, కంపాసిడేటివ్ అపాయిట్‌మెంట్ రద్దు, మున్సిపాలిటీలలో వి.ఆర్.ఎస్ అమలు చేయాలనే నిర్ణయాలను నిరసిస్తూ కాంట్రాక్టు కార్మికులకు, డ్వాక్రా గూపు మహిళలకు కనీస వేతనాలు 1950/- అమలు చేయాలని ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మార్చి 8న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్‌కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని ఎ.పి. మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి నిర్ణయించింది. ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో ధర్నాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఎ.పి. మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

వర్క్‌చార్జ్‌డ్ కార్మికుల పాలిటి ఉరితాడు. జీ.వో.నెం. 24 దగ్ధం.

ఇరిగేషన్, ఆర్&బి, పంచాయితీ రాజ్ శాఖలలో మిగులు సిబ్బంది పేరిట వర్క్‌చార్జ్‌డ్ కార్మికులన తొలగించే జీ.వో.24 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 11న మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయం ముందుధర్నా నిర్వహించారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలకృష్ణయ్య గౌడ్ ధర్నాకు నాయకత్వం వహించారు. ఈ ధర్నాలో రాష్ట్ర అధ్యక్షులు కొండ్రగుంటవెంకటేశ్వర్లు కార్మికులను వుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజ్యాంగానికి కట్టుబడి ఉండటం లేదని విమర్శించారు. వర్క్‌చార్జ్‌డ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే జీ.వో జారీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ప్రపంచబ్యాంకు షరతులను అమలు చేస్తూ పైన పేర్కొన్న మూడు శాఖలలో 80 శాతం మందిని మిగులు సిబ్బందిగా గుర్తించారు. కీలకమైన పై మూడు శాఖల నుంచి దాదాపు 22 వేల మంది కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ జీ.వోను రద్దు చేసేంత వరకు ఆందోళన చేసి, ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జి.మల్లయ్య, షేక్ మహ్మద్, బాలరాజు, సనత్ కుమార్‌లు కూడా ప్రసంగించారు.

ధర్నా అనంతరం జీ.వో.ప్రతిని కార్మికులు తగులబెట్టారు. తర్వాత పట్టణ వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పి.రాములు, నారల్ కరన్నల్ ఎం.పి., ఎం.జగన్నాధం, కలెక్టర్‌లకు వినతి పత్రాలు సమర్పించారు.

గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండలకమిటీ ఎన్నిక

సి.ఐ.టి.యు. మండల ఇన్‌ఛార్జ్ కొల్లాపురం కోటిలింగం అధ్యక్షతన, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో ఫిబ్రవరి 4, 2002న జరిగిన ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. గౌరవాధ్యక్షులు పెద్దారపు రమేశ్, అధ్యక్షులు రాకం వెంకన్న, ఉపాధ్యక్షులు బూర రమేశ్, కార్యదర్శి కాట శ్రీనివాస్, సహాయ కార్యదర్శి లక్ష్మి నర్సయ్య, కోశాధికారి కోమల్ రెడ్డి, ఇంకో ఐదుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల నుండి 70 మంది గ్రామసేవకులు సమావేశానికి హాజరైనారు.

మస్కురన్న లేవరో

స్ఫూర్తి

పల్లవి : మస్కురన్న లేవరో
బరిశోలె మెరవరా
ఎడొందల డెబై
నాలుగు జీ.వో.నాప

జమీందార్ల బండి ముందు
ఎద్దోలే ఉరికినాము
కల్లుకుండ లెత్తుకొచ్చి
దొరలింట్లో పెట్టినాము-
వెట్టి చేసి నాటి నుండి
ఒట్టి బతుకులాయే నేడు ॥మస్కు॥

అధికార్లు ఊళ్ళకోస్తే
అందిరిని పిలవాలె
పుట్టినా సచ్చినా
లెక్క మనమె చెప్పాలె
సస్తుంటె నేడు మనము
లెక్కలేసె టోడు లేదు ॥మస్కు॥

ఆకస్మాత్తు గెవరైనా
సచ్చిపోతె సూడాలి
పై వారు వచ్చెవరకు
శవం పక్కనుండాలి
పాడె కట్టెవరకుంటె
పాపమన్న వారు లేరు ॥మస్కు॥

తెల్లారు ఝాము లేసి
చెరువు తూము సూడాలి
అర్ధరాత్రి వరకైనా
ఆఫీసులో ఉండాలె
పగలైనా రాత్రైనా
పనిగంటలు లేవు మనకు ॥మస్కు॥

అధికారం లేకున్నా
గ్రామానికి పోలీసుము
చేతిలున్న వతన్ హక్కు
చేయిజారి పోతున్నది
కళ్ళు మూసుకుంటె మనం
కావలోళ్ళు కానరారు ॥మస్కు॥

మస్కురోళ్ళు నీరుడోళ్ళు
మంటలై లేచినాము
సి.ఐ.టి.యు.అండతోటి
సంఘమై నిలిచినాము
జీ.వో. రద్దు చేసేవరకు
బరిశెలెత్తి దించబోము. ॥మస్కు॥

పలుచోట్ల విద్యుత్ బోర్డు 3వ వర్ధంతి

అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని పొందిన ఎ.పి.ఎస్.ఇ.బి.ని 1, ఫిబ్రవరి 1999న జెన్‌కో, ట్రాన్స్‌కోలుగా విభజించారు. ఒరిస్సాలో సంస్కరణల వల్ల విద్యుత్ ఛార్జీలు మూడు రెట్లు పెరిగినవి. వ్యవసాయరంగం బాగా నష్టపోయినది. సంస్కరణల ఉద్దేశ్యం నెరవేర లేదు. కానీ ఒరిస్సా విద్యుత్ రంగ అనుభవం నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం గుణపాఠం నేర్చుకున్నట్లులేదు. సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టినది.

గతంలో 60 లక్షల సర్వీసులు ఉండేవి. ఇప్పుడు అవి రెట్టింపు అయ్యాయి. దాంతో పనిభారం పెరిగింది. అధికారుల వేధింపులు అధికమయ్యాయి. కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయటం లేదు. గత పది సం॥లుగా పని చేయుచున్న వారికి ప్రాధాన్యం ఇవ్వకుండా,కొత్త వారికి ఉద్యోగాలు ఇస్తున్నారు.

విద్యుత్ బోర్డును విభజించి 3 సం॥రాలు అయిన సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ బోర్డు వర్ధంతి సభలు విజయవంతంగా నిర్వహించినది.

నెల్లూరు జిల్లాలోని నెల్లూరు, కావలి, కోవూరు, గూడూరు ప్రాంతాల్లో యు.ఇ.ఇ.యు ఆధ్వర్యంలో ఎ.పి.ఎస్.ఇ.బి. 3వ వర్ధంతి

సభలు జరిగాయి. నెల్లూరులో జరిగిన సంతాప సభలో యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల సూరిబాబు, యూనియన్ నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు ఎన్.రమణయ్య, ఎం.హనుమంత రావు ప్రసంగించారు. గూడూరు ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట సంతాప సభ జరిగింది. యూనియన్ నాయకులు జనార్ధన రెడ్డి, చంద్రయ్య ప్రసంగించారు.

కావలి డి.ఇ.ఒ. కార్యాలయం ఎదుట సంతాప సభ జరిగింది. స్థానిక సి.పి.యం. నాయకులు పి.శ్రీరాములు, టి.మాల్యాద్రి, యూనియన్ నాయకులు వి.ప్రభాకర శర్మ ప్రసంగించారు.

కోవురులో జరిగిన సంతాప సభలో యూనియన్ రాష్ట్రకమిటీ సభ్యులు ఎస్.రమణ ప్రసంగించారు. ఎన్.టి.యస్. మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా ఖమ్మం, పాల్వంచలో ఉద్యోగులు తృతీయ వర్ధంతి సభలు నిర్వహించారు. విజయవాడ, ఇబ్రహీం పట్నంలో వర్ధంతి సందర్భంగా విషాద దినంగా పాటించారు. ది టిపిపియస్ పాతగేట్ వద్ద పి.సుందరరావు అధ్యక్షతన సభ జరిగింది. ఎ.కామేశ్వర రావు, ఎల్.ఏసేబు తదితర నాయకులు ప్రసంగించారు.

కెటిపియస్ అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన సంతాపసభలో 2 వేలమంది కార్మికులు పాల్గొన్నారు. టి.కృష్ణ మూర్తి సభకు అధ్యక్షత వహించారు. ఎం.సాంబశివరావు, ఎన్.కిరణ్ లు సభనుద్దేశించి ప్రసంగించారు.

యు.ఇ.ఇ.యు. నెల్లూరు జిల్లా 3వ మహా సభలు

యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంపాయీస్ యూనియన్ నెల్లూరు జిల్లా 3వ మహా సభలు టౌన్ ల్ లో జనవరి 20న జరి గినవి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుధాభాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకుకు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం ప్రేశపెట్టిన సంస్కరణలు ఉద్యోగులకు భద్రత లేకుండా చేసాయని, వీటికి వ్యతిరేకంగా ప్రజల సహ కారంతో ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

యూనియన్ రాష్ట్రఅధ్యక్షుడు సయ్యద్ బీబుల్లా, మాజీ శాసనసభ్యులు జెక్కా వెంకయ్య ,సి.ఐ.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి నారు కృష్ణయ్య, కార్యదర్శి జి.ధశరధరామయ్య, ఎన్.జి.ఒ. అధ్యక్షులు యన్.నారాయణ, శ్రామికమహిళ జిల్లాకన్వీనర్ యస్.కె.రెహ నాబేగం, ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ప్రసంగించారు.

మహాసభలో ప్రసంగిస్తున్న ఆర్. సుధాభాస్కర్

నూతన కమిటీ :

సభానంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టి.వెంకటరామి రెడ్డి, కార్యదర్శిగా దుగ్గిరాల సూరి బాబు, మరో17 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యు.ఇ.ఇ.యులో చేరిక

50 మంది ఉద్యోగులు యూనియన్‌లో చేరిక తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎ. పద్మనాభరావు, వి.వి.గోపాల్ ఎ.పి.ఇ. యూనియన్ నాయకులు డి. సుబ్రహ్మమణ్యం, వి.వి. సుబ్బయ్యల నాయకత్వాన 50 మంది పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు ఫిబ్రవరి 7న యూనియన్‌లో చేరారు.

జయప్రదమైన అంగన్‌వాడీ రాష్ట్ర వర్క్‌షాపు

ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర నిర్మాణ వర్కుషాపు 2002 ఫిబ్రవరి 9,10 తేదీలలో ఒంగోలులో జరిగింది. 20 జిల్లాల

వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న యూనియన్ ప్రధాన కార్యదర్శి డా॥ హేమలత

నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరయ్యారు. వర్కుషాపు ప్రారంభానికి ముందు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కా॥ఎం.ఎ.గఫూర్ జెండా ఆవిష్కరణ చేశారు. అంగన్‌వాడీ ఫెడరేషన్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి కా॥కె.హేమలత ప్రారంభోపన్యాసం చేసారు. తరువాత యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.రోజా నిర్మాణ పరిస్థితిపై రిపోర్టును ప్రవేశపెట్టారు. ప్రతినిధులంతా గ్రూపులుగా ఏర్పడి రిపోర్టులోని అంశాలపై చర్చించారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై మరింత వత్తిడి తెచ్చేందుకు ఆందోళనా కార్యక్రమాలను వర్కుషాపు రూపొందించింది. రానున్న కాలంలో యూనియన్‌ను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు ప్రజల మద్దతును కూడగట్టాలని నిర్ణయించింది.

తీర్మాణాలు :

అంగన్‌వాడీల జీతాలను బడ్జెట్ కంట్రోలు నుండి తొలగించి ప్రతినెల సక్రమంగా చెల్లించాలని, అదనపు పనికి అదనపు వేతనం గ్రూప్ ఇన్సూరెన్సు సౌకర్యం సంక్షే నిధి, గ్రామస్థాయి నియామకాల్లో అంగన్‌వాడీల నిర్ధిష్టమైన కోటాకేటాయింపు తదితర కేంద్ర ప్రభుత్వ సిఫారసులు వెంటనే అమలు చేయాలని, హెల్పర్స్‌కు టి.ఏ, డి.ఏలు ఇవ్వాలని, సూపర్ వైజర్ పరిక్షలు వెంటనే నిర్వహించాలని, పండగ అడ్వాన్స్ చెల్లించాలని తదితర కోర్కెల సాధనకు ఈక్రింది ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని యూనియన్ పిలుపు నిచ్చింది.

కార్యక్రమాలు :

1. ఫిబ్రవరి 3వ వారంలో ముఖ్యమంత్రికి సంతకాలు సేకరించాలి.
2. మార్చి మొదటివారంలో ప్రజలనుండి సంతకాలు సేకరించాలి.
3. మార్చి 27, 28 తేదీలలో 2 రోజుల సమ్మె చేయాలి. సమ్మె మొదటి రోజున ప్రాజెక్టు కేంద్రాలలోను , 2 వ రోజు జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు, సామూహిక నిరహారదీక్షలు చేయాలి. స్థానిక అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలి.
4. వర్కుషాపు చివరిలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కా॥ఎం.ఎ.గఫూర్ ముగింపు వుపన్యాసం చేయగా కా॥పి.ప్రశాంతి వందన సమర్పణతో వర్క్‌షాపు ముగిసింది.

వార్తా పత్రికల రిజిస్ట్రేషన్

"కార్మికలోకం" పత్రిక యాజమాన్యం - ఇతర వివరాల స్టేట్‌మెంట్

ప్రచురణ స్థలం	:	హైదరాబాద్
పత్రిక ప్రచురణ కాలం	:	మాసపత్రిక
ముద్రాపకుని పేరు	:	నండూరి ప్రసాదరావు
జాతీయత	:	భారతీయుడు
చిరునామా	:	1-1-60/4 ఎన్.వి. భాస్కరరావు స్మారక కేంద్రం, ముషీరాబాద్, హైదరాబాద్ - 20
ప్రచురణకర్త పేరు	:	నండూరి ప్రసాదరావు
జాతీయత	:	భారతీయుడు
చిరునామా	:	పైన తెలిపినదే
యాజమాన్య వివరాలు	:	పత్రిక ఆస్తులన్నీ సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీకి చెందినవి.

నండూరి ప్రసాదరావు అను నేను పైన ప్రకటించిన వివరములన్నీ యదార్థమని పేర్కొనుచున్నాను.

నండూరి ప్రసాదరావు
ప్రచురణకర్త

మోటార్ వర్కర్స్ శిక్షణా తరగతులు

ఆంధ్ర ప్రదేశ్ లారీ & మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా దామరమడుగులో ఫిబ్రవరి 4,5 తేదీలలో రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు జరిగాయి. 8 జిల్లాల నుండి 140 మంది ఆటో, ప్రైవేట్ బస్సు, లైట్ వెహికిల్స్ డ్రైవర్స్ పాల్గొన్నారు. సుందరయ్య కల్యాణ మండపంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కా॥ నారు క్రిష్ణయ్య జెండా ఆవిష్కరణతో శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దోపిడి పద్ధతులు, నూతన ఆర్థిక విధానాలు ట్రాన్స్‌పోర్ట్ రంగంపై ప్రభావం అనే అంశం పై భూపాల్, రెండవ రోజు సి.ఐ.టి.యు. విశిష్టత, నిర్మాణం, యూనియన్ పని విధానం పై సి.ఐ.టి.యు. రాష్ట్ర కార్యదర్శి వై.సిద్ధయ్య బోధించారు. క్లాసులను సుభాన్, జీవా, మహబూబ్ భాషా గార్లు విజయవంతంగా నిర్వహించారు.

శుభాకాంక్షలతో...

నాన్ -గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

కాకతీయ యూనివర్సిటీ, వరంగల్.

ఎమ్. కుమారస్వామి
ప్రెసిడెంట్



వై. శ్యాంసన్
ప్రధానకార్యదర్శి

ఎం. నారాయన్‌రావు
వైస్ ప్రెసిడెంట్





ఎం. లక్ష్మన్ రెడ్డి
ట్రెజరర్



ఎన్. రమేశ్
ఆర్గనైజింగ్ కార్యదర్శి



ఎస్. గిడియోన్
రిక్రియేషన్ కార్యదర్శి

ఉద్యోగ, కార్మిక ఐక్య ఉద్యమాలకు

బాసటగా వుంటాం !

బియ్యం మిల్లు కార్మికుల రాష్ట్ర వ్యాపిత పోరాటం

రాష్ట్రంలోని బియ్యం మిల్లు పరిశ్రమ సంక్షోభంలో కూరుకు పోకుండా తక్షణం చర్యలు తీసుకొని పరిశ్రమను, దానిపై ఆధారపడిన వేలాది కార్మికులను ఆదుకోవాలని బియ్యం మిల్లు కార్మికుల రాష్ట్రసదస్సు డిమాండ్ చేసింది.

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫిబ్రవరి 6న జరిగిన సదస్సులో రాష్ట్ర కన్వీనర్ అల్లూరి సత్యనారాయణ, సి.ఐ.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వా సత్యనారాయణ, మాజీ శాసన సభ్యులు జె. రంగారెడ్డి ప్రసంగించారు. సి.హెచ్.బాబూరావు సదస్సుకు అధ్యక్షత వహించారు.

బియ్యం మిల్లులున్న అన్ని జిల్లాల నుండి కార్మికులు సదస్సులో పాల్గొన్నారు. మహిళా కార్మికులు ప.గోదావరి, నల్గొండ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాల నుండి వచ్చిన కార్మికులు తాము ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల గురించి చెప్పారు.

సభలోపాల్గొన్న వక్తలు క్రింది విధంగా ప్రసంగించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఆహారం అందించే బాధ్యత నుంచి తప్పుకోవటం వలన లక్షల టన్నుల బియ్యం ప్రభుత్వ గోదాములలో మూలుగుతుంది. డబ్లు.టి.వొ.ఒప్పందం వలన ఇతర దేశాల నుంచి బియ్యం దిగుమతి అవుతున్నాయి. తక్కువ ధరకు విదేశాలకు బియ్యం ఎగుమతి చేయటానికి సిద్ధపడిన ప్రభుత్వం ప్రజలకు అదే ధరకు అమ్మటకు సిద్ధంగాలేదు. తక్కువ ధరకు అమ్మటం ద్వారా ప్రజల వినియయాన్ని పెంచి సంక్షోభం నుంచి పరిశ్రమను కాపాడవచ్చు".

ప్రభుత్వ విధానాలను ఆసరాగా చేసుకుని యాజమాన్యం మిల్లులోని కార్మికుల సంఖ్యను కుదిస్తున్నారు. వేతన పెంపుదల అగ్రిమెంట్‌లను వాయిదా వేస్తున్నారు. కార్మికులకున్న కొద్దిపాటి చట్టపరమైన హక్కులను కాలరాస్తున్నారు. సి.ఐ.టి.యు. నాయకత్వం ఉన్నచోట ఉద్యమాలను దెబ్బతీయటానికి కుట్ర పన్నుతున్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని వక్తలు పిలుపు నిచ్చారు.

బాయిల్డ్ రైస్ మిల్లు కార్మికుల ధర్నా

ఫిబ్రవరి 10వ తేదీ పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం ఏలూరు జిల్లా కలెక్టరు కార్యాలయం వద్దకు వేలాది మంది రైస్‌మిల్లు కార్మికులు (సిఐటియు) ధర్నా నిర్వహించారు. ఈ క్రింది నినాదాలు మిన్నుముట్టాయి.

1. ఉద్యోగ భద్రత కల్పించాలి 2. కార్మిక చట్టాలు అమలుచేయాలి. వేతనాలు పెంచాలి. 3. బాయిల్డ్ బియ్యం సేకరణ పై నిషేదం ఎత్తి వేయాలి. 4. పనికి ఆహార పధకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి.

వవర్‌పేటలోని సిఐటియు కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు జరిగిన ధర్నాలో 2 వేల మంది కార్మికులు పాల్గొన్నారు. లక్ష్మణ రావు, ప్రకాశరావు, సత్యనారాయణ, చంద్రయ్య ధర్నాకు నాకయత్వం వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సత్యనారాయణ రాజు, కార్యదర్శి కె. రాజారామ్మోహన్ రాయ్, ఎ.రవి. కె. గోపాలన్, బి.సత్యనారాయణ, రాంబాబు, బి.సోమయ్య ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం ఆహార సబ్సిడీలో కోత విధించడం వలన దేశంలో లక్షలాది రైతులు, కార్మికులు వీధుపాలవుతున్నారని వారు విమర్శించారు.

ధర్నా అనంతరం జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

రైస్ మిల్లు కార్మికుల రాష్ట్ర సదస్సు పిలుపు

రాష్ట్ర బియ్యం, ఆయిల్ & దాల్ మిల్లు కార్మికుల ఫెడరేషన్ (సి.ఐ.టి.యు. అనుబంధం) ఆధ్వర్యంలో ప్రతి మండల, జిల్లా కేంద్రాల వద్ద ధర్నా నిర్వహించాలి రైతులను,గిడ్డంగి కార్మికులను ఈ ధర్నాలో భాగస్వాములను చేయాలి.

డిమాండ్స్ :

1. ఆహార, వ్యవసాయ సబ్సిడీలను కొనసాగిరచాలి.
2. స్వదేశంలో పేదలకు అమ్మేందుకు, తక్కువ ధరకు ధాన్యం ఉత్పత్తి చేసేందుకు కృషి చేయాలి.
3. వరి సాగను ప్రోత్సహించాలి.

నూతన నాయకత్వం :

సదస్సు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, ప్రధానకార్యదర్శి అల్లూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎ. రంగన్న, సహాయ కార్యదర్శి సి.హెచ్. బాబూరావు, మరో 16 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఏప్రిల్ నెల

చర్చా వేదిక

అంశం :

ఐక్య కార్మికోధ్యమం - అవసరం

మార్చి 15లోగా పై అంశంపై మీ అభిప్రాయాలను చర్చా వేదికకు వ్రాయండి మీ పాస్‌పోర్టు సైజు ఫోటోను కూడా పంపండి.

ఎడిటర్, కార్మిక లోకం.

శుభాకాంక్షలతో

మంచిర్యాల డివిజన్ రైస్ మిల్స్ హమాలి యూనియన్

రి. నెం : 2058 సి.ఐ.టి.యు అనుబంధం

ఇం.నెం. 9-165, ఓవర్‌బ్రిడ్జ్ దగ్గర, మంచిర్యాల - 504 208



అధ్యక్షులు
ఇంగు రామచందర్



ఉపాధ్యక్షులు
సంగం రాజయ్య



ప్రధానకార్యదర్శి
గడుదాస్ రాజేశం



సహాయకార్యదర్శి
బొలిశెట్టి వెంకటి

కోశాధికారి
ఆకుల భూమయ్య

గౌరవాధ్యక్షులు	:	మాదాసు మల్లయ్య
అధ్యక్షులు	:	ఇంగు రామచందర్
ఉపాధ్యక్షులు	:	సంగం రాజయ్య
	:	టిఎన్. వెంకట రమణ
	:	బి.సారంగపాణి
ప్రధాన కార్యదర్శి	:	గడదాసు రాజేశం
సహాయ కార్యదర్శులు	:	పిడుగు తిరుపతి
	:	బొలి శెట్టి వెంకటి
	:	బేడిద రామయ్య
కోశాధికారి	:	ఆకుల భూమయ్య
ఎగ్జిక్యూటివ్ కమిటీ	:	మల్లంపల్లి భూమయ్య
	:	తూముల చంద్రయ్య
	:	సప్ప బుచ్చయ్య

కారోబార్, బిల్ కలెక్టర్లను గ్రామ కార్యదర్శులుగా నియమించాలి.

గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న కోరోబార్, బిల్లు కలెక్టర్లను గ్రామ కార్యదర్శులుగా నియమించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 25ఫిబ్రవరి 2002న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర సదస్సు తీర్మానించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీలలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లను, కోరోబార్‌లను గ్రామ కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన గ్రామ పంచాయితీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని సి.ఐ.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎం.ఎల్.ఏ. ఎం.ఏ. గఫూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదస్సుకు ఎ.పి. &రగామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ప్రధ్యాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అధ్యక్షత వహించగా, లెక్కల సంజీవ రెడ్డి, జి. రమేష్ బాబు, కిషన్‌రావు, హన్మంతరావు, పాండురంగం, తదితరులు పాల్గొన్నారు.

అంధ్రప్రదేశ్ కోర్‌బార్, బిల్ కలెక్టర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులు : లెక్కల సంజీవ రెడ్డి (వరంగల్) ఉపాధ్యక్షులు : జి. రమేష్ బాబు (అదిలాబాద్) డి. పాండురంగం (నల్లగొండ) ప్రధాన కార్యదర్శి : పాలడుగు బాస్కర్ (హైదరాబాద్) కార్యదర్శులు : ఆర్. దిగంబర్ (అదిలాబాద్) హన్మంతరావు (ప్రకాశం), సహాయ కార్యదర్శులు : సి.హెచ్. పోతురాజు (కృష్ణా) బ్రహ్మచారి (వరంగల్) సైయ్యద్ అలహావుద్దీన్ (మహబూబ్ నగర్) ఆర్గనైజింగ్ కార్యదర్శులు : కె.ఎస్ చారి (నల్లగొండ) గంగాధర్ (నిజామాబాద్) చిలక రాజేశం (మెదక్)లను సదస్సులో ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.

With best compliments

On the Occasion of National Safety Day March -2nd

VIZAG STEEL

Rashtriya ispat nigam Limited,

Visakhapatnam Steel Plant,

Visakhapatnam - 530 031

ACL నెల్లూరు ఉత్తర్వు

కార్మికుని తరఫున లేబర్ కోర్టులో 'ఆసంఘ' నాయకుడు ప్రాతినిధ్యం సబబే

జీ. ఎం. ప్రభు "అరిహంత్ ఫార్మాస్యుటికల్స్, చెన్నై కంపెనీలో నెల్లూరులో పనిచేసేవాడు. కనీస వేతనాల చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఈ కంపెనీపై లేబరు అధికారులకు ఫిర్యాదు చేయడంతో కక్షకట్టి కార్మికుడిని యాజమాన్యం అక్రమంగా తొలగించింది. కనీస వేతనాలకై ఒకకేసు, అక్రమ తొలగింపుకు వ్యతిరేకంగా మరోకేసు సహాయ కార్మిక కమిషనరు, నెల్లూరులో వేశారు. కార్మికుడి తరుపున మెడికల్ & సెల్స్ రిప్స్ జాతీయ ఫెడరేషన్ FMRAI జాతీయ కార్యవర్గ సభ్యుడు ప్రాతినిధ్యం వహించడాన్ని యాజమాన్యం అభ్యంతరాలు తెలిపింది. ఫెడరేషన్ నాయకుడు "ఆఫీసు బేరర్ పరిధిలోనికి రాడని, నెల్లూరులో ఫెడరేషన్‌కు ఆఫీసు లేదు కనుక, ఆయన ట్రేడ్ యూనియన్ అఫిషియల్ కాదనే వితండవాదాన్ని చేసింది. కార్మికుడి తరుపున వాదనలు వినిపించిన నాగరాజరావు ట్రేడ్ యూనియన్ చట్టం మరియు పారిశ్రామిక వివాదాల చట్టాల్లోని "ఆఫీస్ బేరర్" నిర్వచనం ప్రకారం కార్మికుని తరుపున యూనియన్ ఫెడరేషన్‌లో ఆడిటర్ తప్ప మరే ఇతర ఆఫీసు బేరరుకానీ, కార్యవర్గ సభ్యుడుకానీ వున్నట్లు నిరూపించిన అనంతరం, నెల్లూరు సహాయకార్మిక కమిషనర్ ఉత్తర్వులు ద్వారా కార్మికుడి తరుపున "ఫెడరేషన్" కార్యవర్గ సభ్యుడు వాదించడం చట్టరీత్యా సమ్మతమేనని, యాజమాన్య వాదనలు చట్ట ప్రకారం చెల్లవని పై రెండు కేసుల్లోను మధ్యంతర ఉత్తర్వుల ద్వారా జారీ చేశారు.

పై రెండు కేసుల్లో కనీస వేతనాల చెల్లింపు గురించి మరియు అక్రమ తీసివేతకు సంబంధించి తుది తీర్పులు వెలువడవలసి యున్నది. పై రెండు కేసుల్లోను కార్మికుని తరుఫున FMRAI జాతీయ కార్యవర్గ సభ్యుడు జి.వి.నాగరాజరావు వాదిస్తున్నారు.

మెడికల్ రిప్రజెంటేటివ్‌కు "గ్రాట్యూటీ చెల్లించాలని తీర్పు"

సి. హనుమంతరావు, నెల్లూరులో, బొంబాయిలో వున్న "ఈ ఖర్స్ ఫార్మాస్యుటికల్స్"లో పనిచేసి, కంపెనీ మూసివేతవలన తొలగించబడినారు. ఈ కంపెనీ, తమ మార్కెటింగ్ ఆపరేషన్సు మూసివేశామనే పేరుతో రావల్సిన గ్రాట్యుటీను కూడా చెల్లించ నిరాకరించింది.

కా॥ హనుమంతరావు గ్రాట్యూటీ కొరకు నెల్లూరు అసిస్టెంటు కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సహాయకార్మిక కమిషనరు గ్రాట్యూటీగా రూ.8,407.00/-, వడ్డీగా రూ.3,460 మొత్తం రూ.11,867/- నెలరోజుల్లోపు చెల్లించాలని తీర్పునిచ్చారు.

సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులైన మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్‌లకు చట్ట ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలనే తీర్పు రాష్ట్రంలో వున్న 10000 మంది మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్‌లకు సంబంధించి ఎంతో ప్రాధాన్యత సంతరించికుంది. ఈ కేసును FMRAI జాతీయ కార్యవర్గ సభ్యుడు జి.వి.నాగరాజరావు వాదించారు.

వినిమయ ధరల సూచిక (2001)

(బేస్ 1982=100)

సెంటర్ సీరిస్	నవంబర్	డిసెంబర్	ఫ్యాక్టర్
ఆలిండియా	-	-	4.93
హైదరాబాద్	447	455	5.23
గుంటూరు	459	460	5.60
గూడూరు	455	447	4.33
విశాఖపట్నం	458	456	4.64
వరంగల్	486	483	4.48
కొత్తగూడెం	476	475	-
రాష్ట్ర సీరిస్			(1960=100)
విజయనగరం	405	404	-
రాజమండ్రి	448	448	4.62
విజయవాడ	431	431	-
ఆదోని	455	454	4.38
ఎన్ఎస్‌బి కాంప్లెక్స్	454	453	4.76
ఎంజిపి కాంప్లెక్స్	432	431	-
ఎ.పి	-	-	4.97

సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో భూకంప బాధితులకు పునరావాస కార్యక్రమాలు

గుజరాత్ భూకంప బాధితులకు పునరావాస కార్యక్రమాలు చేపట్టిన సి.ఐ.టి.యు. 150 గృహాల సముదాయాన్ని రాజ్‌కోట్ జిల్లా మొర్వి సమీపంలో నిర్మిస్తున్నది. ఒక పాఠశాలను, కమ్యూనిటీ సెంటర్‌ను కూడా ఈ గృహసముదాయంలో నిర్మిస్తున్నారు.

భూకంప బాధితుల పునరావాసానికై సి.ఐ.టి.యు. కార్మికుల నుండి కొంత మొత్తాన్ని ఈ పథకానికి సేకరించినది. జపాన్‌కు చెందిన జెన్‌రెన్ ఈ పథకానికి ఆర్థిక సహాయం అందిస్తున్నది.

సి.ఐ.టి.యు. ప్రధాన కార్యదర్శి ఎం.కె.పాంధే, గుజరాత్ సి.ఐ.టి.యు. అధ్యక్షులు సుంబోధ్ మెహతా ఇటీవల ఆ ప్రాంతాన్ని సందర్శించారు. నిర్మాణ కార్యక్రమాలు పర్యవేక్షిస్తున్న ఇంజనీర్ గోయల్ గృహసముదాయం నమూనా, పునరావాస కార్యక్రమాల గురించి వారికి వివరించారు.

లీగల్ నోట్స్

1. తాత్కాలికంగా ఒక కార్మికుడు సూపర్‌వైజర్‌గా నియమించబడితే ఆ కార్మికుడు, కార్మికుడు కాకుండా పోతాడా?

ఏ కార్మికుడైనా తాత్కాలికంగా ఏదో రూపంలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తే అతను కార్మికుడుగానే పరిగణించబడతాడు. అతనికి పారిశ్రామిక వివాధాల చట్టం ప్రకారం భద్రత లభిస్తుంది. ఈ మేరకు హైకోర్టు కూడా తీర్పు ఇచ్చింది.

2. ఏ సందర్భాలలో ఒక ఉద్యోగిని బదిలీ చేయడం తిరస్కరించబడుతుంది ?

యాజమాన్యానికి తన ఉద్యోగిని బదిలీ చేసే హక్కు ఉంటుంది. ఉద్యోగికి ఇవ్వబడే నియామక పత్రంలో సాధారణంగా ఈ విషయం పొందుపరచబడి ఉంటుంది (సర్వీస్ కండిషన్స్). ఏ ఉద్యోగి వేరే స్థలంలో, ఒకే సీటులో దీర్ఘకాలం బదిలీ లేకుండా కొనసాగుతాడని భావించరాదు. పరిపాలన అవసరాలతో, సంస్థ అవసరాలతో యాజమాన్యం బదిలీ చేయవచ్చును. సాధారణంగా వీటిలో కోర్టులు జోక్యం చేసుకోవు.

ఐతే కక్షసాధింపు చర్యల కోసం యాజమాన్యం చేసే బదిలీలు చెల్లవు. సర్వీసు నిబంధనలకు వ్యతిరేకంగా చేసే బదిలీలు చెల్లవు. అసమంజసంగా యాజమాన్యం చేసే బదిలీలు కూడా చెల్లవు. కానీ యాజమాన్యం చేసే చర్య సమంజసం కాదని, కక్ష్య సాధింపు కోసం చేసిందని, సర్వీసు రూల్సుకు వ్యతిరేకంగా చేసిందని ఋజువు చేసుకోవలసిన బాద్యత ఉద్యోగిదే.

ఒక సందర్భంలో ప్రభుత్వరంగ సంస్థలలోని క్లాస్ III, క్లాస్ IV ఉద్యోగులను మధ్యతరహా పట్టణాల నుండి దూరంలోని ముంబై మహానగరానికి బదిలీ చేయడాన్ని ఆక్షేపించి ఆలహాబాద్ హైకోర్టు తిరసరించింది.

3. కాంట్రాక్టు కార్మికుడు విధి నిర్వహణలో ఉండగా ప్రమాదానికి గురై అంగవైకల్యం చెందినా, మరణించినా ఆ కార్మికుడు పొందవలసిన వర్క్‌మాన్ కాంపెనేసేషన్ ఎవరు చెల్లించాలి ?

పని ప్రధానంగా "ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌కి చెందినది. ప్రమాదంలో బాధితుడైన కార్మికుడు కాంట్రాక్టర్‌చే నియమించబడినవాడు. కావున ప్రిన్సిపల్ ఎంప్లాయర్ మరియు కాంట్రాక్టర్‌లను సమాన బాధ్యత కలవారిగా పరిగణిస్తూ ఆ కాంట్రాక్ట్ కార్మికుని తరుపున కేసు నమోదు చేయాలి. కాంట్రాక్టర్‌కు కాంపెన్‌సేషన్ చెల్లించ గలిగిన స్తోమత ఉంటే అతడే చెల్లిస్తాడు. లేదా ప్రిన్సిపల్ ఎంప్లాయర్ బాధిత కార్మికునికి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌కు, కాంట్రాక్టర్‌కు ఇటువంటి విషయాల్లో ఏర్పరచుకున్న ఒప్పందంలో బాధిత కార్మికునికి సంబంధంలేదు.

ప్రిన్సిపల్ ఎంప్లాయర్ కాంట్రాక్టర్ ద్వారా అయినా కాంపెన్‌సేషన్ చెల్లించబడేట్లు చూడాలి. లేదా తనే స్వయంగా చెల్లించాలి. ఎటు తిరిగి బాధిత కార్మికునికి కాంపెన్‌సేషన్ చెల్లించబడటం మాత్రం తప్పనిసరి.

4. మా మేనేజ్‌మెంట్ కార్మికులకు కొన్ని అలవెన్స్‌లు ప్రవేశపెడ్తూ, కొన్నింటిని తొలగిస్తూ వేతన పునరుద్ధరణ క్రమం ఆరంభించింది. ఈ క్రమంలో కొంతమంది ఉద్యోగుల మూల వేతనం, కరువు భత్యం వంటి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులకు వర్తించే వాటిని తగ్గించింది. ఇటువంటి చెల్లింపులను తగ్గించే అధికారం మేనేజ్‌మెంట్‌కు ఉందా ?

వేతన సవరణ పేరుతో ప్రావిడెంట్‌ఫండ్ చెల్లింపులకు వర్తించే పెన్షన్, గ్రాడ్యూటి, లైఫ్ ఇన్సూరెన్స్ మొదలైన బెనిఫిట్స్‌ను తగ్గించే అధికారం మేనేజ్‌మెంట్‌కు లేదు. చట్టం ప్రకారం ఇలా తగ్గించే అధికారం మేనేజ్‌మెంట్‌కు లేదని బొంబాయి హైకోర్టు గతంలో తీర్పునిచ్చింది.

పాఠకులకు విజ్ఞప్తి

ఆరోగ్యం - సమస్య, పరిష్కారం

శీర్షికకు ప్రశ్నలు ప్రతి నెల 15వ తేదీలోగా కార్మికలోకానికి పంపండి. అనుభవంగల డాక్టర్ల సలహాలు పొందండి.

లీగల్ సలహాలు

"మీ సమస్య - మా సమాధానం" శీర్షికకు ప్రశ్నలు పంపండి. లేబరులాలో నిష్ణాతులైన హైకోర్టు లాయర్లచే సలహాలు పొందండి

ఎడిటర్ - కార్మికలోకం

యన్.వి.బి.స్మారక కేంద్రం, 1-1-60/ 4 ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, ముషీరాబాద్ , హైదరాబాద్ - 20 ఫోన్ : 7612474

డాక్టర్ - సలహాలు

డాక్టర్ : వి.గౌరి, ఎం.డి. (డెర్మటాలజీ) చర్మవ్యాధుల నిపుణులు.

లక్ష్మి, విజయవాడ.

సమస్య : నేను సీసాలు కడిగే కంపెనీలో కూలీగా పనిచేస్తున్నాను. బీరు, బ్రాంది వగైరా ఖాళీసీసాలు రోజుకు 1400 నుండి 1800ల వరకు కడగాలి. సర్ఫ్, సోపువాటరు, షోడా కలిపిన మిశ్రమంలో సీసాలను 2 రోజులు వుంచుతారు. యజమానులు గ్లౌజులు ఇవ్వరు. చేతులు పగిలి, రంధ్రాలుపడి నిరంతరం సలుపుతుంటాయి. పలురకాల చర్మవ్యాధులు వస్తున్నాయి. నివారణ మార్గం చెప్పండి.

పరిష్కారం : మీరు ఖాళీసీసాలు శుభ్రం చేసేటప్పుడు పలుచగా ఉండే పాలిథిన్ కవర్ చేతికి తొడుక్కొని రబ్బరుబేండ్ కట్టండి. దీనివల్ల చేతులు డైరెక్టుగా సర్ఫ్‌వాటర్‌లో పెట్టవలసిన అవసరం ఉండదు. చేతికి పాలిథిన్‌కవర్ తొడుక్కొని పనిచేసినా దురద, మందగా ఉంటే పనిపూర్తయిన వెంటనే చేతికి కొబ్బరినూనె రాయండి. ఉపశమనం కలుగుతుంది. అప్పటికీ మార్పులేకపోతే మీకు దగ్గరలో ఉన్న ప్రభుత్వా ఆసుపత్రికి వెళ్ళి చూపించండి. తగిన వైద్యం చేస్తారు.

డాక్టర్ : రాఘురామయ్య

సీతమ్మ, భీమవరం.

సమస్య : నేను రైస్ మిల్లులో జల్లెడ వద్ద దూగరలాగే పనిచేస్తున్నాను. జల్లెడవద్ద వచ్చే దుమ్ము పీల్చడం వల్ల దగ్గు ఆయాసం వస్తున్నాయి. ఊపిరి సరిగా ఆడటం లేదు.

పరిష్కరం: X-Ray, బ్లడ్ టెస్ట్ చేయించుకొండి. రిపోర్టులు చేసి నివారణ చర్యలు తెలియజేయగలను.

లక్ష్మణరావు, ఆకివీడు -ప॥ గోదావరి.

సమస్య : నేను రైస్‌మిల్లులో బూడిద సెక్షన్‌లో పనిచేస్తున్నాను. వేడి బూడిద వల్ల కళ్ళనుంచి నీళ్ళు వస్తున్నాయి. ఒల్లంతా దురదలు. ఊపిరి ఆడటం కష్టంగా ఉంది. దగ్గుతరచుగా వస్తుంది. ఆయాసం కూడా ఉంది. మేం ఏ జాగ్రత్తలు తీసుకోవాలి ?

పరిష్కరం : ముఖానికి Mask వాడటం మంచిది. అలాగే కళ్ళజోడు ఉపయోగించండి. EETZINE రోజుకి 2 చొప్పున వారం రోజులు వాడండి దురదలు తగ్గతాయి. SOFRACORT EYE DROPS వాడితే కళ్ళాకు ఉపశమనం కలుగుతుంది. దగ్గు, ఆయాసం కోసం ఒ-ఫ్లబిగ. తీయించుకొండి రిపోర్టులు బచ్చాక మందులు, సలహాలు యిస్తాను.

ఇంటికి పన్ను ..... ఇంటి పై అప్పుకీ పన్నా...?

కార్మిక సంఘాలు బడ్జెట్ ముందు ఆర్థిక మంత్రితో జనవరి 10న సమావేశమయ్యాయి. సి.ఐ.టి.యు. తరుపున ఈ చర్చలలో పాల్గొన్న యం.కె. ఫాంధే ఆదాయపు పన్ను విధింపులలో కార్మిక, ఉద్యోగ వర్గాల మీద కేంద్ర ప్రభుత్వం పెడుతున్న భారాన్ని ప్రశ్నించారు. సంపన్న వర్గాలను స్వేచ్ఛగా వదిలివేసి క్రిందిస్థాయి ఉద్యోగులను పన్ను పరిధిలోకి ఈడుస్తున్న వైఖరిని విమర్శించారు. ఆ తరువాత ఇదే విషయాన్ని వివరణగా జనవరి 11న ఆర్థిక మంత్రి యస్వంత్ సిన్హాకు లేఖ వ్రాస్తూ వచ్చే బడ్జెట్‌లోనైనా ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేశారు.

ఒక ప్రక్కన సమాజంలోని ధనిక వర్గాలు, పెద్ద, పెద్ద కంపెనీలు ఏయేటికాయేడు పన్ను ఎగగొట్టడం అధికమవుతుంటే, ఆదాయపు పన్ను చట్టంలోని అంశాలను క్రమేణా మారుస్తూ, క్రింది స్థాయి ఉద్యోగులను కూడా ఆదాయపు పన్ను వలలోకి గుంజుతున్నారు. సంఘటిత రంగంలోని 'అన్ స్కిల్డ్' కార్మికులు గూడా పన్ను పరిధిలో పడిపోతున్నారు. అనేక పోరాటాలద్వారా సాధించుకున్న ప్రయోజనాలు - పిల్లల చదువుకోసం ఇచ్చే ఉపకార వేతనాలు, ఎల్.టి.సి., రైలులో ప్రయాణించడానికి యాజమాన్యాలు కల్పించే పాన్ సౌకర్యాలు - వీటన్నిటిపై కూడ పన్ను వేటు పడుతున్నాయి.

ఒక చిన్న ఉదా॥ 2001 సెప్టెంబరు 25న సవరించిన ఆదాయపు పన్ను నిభందనల నోటిఫికేషన్ ప్రకారం యాజమాన్యం వసతి కోసం ఇచ్చిన ఇంటికి అద్దె జీతంలో 10%గా భావించి, దానిలో దాని నుంచి వాస్తవంగా అద్దెకోసం జీతంలో ఎంత బిగపడుతున్నారో దాన్ని మినహాయించి, ఆ వచ్చిన మొత్తాన్ని కార్మికుడి ఆదాయంగా లెక్కగట్టి పన్ను వేస్తారు. క్వార్టర్ సమకూర్చినందుకుగాను. మెట్రో నగరాలలో 25-30% మిగతా ప్రదేశాలలో 10-15% ఇంటి అద్దె అలవెన్సు (హెచ్.ఆర్.ఏ.) ఇవ్వకపోగా ఈ పన్ను ఖచ్చితంగా ద్వంద పన్ను పద్ధతే.

ఇక యజమాని నిర్మించిన టౌన్‌షిప్‌లలో వుండే ఉద్యోగులు, కార్మికులు వారు వాడుకునే సకల సదుపాయాలను - విద్యుత్, గ్యాస్, నీరు - వీటన్నిటిని కూడ ఆదాయంగా భావించి పన్నుకి లెక్క కడతారట. వి.యం. సోల్కాంకర్ వర్సెస్ సెంట్రల్ ఇండస్ట్రీయల్ ట్రిబ్యునల్ (ఎ.ఐ.ఆర్ 222యస్.సి. 1623) వివాదంలో వడ్డీ రాయితీలు ఇచ్చి గృహ ఋణ సదుపాయాన్ని అదనంగా కల్పించిన ఆదాయంగా పరిగణించ వీలులేదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఖాతరు చేయటంలేదు దాన్ని ఇప్పుడు ఆదాయపు పన్ను పరిధిలోకి లాగారు.

పన్నుల బోర్డు

కార్మికులకు, ఉద్యోగులకు అదనంగా సమకూరుతున్న సదుపాయాలకు విలువ కట్టడంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పన్నుల బోర్డు తన పరిధి దాటి వ్యవహరిస్తున్నది. ఇది చట్టపరంగా బోర్డును కోర్టుల్లో నిలబెట్టడానికి అవకాశం కల్పిస్తుంది. ఆదాయాన్ని లెక్కకట్టే అధికారం ఇచ్చినా సదుపాయాలను కూడా పన్ను పరిధిలోకి లాగి ఆదాయాన్ని లెక్కించే అధికారం బోర్డుకు కల్పించినట్లుగా భావించరాదు.

దీనికి తోడు, నియంత్రణ వడ్డీరేట్లు, ఇతర సమస్యలపై వేసిన వై.వి.రెడ్డి కమిటీ ఇచ్చిన సిఫార్సులు కార్మిక వర్గానికి భవిష్యత్తుకు నష్టదాయకం.

సెంట్రల్‌బోర్డు ట్రస్టీలు ఏకగ్రీవంగా వ్యతిరేకించినప్పటికీ ప్రావిడెంట్ ఫండ్ మీద వడ్డీరేటును 12నుంచి 9.5%నికి తగ్గించారు. దీనివల్ల కార్మికులకు తీరని నష్టం కలిగితే, ప్రభుత్వానికి కారు చౌకగా నిధులు ఒనగూడుతున్నాయి. ఈ స్థితిలో వడ్డీ రేట్లను ఇంకా తగ్గించాలని కార్మికులు, ఉద్యోగులు పి.ఎఫ్ నుంచి విత్‌డ్రా చేసుకొనే మొత్తాలపై పన్ను విధించాలని చెప్పి రెడ్డి కమిటీ ఉద్యోగులపై దారుణమైన దెబ్బకొట్టింది.

జీతాల మీద ఆధారపడివున్న ఉద్యోగ, కార్మిక వర్గాలు మాత్రమే పన్ను క్రమం తప్పక చెల్లిస్తున్నారని ఆర్థికమంత్రి సైతం ప్రశంసించక తప్పదు. ఏ కోర్టు వివాదాన్నో అడ్డం పెట్టుకొని కార్మికులు పన్నులు ఎగ్గొట్టలేరు. ఎందుకంటే వీరికి పన్నులు బిగపట్టే జీతాలు చెల్లిస్తారు కనుక ఇటువంటి వర్గాన్ని మరింత పిండటం భావ్యమా..?

మన దేశంలో సంపన్న వర్గాలు ముఖ్యంగా భూస్వాములు, పెద్ద కంపెనీలు వారికి ఎన్ని రాయితీలు కల్పించినప్పటికీ పన్నులు ఎగవేయటంలో ప్రజల సొమ్మును స్వాహా చేయటంలో ఘన పాటీలయ్యారు. పార్లమెంటులో ఇచ్చిన వివరాల ప్రకారమే మార్చి 98నాటికి 47888కోట్లు మార్చి 99నాటికి 52167 కోట్లు కార్పోరేటు పన్ను కస్టమ్స్ & ఎక్సైజ్ పన్ను ఎగ్గొట్టారు ఇవే బడా కంపెనీలు, వాణిజ్య వర్గాలు జాతీయ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగనామం పెట్టాయి. ఇన్‌టైం సెటిల్‌మెంట్ టైంతో భారీ తగ్గింపుతో బకాయిలు చెల్లించుకునే అవకాశమిచ్చారు. ఇదంతా అధికారుల తోడ్పాటుతో ధనిక వర్గాలు ద్విగుణీకృతంగా సాగిస్తున్న పన్ను ఎగవేత, బకాయి ఎగవేతలని స్పష్టం కావటంలేదా,?

వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వచ్చే బడ్జెట్‌లోనైనా పన్ను మినహాయింపు పరిమితిని ఒక లక్ష రూపాయలకు పెంచాలని, ఇతర కనీస సౌకర్యాలైన విద్య, వైద్య, రవాణా ప్రయాణ సదుపాయాలను, ఇంటికి వడ్డీరాయితీలపై ఇచ్చే ఋణ సదుపాయాన్ని క్యాంటిన్ సౌకర్యం ఇత్యాదులను పన్నునుంచి తప్పించాలని పి.ఎఫ్ వడ్డీరేటుపై, పి.ఎఫ్ నుంచి తీసుకునే మొత్తాలపై రెడ్డి కమిటీ చేసిన సిఫార్సులను పూర్తిగా తిరస్కరించాలని సి.ఐ.టి.యు. ప్రధాన కార్యదర్శి యం.కె.ఫాంధే ఆర్థిక మంత్రి గట్టిగా డిమాండ్ చేశారు.

వర్కింగ్ క్లాస్ సౌజన్యంతో

అనువాదం: భాస్కర్..

ఆర్టీసీ ఆర్.యం. కార్యాలయం దిగ్బంధనం
SWF, CITU నాయకుల అరెస్టు

వి.ఎస్.రావు.

ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజరు వైఖరికి నిరసనగా రీజియన్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 18న ఆర్.యం.కార్యాలయాన్ని దిగ్బంధనం చేశారు. స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. అధికారుల్ని, ఉద్యోగులను ఎవరినీ లోపలికి వెళ్ళకుండా నిలువరించారు. ఉదయం 9 గం॥లకు ప్రారంభమయిన ఆందోళన మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు కొనసాగడంతో డివిజనల్ మేనేజరు, పర్సనల్ ఆఫీసర్లు కార్యాలయంలోకి వెళ్ళలేక పోయారు. రీజినల్ మేనేజరు స్థానికంగా వుండి కూడా ఆఫీసుకు రాకుండా ఫీల్డులోకి వెళ్ళరు. ఆర్.యం.కార్యాలయాన్ని దిగ్బంధనం చేసిన నాయకులు, కార్మికులు ఆర్.యం.కు వ్యతిరేకంగా నినాదాలు యిచ్చారు.

ఈ సందర్భంగా డి.వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో ఎస్.డబ్ల్యు.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి వి.యస్.రావు మాట్లాడుతూ రీజియన్‌లోని సమస్యలను పరిష్కరించడంలో ఇర్.యం. నిరంకుశ వైఖరిని మార్చుకోవాలని చెప్పారు. ఆర్టీసీలో సంస్కరణలను అమలు చేయడానికి ఖమ్మం ఆర్.యం. ఉబలాటపడ్తున్నావని విమర్శించారు. సింగిల్ క్రూడ్యూటీలను అమలు చేస్తూ, కార్మికులను వీధులపాలు చేస్తున్నారని, టివ్స్‌ను అమలుచేసేటప్పుడు యూనియన్‌తో మాట్లాడాలని వున్నప్పటికి ఏకపక్షంగా అమలు చేస్తున్నారు. చట్టాలను తుంగలోతొక్కి చట్టవిరుద్ధంగా పని చేయిస్తున్నారని గ్యారేజి కార్మికుల సమస్య పై ఎ.సి.ఎల్. వద్ద వివాదం వున్నప్పటికి, వీరిని రీ క్యాటగరైజేషన్ ట్రయినింగ్‌కు పంపారని ఆరోపించారు. చట్టపరంగా గుర్తింపు సంఘంగా వున్న తమ యూనియన్‌తో ఎటువంటి సంప్రదింపులు జరపడం లేదని ఆరోపించారు. తన విధానం మార్చుకోకపోతే మరింత పెద్ద ఎత్తున పోరాటం చేయవలసి వుంటుందని అందుకు కార్మికులు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శింగు.నరసింహారావు మాట్లాడుతూ ఆర్.యం.అవినీతి వనులను ప్రోత్సాహిస్తూన్నారని, తన విధానాన్ని మార్చుకోవాలని, లేనట్లయితే తగిన మూల్యం చెల్లించాల్సి వుంటుందని హెచ్చరించారు.

ఇంకా ఈ సభలో ఎస్.డబ్ల్యు.ఎఫ్. రీజియన్ కార్యదర్శి జి.లింగమూర్తి సిఐటియు జిల్లా కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్‌లు ప్రసంగించి సమస్యల పరిష్కారం పట్ల ఆర్.యం.వైఖరిని మయ్యపట్టారు.

ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు పికెటింగ్ చేస్తున్న 200 మందిని 2 ధపాలుగా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఎస్.డబ్ల్యు.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.యస్.రావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శింగు నరసింహారావు, ఎస్.డబ్ల్యు.ఎఫ్ రీజియన్ కార్యదర్శి లింగమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, బాబూరావులతో పాటు ఎస్.డబ్ల్యు.ఎఫ్ నాయకులు డి.వెంకన్న, మధిర సెక్రటరీ సి.హెచ్.కె.రావు, ఖమ్మం సెక్రటరీ టి.నరసింహారావు, సత్తుపల్లి సెక్రటరీ కె.ఎస్.వాసు, భద్రచాలం సెక్రటరీ పి.వి.రావు రీజియన్ నాయకులు ఎ.రాములు, యాదగిరి, టి.ఉపేందర్‌రెడ్డి, సుధాకర్, వై.నాగేశ్వరరావు, వి.జాకబ్ తదితరులున్నారు.

భీమా కార్మికోద్యమ నేత కా॥ సరోజ్ చౌధురి జన్మదినం సందర్భంగా ఆ మహోన్నత కార్మిక వర్గ యోధుని స్మృతిని మరోసారి మననం చేసుకుంటున్నాం. ఆయన చూపిన బాటలో మునుముందుకు సాగుతామని ప్రతిన బూనుతూ....

మార్చి 2వ తేది మంచిర్యాలలో జరుగు కా॥ సరోజ్ చౌధురి స్మారకోపన్యాసానికి హాజరవుతున్న భీమా కార్మికులకు స్వాగతం.

aiiea

ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్

మంచిర్యాల బ్రాంచి యూనిట్ కరీంనగర్ డివిజన్.

మార్చి -4

జాతీయ భద్రతా దినం



"ప్రగతి సాధనకై సాగిస్తున్న సాంకేతిక కృషిలో మానవుడు, మానవ సంక్షేమం ప్రాథమిక అంశాలన్న సత్యాన్ని నిరంతరం గుర్తుంచుకోండి. సుదీర్ఘరేఖా వలయాల్లో పడి భద్రతా లక్ష్యాన్ని మరువకండి"

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ - రాష్ట్రంలో నిర్వహిస్తున్న పాత్ర

పని స్థలాల్లో రక్షణ కోసం నిరంతరాయంగా మెలుకువ పెంపెందించటానికి జాతీయ స్థాయిలో ఒక అటానమస్ సంస్థగా నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ 1966 మార్చి 4 నుండి ఆవిర్భవించింది. ఈ సంస్థలో పరిశ్రమల యాజమాన్యం, ఉద్యోగులు, ప్రభుత్వం ఈ ముగ్గిరి త్రయం ప్రాతినిధ్యం వహిస్తుంది.

నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ప్రధాన కార్యాలయం ముంబై నగరంలో ఉంది. రాష్ట్రాల స్థాయిలో దీనికి శాఖలున్నాయి. మన ఆంధ్రప్రదేశ్ విభాగమైన నేషనల్ కౌన్సిల్ ఆఫ్‌సేఫ్టీకి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ గౌరవ ఛైర్మన్‌గా ఉన్నారు.

వివిధ పరిశ్రమలలో భద్రత విధులు, బాధ్యతలు నిర్వహించే వారంతరినీ ఒక చోటకు చెర్చి పరస్పరం అనుభవాలను ఇచ్చిపుచ్చుకునేందుకు సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు రక్షణ విషయాలపై శిక్షణ కార్యక్రమాలు ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ విభాగం నిర్వహిస్తుంది. ఇందులో 13 ఉచిత శిక్షణ క్యాంపులున్నాయి. భద్రత విషయాలపై ఇంగ్లీషులో, తెలుగులో, ఇతర భాషలలో అనేక పుస్తక ప్రచురణలను నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ జరుపుతున్నది.

ఆంధ్రప్రదేశ్ విభాగం సిడి-రోమ్ 2000ని జనవరి 2000లో వెలవరించింది. డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సాంకేతిక సహకారంతో త్వరలో 2002కు చెందిన దాన్ని తేనున్నది. ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్‌వారు అమలు పరచడానికి, జారీ చేస్తున్న అనేక చట్టాలను సిడి ద్వారా తేవటానికి, కంప్యూటర్ పరిధికి లింక్‌చేసి సమాచారం అందించే సదుపాయం కల్పిస్తోంది. అంతేకాక లైసెన్సులు పొందే దానిక కోసం తమ ప్లాన్‌లకు అనుమతిపొందటానికి అవసరమైన ప్రభుత్వ ప్రకటనలను, దీనికి బాధ్యులైన అధికారుల అడ్రస్‌లు, టెలిఫోన్ నెంబర్‌లు, ఆయా అధికారుల పరిధి ఏమేరకు విస్తరించి ఉంటుంది వగైరా వివరాలను అందిస్తున్నది.

మార్చి 4 నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆవిర్భవ దినం ఆరోజు దేశవ్యాప్తంగా నేషనల్ సేఫ్టీ దినంగా వేడుకలు జరుపుతారు. ప్రథమంగా 1972లో నేషనల్ సేఫ్టీదినం జరిపారు. అప్పటి నుంచి ప్రతి సం॥ ఈ వేడుకలు జరుపుతునే ఉన్నారు. ఏళ్ళు గడుస్తున్న కొద్ది నేషనల్ సేఫ్టీ దినం యొక్క ప్రభావం అన్ని రాష్ట్రాల్లో పరిశ్రమలలో భద్రతకై మేలుకొలుపు జరిపేందుకు ఈ వేడుకలు ఎంతగానో దోహదపడుతున్నాయి.

ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ విభాగం వారు 2002 జనవరి 20న పాఠశాల విద్యార్థులు, ఐ.టి.ఐ., పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం కొన్ని పోటీలు నిర్వహించింది. భద్రత నినాదాలు వ్రాయటం, భద్రతకై బొమ్మలు పెయింట్ చేయటం, వ్యాసరచనలు వగైరాలు ఈ పోటీలో ఉన్నాయి. భద్రత, ఆరోగ్యం, పరిసరాల పరిరక్షణ అనేవి ఇందులో ముఖ్యాంశాలు. జీవితం యొక్క శైశవ దశ నుంచి భద్రత, ఆరోగ్యం, పరిసరాల పరిరక్షణపై యువతరంలో సరైన దృక్పథం కల్పించటంతోపాటు, కుటుంబ స్త్రీలైన గృహిణులలో కూడా అవగాహణ కల్పించటానికి ఈ వేడుకలు దోహదపడతాయి.

612 మంది పాఠశాల విద్యార్థులు, 42 మంది ఐ.టి.ఐ. విద్యార్థులు, 11 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు, 19 మంది గృహిణులు ఈ పోటీలలో పాల్గొన్నారు. యువతరంలో భద్రత, ఆరోగ్యం, పరిసరాల పరిరక్షణ అనే అంశాలపై కల్గిన ఆసక్తిని ఇది ప్రతిబింబిస్తుంది.

వీరితో పాటు రాష్ట్ర వ్యాపితంగా వివిధ ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులలో కూడా వ్యాస రచనలు, నినాదాలు రాయండ, పోస్టర్‌లు పెయింట్ చేయడం వగైరా పోటీలు నిర్వహించబడినవి. వివిధ పరిశ్రమల నుంచి వచ్చిన వాటినన్నింటినీ తీసుకుని, వాటిలో గెలుపొందిన వాటిని సేకరించబడ్డాయి.

నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ విభాగం వారు 31వ నేషనల్ సేఫ్టీ వేడుకలను 2002 మార్చి 4న మధ్యాహ్నం 3 గం॥ల నుండి ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీల శాఖామాత్యులు శ్రీ.నుద్దాల దేవయ్యగారు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వారు "క్లోరీన్- భద్రత" అనే తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరణ జరుపుతారు.

ఫ్యాక్టరీల శాఖ : ఆంధ్రప్రదేశ్

ఫ్యాక్టరీల శాఖ, ఫ్యాక్టరీల చట్టము పరిధిలో ఉన్న ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికుల భద్రత, ఆరోగ్యం మరియు సంక్షేమమునకు బాధ్యత వహిస్తుంది. ఇంతే కాకుండా ప్రమాధవకర పరిశ్రమల చుట్టు ప్రక్కల గల ప్రజల భద్రత మరియు పరిశ్రమలలోని మెషన్ మరియు సామాగ్రిని కాపాడే దిశగా చర్యలు తీసుకుంటుంది.

కర్మాగారముల శాఖ ఈ క్రింది చట్టాలను అమలు పరుస్తుంది.

1. కర్మాగారముల చట్టము 1948 మరియు ఆంధ్రప్రదేశ్ కర్మాగారముల నిబంధనలు 1950.
2. వేతన చెల్లింపు చట్టము 1961 మరియు దాని నిబంధనలు
3. ప్రసూతి సహాయ చెల్లింపు చట్టము 1961 మరియు దాని నిబంధనలు
4. ప్రమాధకర రసాయనముల తయారి, నిలువ మరియు ఇంపోర్టుల నిబంధనలు 1989.
5. రసాయనిక ప్రమాధములు (అత్యవసర పరిస్థితి ప్రణాళిక రచన, సంసిద్ధత మరియు ప్రతి స్పందన) నిబంధనలు, 1996.

పై చట్టాలని కర్మాగారముల శాఖ కర్మాగారముల చట్టము క్రింద నమోదు అయిన కర్మాగారములలో అమలు చేస్తుంది. ఈ విధముగా నమోదు కాబడిన కర్మాగారముల సంఖ్య 35,494.

పై కర్మాగారములలో 7,29,919 మంది పురుష కార్మికులు మరియు 1,65,322 మంది మహిళా కార్మికులు అనగా మొత్తం 8,93,241 మంది కార్మికులు పనిచేయుచున్నారు.

ప్లానులు :

కర్మాగారముల యొక్క భవనాలు, షెడ్లులు, మెషనరీ మరియు ప్లాంటుల అమరిక యొక్క ప్లానులు ఆమోదము చేయుట ద్వారా, కర్మాగారముల శాఖ, కర్మాగారములలోని పని పరిస్థితులు అనగా గాలి, వెలుతురు, యంత్రముల అమరిక, భద్రత, ఆరోగ్య పరిస్థితులు, రసాయనాల నిలువ ప్రదేశాలు మొదలగున్నవి నియంత్రిస్తుంది. కొత్త ఫ్యాక్టరీల ప్లాన్లు సక్రమంగా ఉన్నట్లయితే, ఒక వారం లోపల ఆమోదించడమవుతున్నది.

భద్రత, ఆరోగ్యం, సంక్షేమం :

వీటికి సంబంధించిన చట్ట నిబంధనలను అమలు పరుచుటకు శాఖ తనిఖీలు, సలహాలు, ప్రాసిక్యూషన్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాణాంతక ప్రమాధాలు 2001లో 5.8%తగ్గగా, ఇతర ప్రమాదాల రేటు ప్రతి 1000 కార్మికులకు 1999లో 4.0గా ఉండగా 2000లో 3.69కి, 2001లో 3.04కి తగ్గినది. అయితే భారత దేశ సగటు ప్రమాద రేటు 6.2గా ఉన్నది. ఇతర రాష్ట్రాలలో ప్రమాదాల రేటు ఈ విధంగా ఉంది. ఓరిస్సా -13.56, మధ్యప్రదేశ్ - 12.11, మహారాష్ట్ర - 11.87, కర్ణాటక - 4.17, తమిళనాడు - 3.31. కర్మాగారముల శాఖ ఈ రేటుని ఇంకా తగ్గించుటకు కృషి చేస్తున్నది.

ప్రత్యేక తనిఖీలు :

ప్రమాదాలు జరుగుటకు ఆస్కారము గల రసాయనిక కర్మాగారములు ఎక్స్‌ప్లోజివ్ ఫ్యాక్టరీలలో, రైస్‌మిల్లులో, రియాక్టర్స్, స్టీమ్‌వాడు పరికరములు, ఫర్నేసులు, కన్‌ఫైన్డు స్పేసెస్, మొదలగు విషయాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది.

ప్రాసిక్యూషన్లు :

చట్ట నిభందనలు పాటించని యాజమాన్యాలపై ప్రాసిక్యూషన్లు చేవట్టడమౌతున్నది. 2001 సం॥లో సంబంధిత కోర్టులలో 837 ప్రాసిక్యూషన్లు దాఖలు చేయబమయినది. రూ. 26.25 లక్షలను జరిమానాగా కోర్టులు విధించడమైనది.

ఎక్స్‌గ్రేషియా :

ప్రమాదాలలో చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి, మేనేజుమెంటు వారితో సంప్రదించి వారి ద్వారా కార్మికుల మీద ఆదార పడిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించడం జరుగుతుంది. ఇది వారికి చట్టబద్దంగా అందే సహాయానికి అదనము. 2000వ సం॥లో రూ. 75,141,69 ఎక్స్‌గ్రేషియా ఇప్పించగా 2001వ సం॥లో రూ. 82,10,000లు ఇప్పించడం జరిగినది.

భద్రతా కమిటీలు :

కర్మాగారముల లోని భద్రత నిర్వహణలో కార్మికుల భ్యాగస్వామ్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యముతో కార్మికులు మరియు యాజమాన్య ప్రతినిధులు ఉండే విధంగా భద్రతా కమిటీలు కర్మాగారములలో ఏర్పాటు చేయడం జరిగినది. ఇటువంటి భద్రత కమిటీలు 567 ఏర్పాటు చేయడం జరిగింది.

అతిపెద్ద ప్రమాదము కల్గించు కర్మాగారములు :

కొన్ని కర్మాగారములలో జరిగే ప్రమాదాల మూలంగా వాటి పరిణామాలు ఆ కర్మాగార పరిధి దాటి చుట్టుప్రక్కల ఉండే కర్మాగారములు, నివసించే ప్రజల మీద పడతాయి. ఇటువంటి కర్మాగారములు మన రాష్ట్రంలో 115 ఉన్నాయి. ఈ క్రింది రిపోర్టులను కర్మాగారముల శాఖ సేకరించి తగు సూచనలు ఇవ్వడమవుతుంది:

హజార్డ్ ఎనాలసిస్ అండ్ రిస్క్ అసెస్‌మెంట్ ఎమర్జెన్సీ ప్లాను, మాక్ డ్రిల్లు రిపోర్టు, ప్రమాద కర రసాయనాల నిల్వ వివరాలు, సేఫ్టీ సర్వే రిపోర్టులు, సూపర్ వైజర్ల అనుభవము, చదువు వివరాలు, సేఫ్టీరిపోర్టులు.

ఉచిత ఆరోగ్య శిభిరాలు :

కర్మాగారముల యాజమాన్య సహకారముతో కర్మాగారముల శాఖ 409 కర్మాగారములలో ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించి 32,164 మంది కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగింది. కొన్ని ఆరోగ్య శిబిరాలలో కార్మికులే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

భద్రతా ప్రచురణలు :

భద్రతా విషయాలపై కర్మాగారము లలో పనిచేయు సిబ్బందికి అవగాహన కలిగించడం కోసం ఫ్యాక్టరీల శాఖ, జాతీయ భద్రత మండలి ఆంధ్రప్రదేశ్ విభాగం వారితో కలసి వివిధ రకాల ప్రచురణలు తీసుకొని రావడం జరిగింది.

తెలుగు :

పారిశ్రామిక భద్రత, రసాయన పరిశ్రమలలో భద్రత, సిమెంట్ పరిశ్రమ భద్రత - ఆరోగ్య పరిరక్షణ, భద్రత ఆరోగ్య పరిరక్షణలో కార్మిక సంఘాల పాత్ర, గృహిణి గ్యాస్‌పొయ్యి, క్లోరిన్ భద్రత, అజాగ్రత్త, నిచ్చెనలు ఏర్పాటు చేస్తున్నాము.

ప్రతి సంవత్సరము భద్రత ఆరోగ్య మరియు పర్యావరణ పరిరక్షణ రంగాలలో కార్మికులకు పాఠశాలల, ఐ.టి.ఐ. మరియు పాలిటెక్నిక్ విధ్యార్దులకు, గృహిణులకు వేరు వేరుగా పెయింటింగ్, స్లోగన్, వ్యారచన పోటీలు నిర్వహించి, విజేతలకు మార్చి4, జాతీయ భద్రతా దినోత్సవ వేడుకలలో బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

With Best Compliments From :

On the occasion of National Safrtey day 4rt March

Manufacturing Plastic Moulded Chairs

Sri Sunil Kumar Agarwal
M/s Titan Plast Pvt Ltd,
Gaganpahad, R.R. Dist.

సింగరేణి ప్రమాదాలు - నివారణలు

ది.25.02.2002న

మందమర్రి కె.కె.2 ఇంక్లైన్ ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు

"కార్మికలోకం" - 'సిఐటియు' రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నది.

ఈ ప్రమాదాలకు కారణమెవ్వరు?



25/2/2002 కె.కె.2 ప్రమాదంలో హనుమాండ్ల బక్కయ్య (మైనింగ్ సర్దార్) జనగాం రాజయ్య - మరణించారు.
ఎల్లయ్య - వెంకటి గార్లు బొగ్గు పొరల్లో సజీవంగానో, నిర్జీవంగానో పూడ్చిపెట్టబడ్డారు.

గత సంవత్సరం
జి.డి.కె 8 ఇంక్లైన్‌లో యం. సత్యనారాయణ ఆపరేటర్ బొగ్గు పొరల్లో సజీవ సమాధి చేయబడ్డారు.

కొత్తగూడెం ఓ.సి.పి.లో ఒక వ్యక్తిని మంటల్లో మసి చేసివేశారు.

ప్రమాధఘంటికలు మ్రోగుతున్నా యాజమాన్యం కానీ మైనింగ్ ఇన్‌స్పెక్టరేట్ సిబ్బంది గానీ వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు.

నివారణోపాయాలు :

ప్రతి ప్రమాధానికి ఖచ్చితమైన కారణాలుంటాయి. వాటిని విశ్లేషించి నివారణకు సత్వర చర్యలు చేపట్టడమే మార్గం. గని ప్రమాదాలు జరిగినప్పుడు క్రింది స్థాయి సూప్‌వైజర్‌లను ప్రమాధానికి కారకులుగా ఆరోపించి వారిని బలి పశువులు చేసి ఉన్నతాధికారులు తప్పించుకొనే అవకాశం కల్పించరాదు. ప్రతి మైన్‌లోనూ ప్రమాధకరమైన పని స్థలాలను గుర్తించే మ్యాప్‌లను తయారు చేయాలి. ఈ ప్రదేశాలలో జరిగే ప్రమాదాలకు జనరల్ మేనేజర్, ఏజెంట్, గని మేనేజర్‌లను భాద్యులుగా చేసి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే రక్షణ విషయంలో తగిన జాగ్రత్తలు, కేటాయింపులు జరుగుతాయి. గని ప్రమాదాలపై కోర్టు ఆఫ్ ఇంక్వైరీ జరిపి సంభందిత అత్యున్నత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

సంక్షేమ చర్యలు

గని ప్రమాదంలో యాజమాన్య నిర్లక్ష్యంవల్ల కార్మికులు మరణిస్తే చట్ట ప్రకారం జరువ వలసిన చెల్లింపులకు పదిరెట్లు నష్ట పరిహారాన్ని ఆ కార్మిక కుటుంబాలకు చెల్లించాలి. (పీనల్ కంపన్‌సేషన్) కుటుంబంలో ఒకరికి కంపెనీలో తప్పనిసరిగా ఉద్యోగం కల్పించాలి. చదువుకొనే పిల్లలుంటే వారికి పోస్టు గ్రాడ్యుయేషన్, టెక్నికల్ గ్రాడ్యుయేషన్ వగైరా కోర్సులతో సహా వారు చదువుకొనేందుకు అయ్యే సమస్త ఖర్చులు కంపెనీ భరించాలి. ఆ కుటుంబానికి ఉచిత గృహవసతి కల్పించాలి.

With Best Compliments From :

On the occasion of National Safrtey day 4rt March

DHARIWAL INDUSTRIES LIMITED

Food & Beverage Division

The Hyderabad Roller Flour Mill's Compound 44-124,
'Moulali', Near Nacharam Telephone Exchange, Hyd - 500 076
Tel : (040) 7172334, 7172335, Fax : 7170247

Manikchand

G r o u p

MANUFACTURES OF MANIKCHAND BRAND

- Manikchand **Gutkha**
- Manikchand **Atta, Maida, Rawa**
- Manikchand **Tea**
- Manikchand **Switches**
- Manikchand **Mineral Water**
- Manikchand **Greeting Cards**

Corp. OFfice :
Dhariwal Industries Limited
Dealing Chamber J.M. Road, Pune - 16
Tel : 5531999, 5532456 Fax : 5532453

పోరాటంతో మెరుగైన హెచ్.పి.సి.యల్. భద్రత

రాష్ట్రంలోఅత్యంత ప్రతిష్టాకరమైన, గర్వకారణమైన నవరత్నాలలో ఒకటి హెచ్.పి.సి.యల్ - విశాఖ రిఫైనరీ, విశాఖపట్నం. 7.5 MMTPA సామర్థ్యంతో 1100 మంది ఉద్యోగులతో విశాఖపట్నం పారిశ్రామిక ప్రాంతంలో 1957లో స్థాపించబడింది. క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేయడం ద్వారా పెట్రోలు, డిజిల్, కిరోసిన్, నాప్తా,LSHS, LPG మొ॥ పెట్రోలియం ఉత్పత్తులు వెలువడతాయి. దీని చుట్టూ ప్రక్కల అత్యంత ప్రమాదభరితమైన మరో ఆరు పరిశ్రమలు ఉన్నాయి. అవి హెచ్.పి.సి.యల్ టెర్మినల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్, LPG బాట్లింగ్ ప్లాంట్, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ టెర్మినల్, ఆంధ్ర పెట్రో కెమికల్స్ లిమిటెడ్.

ముందే ప్రమాద హెచ్చరిక

ఈ పరిశ్రమలలో ఏ ఒక్క దానిలో ప్రమాదం జరిగినా అన్ని పరిశ్రమలకూ ప్రమాదమని, అలాగే చుట్టుప్రక్కల నివసిస్తున్న ప్రజలకు కూడా ప్రమాదమని 1992లో కేంద్ర ప్రభుత్వ అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ, నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ అండ్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ నీరీ(NEERI) హెచ్చరించింది. ప్రమాదాలకు దారితీసే అవకాశాలను, ప్రమాదం వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులను అధ్యయనం చేయాలని, ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ ఎమర్జన్సీ ప్లాన్‌ను రూపొందించి మాక్‌డ్రిల్స్ (MOCK DRILLS)ను తప్పనిసరిగా జరపాలని హెచ్.పి.సి.యల్. యాజమాన్యానికి నీరీ (NEERI) సూచించింది.

ఘోరప్రమాదం :

ఒక హైడ్రోకార్బన్ ఇండస్ట్రీల్ "భద్రతకు" ఇవ్వవలసిన ప్రాధాన్యత పట్ల HPCL యాజమాన్యం నిర్లిప్తత వహించడం వలన 1997, సెప్టెంబర్ 14న LPG లీకై భారీ విస్ఫోటనం జరిగింది. దీనిలో 60 మంది కార్మికులు అగ్నికి ఆహుతయ్యారు. ఫైర్‌హౌస్‌తో సహా 15 భవనాలు, నాలుగు సబ్‌స్టేషన్లు, మూడు కంట్రోల్ రూములు, భారీ స్థాయిలో పైపింగ్, పైంపిగ్ సామాగ్రి ధ్వంసమయ్యాయి. 80 కోట్లు ఆస్తినష్టం సంభవించింది. సరిగ్గా ఇది జరిగిన సంవత్సరం ముందు ఎడిషనల్ టాంకేజ్ ప్రాజెక్టు (ATP) లో ఘోర అగ్నిప్రమాదం జరిగి ఇద్దరు ఉద్యోగులు మరణించారు. ఈ దుర్ఘటన తరువాత కూడా అనేక అగ్నిప్రమాదాలు సంభవించాయి. సుమారు 30 అగ్నిప్రమాదాలు రిఫైనరీలో జరగగా దీనిలో మరో ఆరుగురు కార్మికులు మరణించడం జరిగింది. ఈ అగ్ని ప్రమాదాల పరంపర కార్మికులలో తీవ్ర భయం, ఆందోళన, అభద్రత నెలకొన్నాయి.

భద్రత మెరుగుదలకు సిఐటియు కృషి :

ఒక బాధ్యత కల్గిన యూనియన్‌గా HPCL ఎంప్లాయీస్ యూనియన్ (CITU) భద్రత మీద దృష్టి పెట్టింది. భద్రతను మెరుగు పరిచాలని, యాజమాన్యాన్ని కోరింది. అయినప్పటికీ యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుండటంతో రిఫైనరీ గౌరవ ప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా ఉండడానికి, ప్రజలలో HPCL లో జరుగుతున్న ప్రమాదాల నుండి భయాన్ని పోగొట్టడానికి CITU యూనియన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది.

బహుముఖ కార్యక్రమాలు :

HPCL పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలను భద్రతపై చైతన్యం తీసుకురావటానికి అనేక కార్యక్రమాలు CITU నిర్వహించింది. జీప్‌జితా, రక్తదాన శిబిరాలు, వీడియో ప్రదర్శన, పోస్టర్లు ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరిగింది. అగ్ని ప్రమాదాలు నివారించడానికి వివిధ 'ఎక్స్‌పర్ట్ కమిటీ'ల సూచనలను, మార్గదర్శకాలను, హైడ్రోకార్బన్ ఇండస్ట్రీస్‌లో జరిగిన ప్రమాదాలను సెప్టెంబర్ 14న జరిగిన విస్ఫోటన దృశ్యాలతో ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటురంగ పరిశ్రమల మెయిన్‌గేటుల వద్ద ప్రదర్శించాం. కార్మికులలో భద్రత యందు అప్రమత్తతను పెంచడానికి గేటు మీటింగులు పెట్టాం. యాజమాన్యం భద్రతా ప్రమాణాలు మెరుగు పరచవలసినటు వంటి బాధ్యతలను ఈ సందర్భంగా నొక్కిచెప్పాం.

సొసైటీఫర్ బెటర్ సేఫ్టీ ఏర్పాటు :

భద్రతను మరింత కట్టుదిట్టంగా అమలు చేయవలసి ఉన్న యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురావడానికి "సొసైటీ ఫర్ బెటర్ సేఫ్టీ" (SBS) నెలకొల్పాం. సెప్టెంబర్ 14 విస్ఫోటనం జరిగిన దినాన్ని 'బ్లాక్‌డే' గా విశాఖపట్నంలో పాటించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో వేలాది మంది హాజరయ్యారు. అదే రోజున నిర్వహించిన మౌన ప్రదర్శనలలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇండస్ట్రీయల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంట్ అనే అంశం పై సెమినార్ జరిపాం. భద్రత అమలు చేయవలసిన నివేదికలను, చట్టాలను, సిఫారసులను వివరిస్తూ ఒక సావనీర్‌ను విడుదల చేశాం. దీనితో పాటు విశాఖపట్నంలో ఉన్న అధికారులను, పార్లమెంటరీ కమిటీల నివేదికల అమలు ద్వారా రిఫైనరీలో భద్రతను కాపాడాలని కోరాం. ఈ కార్యక్రమాలపై ప్రజలలో భద్రతపై మంచి అవగాహన, స్పందన వచ్చింది. HPCL యాజమాన్యం కూడా భద్రతా చర్యలు చేపట్టడానికి కృషి ప్రారంభించింది.

ఆధునీకరణకు అంకురార్పణ :

సెప్టెంబర్ 14న LPG లీకై విస్ఫోటనం జరిగిన తరువాత సుమారు 30 కోట్ల రూపాయలతో LPG స్పియర్స్‌ను ఆధునీకరించడం జరిగింది. కార్మికులకు ఫైర్ అండ్ సేఫ్టీపై ట్రాయినింగ్‌లిచ్చి భద్రత యందు కార్మికులలో అవగాహన కల్పించడానికి కృషి చేస్తోంది. అలాగే జైన్ కమిషన్ సలహాలను, సూచనలను, OISD (ఆయిల్ ఇండస్ట్రీ సేఫ్టీ డైరెక్టరేట్) ప్రమాణాలను అమలు చేయడానికి యాజమాన్యం ప్రయత్నిస్తోంది. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది.

సెప్టెంబర్ 14 పునరావృతం కొరకు :

HPCL లో భద్రతా ప్రమాణాలు చేపట్టడానికి స్కూటర్ ర్యాలీ, ధర్నాల ద్వారా విశాఖపట్నం పుర ప్రజలను జాగృతం చేశాం. ఒక యూనియన్‌గా ఇండస్ట్రీయల్ సేఫ్టీ కోసం ఇంత పెద్ద ప్రచారం చేయడం దేశంలోనే ప్రప్రధమం. కార్మికులలోను, పారిశ్రామిక ప్రాంత ప్రజలలోను సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ పోరాటం HPCL కే పరిమితం కాక విశాఖపట్నంలో ఉన్న కెమికల్, హైడ్రోకార్బన్ ఇండస్ట్రీస్‌లో యాజమాన్యాలకు భద్రత యందు అమలు చేసే విధంగా మన యూనియన్ ఒత్తిడి పెట్టాం ఏది ఏమైనా కార్మికులు, యాజమాన్యం భద్రత యందు నిరంతరం అప్రమత్తంగా ఉన్నప్పుడే ప్రమాదాలు నివారించగలం. విశాఖపట్నంలో సెప్టెంబర్ 14 లాంటి దుర్ఘటన జరగకుండా ఉండాలని ఆశిద్దాం.

సూర్యనారాయణ,
ప్రధాన కార్యదర్శి
-హెచ్‌పిసిఎల్‌ఎంప్లాయీస్‌యూనియన్

With best compliments from
on the occassion of National Safety Day
March 4th

Reg. No. 1920 - 24-8-87

KATTEDAN SMALL SCALE
MANUFACTURER'S ASSOCIATION

Reg No. 1920 - 24-8-87
Office :
Plot No. 15, Industrial Estate,
Kattedan, Hyderabad - 500 007.
Ph : 4361132

President
Sheo Raj Singh

ప్రమాదాలు - వాటి నివారణ

- పి.రాజారావు

ప్రమాదాలు వాటంతటవే జరగవు. కొందరు భ్రమపడుతున్నట్లు ఇవి దైవసంకల్పాలు కూడా కావు.కొంతమంది నిరాశతో చెప్పుతున్నట్లు "ఈ సాంకేతిక విప్లవంలో కొంతమంది సమిధలు కాక తప్పదు" అనేది కూడా సరైనా ధోరణికాదు.

కారణం లేకుండా ఏ ప్రమాదం జరగదు. శాస్త్ర బద్ధంగా విశ్లేషిస్తే ప్రమాదాలకు అసలు కారణాలు తెలుస్తాయి.

ప్రపంచం మొత్తం మీద ప్రతి 3 ని॥లకు ప్రమాదాల్లో ఒక కార్మికుడు మరణిస్తున్నాడు. 14 మంది కార్మికులు అంగవైకల్యం పొందుతున్నారు. మనదేశంలో ఏటా దాదాపు పదివేల మంది కార్మికులు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మనరాష్ట్రంలో వ్యవస్థీకృత రంగంలో (ఆర్గనైజ్డ్ సెక్టార్) ప్రతి సం॥ ఫ్యాక్టరీలలో దాదాపు 70 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇతర దేశాలతో పోల్చితే మన దేశంలో ప్రమాదాల సంఖ్య వాటి వల్ల నష్టపోయే వారి సంఖ్య, చాలా ఎక్కువ.

ప్రమాదాలకు కొన్ని కారణాలు :

1. రక్షణలేకుండా అతివేగంగా తిరిగే యంత్రభాగాలు.
2. రక్షణలేని ఎత్తైన, లోతైన ప్రదేశాలు, గాలి, వెలుతురు సరిగా లేని ప్రదేశాలు.
3. ఎగుడు, దిగుడుగా ఉన్న పని ప్రదేశాలు
4. మంటలు, ప్రేలుడు జరగగల వాతావరణం.
5. లోపంతో కూడిన విద్యుత్ వైరింగ్ పరికరాలు.
6. కరిగిఉన్న లేక వేడిగా ఉన్న లోహలు పోయ్యిలు మొ॥నవి.
7. అనారోగ్యకరమైన దుమ్ము, ధూళి, ప్రమాదకరమైన రసాయనాలు.
8. యాజమాన్య నిర్వహణ సరిగ్గా లేకపోవటం.
9. భరించలేని శబ్దం ప్రమాదకరమైన కిరణాల ప్రభావం
10. ఎక్కువ పీడనం, ఉష్ణోగ్రత కల్గిన ప్రదేశాలు.
11. నాణ్యత లేని పరికరాలు, యంత్ర సామాగ్రి.

ఇవండీ ప్రమాదానికి కారణాలు. వీటిని ఎవరు సరిచేయాలి ? ఎవరు తనిఖీ చేయాలి ? ఎవరు ప్రమాదాలు నివారించాలి? ఇవి నేటి కీలక ప్రశ్నలు.

వీటిలో నిశితంగా పరిశీలిస్తే పై అంశాలలో నివారించడానికి ప్రధాన బాధ్యత యజమానులదేనని ఎవరైనా తేలిగ్గా నిర్ణయానికి రాగలరు. కానీ, యజమానులను బాధ్యత నుంచి తప్పించదల్చుకున్నవారు జనాన్ని మభ్యపెట్టేవారు చెప్పేమాట ఒక్కటే. అది "ప్రమాదాల నివారణ అందరి సమిష్టబాధ్యత".

లాభాపేక్షతో ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకొని, ఉత్పాదకతను పెంచాలని యాజమాన్యం నిరంతరం తపన చెందటం, నిత్య సత్యం. అందుకే రక్షణ లేకుండా యంత్రాలు, పని పరిసరాలు సరిగ్గా ఉండవు. కార్మికులకు నాణ్యమైన పరికరాలు లభ్యంకావు. పైగా అవసరానికి తగిన, పనిభారానికి తగిన కార్మికుల సంఖ్యను కూడా యాజమాన్యం నియమించదు. పైగా ప్రమాద భరితమైన పని పరిస్థితులలో పనిచేయ డానికి కార్మికులపై ఒత్తిడి తెస్తుంది. విధిలేక కార్మికులు పనిచేసి తమ ప్రాణాలు బలిచేసుకుంటున్నారు, అంగవైకల్యం పొందుతున్నారు.

తనిఖీ అధికారులు నామమాత్రపు పర్యవేక్షణ జరిపి స్టీరియోటైప్‌డ్‌గా పదేపదే అన్ని ప్రమాదాలకు ఏవేవో సూత్రీకరణలు చెప్పి ముగిస్తున్నారు తప్ప ప్రమాదాలకు కారణమైన బాధ్యులైన యాజమాన్యం పై కఠినచర్యలు తీసుకున్న సంఘటన టార్చ్‌లైట్ వేసి వెదికినా కనపడదు. అధికార వర్గంలోను, ప్రభుత్వంలోను యాజమాన్య వర్గాలకున్న పట్టు అటువంటిది మరి.

కార్మికుల జీతభత్యాలు తదితర సంక్షేమ చర్యలకై ఆందోళన జరపడం సాధారణంగా మనం చూస్తాం కానీ భద్రత కోసం కార్మిక వర్గమంతా సమైక్యంగా మరింత దృఢంగా పోరాడకపోతే ఇప్పుడున్న ఈ ధోరణి మారదు. ప్రమాదాలు తగ్గవు.

ఫ్యాక్టరీలో భద్రతాలోపం - ముగ్గురు కార్మికుల దుర్మరణం

లాభాలపేరాశతో యజమానులు కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవటం లేదు.కార్మికుల శ్రమే తమకు లాభాలనార్జించి పెడుతుందనే విషయం మరచి పోతున్నారు. భద్రతా ప్రమాణాలు పాటించక పోవటం వల్ల గతంలో ఎన్నో ప్రమాదాలు ఎంతోమంది కార్మికులను పొట్టన పెట్టుకున్నాయి. భద్రతాప్రమాణాలు పాటించనంత కాలం ప్రమాదాలు కార్మికులను పొట్టన పెట్టుకుంటూనే ఉంటాయి. యజమానుల నిర్లక్ష్యఫలితమే ఉషా ఫ్యాన్ల ఫ్యాక్టరీలోని భయానక ఘటన.

హైదరాబాద్‌లోని ఉషా ఫ్యాన్ల కంపెనీలో ఫిబ్రవరి 11న జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మరణించారు. తెల్లవారుజామున కార్మికులు పనిలో ఉండగా వార్నిషింగ్ విభాగంలోని ఎలక్ట్రికల్ ఓవెన్‌లో ఆకస్మికంగా పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో కె.బాల్‌రెడ్డి, కె.రాజ్‌కుమార్, కె.వెంకటేష్ మరణించారు. చెంగలరాయుడు, కృష్ణ స్వల్పంగా గాయపడ్డారు. యాజమాన్యం భద్రతలో నిర్లక్ష్యం వహించటం వల్ల ప్రమాదం జరిగింది. 30 సంవత్సరాలుగా ఇదే ఓవెన్‌ను ఉపయోగిస్తున్నారు. ఇది పాతబడి ఉష్ణోగ్రత నియంత్రించే సిస్టం పనిచేయక పోవటం వల్ల పేలిపోయిందని భావిస్తున్నారు. కొత్తగా ఏర్పడుతున్న కంపెనీల్లో ఆధునిక పరిజ్ఞానంతో తయారు చేసిన ఓవెన్‌లను ఉపయోగిస్తున్నారు. కంపెనీలలో యంత్రాల తనిఖీ రెగ్యులర్‌గా నిర్వహించి, భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవటానికి ప్రత్యేక ఇంజనీర్‌ల బృందం పని చేయాలి. చాలా కంపెనీలలో ఇలాంటి ఏర్పాట్లు లేవు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ప్రతి సంవత్సరం భద్రత జాగ్రత్తలు పరిశీలించి ధృవీకరిస్తారు.

ఈ ముగ్గురు కార్మికుల కుటుంబాలకు

తరువాయి 23లో

పరిశ్రమలలో పెరిగిపోతున్న యాక్సిడెంట్ మరణాలు

పరిశ్రమల్లో తరచూ జరుగుతున్న ప్రమాదాలు అనేక మంది కార్మికుల ప్రాణాలు హరిస్తున్నాయి. యజమానులు లాభా పేక్షతో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం నైపుణ్యం గల కార్మికులు చెయాల్సిన పనులు కాంట్రాక్టు కార్మికులతో చేయించి వారి ప్రాణాలను బలిగొంటున్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు నామమాత్రంగా తయారైన ఫలితంగా యాజమానులు విచ్చలవిడిగా వ్యవహరిస్తూ భద్రతను పట్టించుకోనందున ప్రమాదాలు పెరిగి అధిక సంఖ్యలో కార్మికులు బలైపోతున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ జపం చేసే హైటెక్ ముఖ్యమంత్రి యజమానులతో ఆడంబరంగా మీటింగ్‌లు జరుపుకోవాడానికి ఎక్కువ ఆరాటపడుతున్నారు. ప్రమాదాలు నివారించి కార్మికుల ప్రాణాలు కాపాడటానికి ఆయనకు సమయం దొరకపోవటం శోచనీయం.

గడిచిన ఎనిమిది నెలల కాలంలో జీడిమెట్ల, తూప్రాన్ పారిశ్రామిక ప్రాంతాలలో ఎనిమిది ప్రమాదాలు జరిగి పదకొండు మంది కార్మికులు చనిపోయారు. ఒక సంవత్సర కాలంలో హైదరాబాద్ సిటీలో విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ పనులు చేస్తున్న 20 మంది కాంట్రాక్టు లేబర్ ప్రమాదాలలో చనిపోయారు. సింగరేణి బొగ్గు గనులలో అనేక ప్రమాదాలు జరిగాయి.

ఇవి కొన్ని సంఘటనలు మాత్రమే.

ఇప్పటికైనా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు సక్రమంగా జరిపి భద్రతా ప్రమాణాలను పాటించని యజమానులపై చర్య తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.

22 తరువాయి

ఆధారం వీరి సంపాదనే. వీరి దుర్మరణం ఆ కుటుంబాలను వీధలుపాలు చేసింది. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కార్మికులు ధర్నా చేసారు. నష్టపరిహారం చెల్లించటంలో యాజమాన్యం మొండి వైఖరి అవలంభించటంతో కార్మికులు, బాధితుల బంధువులు కంపెనీ గేట్ ముందు బైఠాయించారు. నష్టపరిహారంగా ఒక్కో కుటుంబానికి రూ.2లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించటంతో కార్మికులు ధర్నా విరమించారు.

యాజమాన్యం పై కేసు :

యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఫ్యాక్టరీలో ఘోరప్రమాదం జరిగిందని విచారణ అనంతరం పోలీసులు తెలియజేశారు. ఐ.పి.సి. 304 సెక్షన్ కింద యాజమాన్యం పై కేసు నమోదు చేసారు.

పారిశ్రామిక ప్రమాదాలు

తూప్రాన్, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన పారిశ్రామిక ప్రమాదాలు

(01.04.2001 నుండి 25.12.2001 మధ్య)

పరిశ్రమ పేరు	ప్రమాదం జరిగిన తీరు	చనిపోయిన వారి సంఖ్య	పేర్లు
1. గ్లోబల్ అల్యూమినియం ఫ్యాక్టరీ (01.12.2001) కాళ్ళకల్, తూప్రాన్ ప్రాంతం	బాయిలర్ పేలి	4	1. ఉమేష్ యాదవ్ (25) 2. నర్సింగ్ రావు 3. రమేష్ యాదవ్ (24) 4. పరశురాం మౌర్య (22)
2. మోనోకెమ్ కంపెనీ (22.04.2001)	పాత పైపులకు రంగులు కొట్టుతూ కాళ్ళు జారిపడిపోవటం	1	లోకేష్ (25)
3. బాలాజీ ఇంజనీరింగ్ (09.06.2001)	విద్యుత్ స్విచ్‌ను ఆఫ్ చేయడానికి ఫ్యానల్ బోర్డు వద్ద విద్యుత్ ఘాతానికి గురై	1	ఆదినారయణ (20)
4. మాట్రిక్ లాబోరెటరీస్	విద్యుత్ స్తంభాలను అమరుస్తూ ప్రక్కన ఉన్న తీగలు తగిలి విద్యుత్ ఘాతానికి గురై	1	మోహన్
5. వీర్కో లాబరేటరీస్ (03.12.2001)	క్రిస్టలైజేషన్ యంత్రానికి బోల్టులు బిగిస్తూ జారి క్రిందపడి	1	బండారు నాగేశ్వరరావు(33)
6. ఇ.పి.ఇండస్ట్రియల్ ఆగ్రో (26.11.2001) కెమికల్ కంపెనీ	రియక్టల్ పేలి	1	ఫిలప్ పోస్ (27)
7. కె.కె.స్టాల్ కంపెనీలో (24.11.2001)	ఆయిల్ మిల్లు బెల్టులో పడి మరణించాడు	1	శ్రీనివాస్ (20)
8. జీడిమెట్లలోని ఒకకంపెనీలో (18.10.01)	షెడ్డు పైకి ఎక్కి రేకులను సవరిస్తూ	1	సైమెన్ (30) (కాంట్రాక్టు కార్మికుడు)

కార్మిక వర్గ ఐక్యతే నండూరికి నివాళి

ప్రముఖ కార్మిక నాయకులు నండూరి ప్రసాదరావు సంస్మరణ సభ ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో జరిగింది. సి.ఐ.టి.యు. ఏర్పాటు చేసిన ఈ సంస్మరణ సభకు సంఘం

మాజీ అధ్యక్షులు పర్సా సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎం.కె. పాంధే, రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎ గఫూర్, సి.ఐ.టి.యు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ వి.జె. చంద్రశేఖర్, భారత న్యాయవాదుల సంఘం నాయకులు పత్తిపాటి వెంకటేశ్వర్లు, బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకులు రామశర్మ, రాష్ట్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పుణ్యవతి ప్రసంగించారు.

రైతు కార్మిక వర్గాల ఐక్యతకు విశేషంగా కృషి చేసారు. కార్మిక వర్గం ఐక్యం కాకుండా దోపిడీకి గురయ్యే వర్గాలకు నాయకత్వం వహించలేదు అని ఆయన పదేపదే చెప్పేవారు. ఆయన సంపాదకీయంలో వెలువడే కార్మికలోకం పత్రిక కార్మిక సంఘ నాయకులకు దిక్సూచి. నండూరిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి, నడిచే గ్రంధాలయం అని వక్తలు కీర్తించేవారు.

కా॥ ఆలీఅక్తర్‌కు శ్రద్ధాంజలి

హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు కా॥ ఆలీ అక్తర్ ఫిబ్రవరి 9న అనారోగ్యంతో మృతిచెందారు. హైదరాబాద్ సిటీలో సిఐటియు ఆవిర్భావంనుండి కృషి చేసిన కా॥ ఆలీ అక్తర్‌కు సిఐటియు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

టాటాలకు VSNL సమర్పయామి !

అది బొంబాయి హౌస్, ప్రముఖ పారిశ్రామిక వేత్త టాటాగారి నివాసం. ఆనందంతో తొనికిసలడుతున్నది. టెలికాం రంగంలో అతిపెద్ద సంస్థగా అవతరించిన వేల...వారి ఆనంద హేల.

దేశంలో అతిపెద్ద ఇంటర్నెట్ సర్వీసులు సమకూర్చే VSNL చేజిక్కించు కున్నారు. కేంద్రం ప్రభుత్వ ఆస్తుల అమ్మకాలను 5వ సారి చేపట్టింది. నవరత్నాలలో కీలకమైన, అధిక లాభాలలో నడుస్తున్న VSNL లో 25 శాతం వాటాను టాటా కంపెనీకి అమ్మివేసింది. ఈ వాటాల విలువ రూ.1439.25 కోట్లు. ఇదే సంస్థకు చెందిన 20 కోట్ల 20 శాతంవాటాలను తమ సంస్థ త్వరలో స్వాధీనం చేసుకుంటుందని రతన్ టాటా చెప్పారు. 24 శాతం వాటాతో VSNL లో వ్యూహాత్మక భాగస్వామిగా టాటాలు పగ్గాలు చేపడతారు.

VSNL కు ఎలాంటి అప్పులు లేవు. నష్టాలలో నడవటం లేదు 2001 సంవత్సరంలో రూ.7,966 కోట్ల నికర వ్యాపారం చేసింది. అన్ని ఖర్చులు చెల్లింపులు పోను రూ.12వేల నుండి 15 వేల కోట్లు నగదు నిల్వలు గల బంగారు బాతు.

VSNL దేశంలో అతిపెద్ద ఇంటర్నెట్ సర్వీసులు సమకూర్చే (ISP) సంస్థ. ప్రపంచంలోని పలుదేశాలలో ఈ సంస్థకు గేట్‌వేలు ఉన్నాయి.

ఈ పాటికే దేశంలోని టెలికాం కంపెనీలలో టాటా కంపెనీ అతిపెద్దదిగా విస్తరించి ఉంది. VSNL తోడు కావటంతో ఈ రంగంపై టాటాల పట్టు మరింత పెరిగింది.

రానున్న 2 సంవత్సరాలలో బొంబాయి, ఢిల్లీలలోని టెలికాం వ్యవస్థలు (MTNL), BSNL లను కూడా టాటా సంస్థ లాగేసు కుంటుంది.

రక్షణరంగం తర్వాత కీలకమైన టెలికాం రంగాన్ని 3 ముక్కలు చేసి, అందులో ప్రధానమైన ముక్కను టాటాలు మింగేశారు. ఇప్పుడు మిగిలిన ముక్కలను ప్రైవేట్ పరం చేయుటకు పాలకులకు మార్గం సుగమం అవుతుంది. ఈ రంగంలో అనుభవాలు కనువిప్పుకావాలి.

నండూరి ప్రసాదరావు గారికి శ్రద్ధాంజలి...

కా॥ నండూరి ప్రసాద్‌రావు గారు

దొప్పలపూడి బాపయ్య గారి స్మారకార్థం

కుమారుడు డి. వెంకట రత్నం

బాపయ్య భవన్, గుంటూరు.

కా॥ నండూరి ప్రసాదరావు

బేతంచెర్ల లారీ కార్మికుల ఉద్యమానికి అమూల్య సందేశాలిచ్చిన ఆంధ్రప్రదేశ్ సి.ఐ.టి.యు. ఉద్యమ నిర్మాత, నిరంతర కార్మికోద్యమ పితామహుడు అయిన అమర జీవి **కామ్రేడ్ నండూరి ప్రసాదరావు** గారికి బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ విప్లవ జోహార్లు.

బేతం చెర్ల లారీ వర్కర్స్ యూనియన్

రి.జి.నెం. ఎఫ్. 149, సి.ఐ.టి.యు.

పాత బస్ స్టాండ్, బేతం చెర్ల - 518 599, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

అధ్యక్షులు
ఎస్.సాదిక్ హుసేన్

సి.ఐ.టి.యు. జిల్లా వైస్ ప్రెసిడెంట్
ఎ. ఎల్లయ్య

ప్రధానకార్యదర్శి
వి. సుబ్బారాయుడు

వైస్ ప్రెసిడెంట్
జె. సీతారామిరెడ్డి

కోశాధికారి
ఎమ్. సుబ్బారెడ్డి

సంయుక్త కార్యదర్శి
కె. శ్రీనివాస రెడ్డి

కమిటీ సభ్యులు

1. ఎల్. మాబు సాహెబ్
2. పి. నాగేంద్రం నాయుడు
3. ఎస్. మగ్బుల్
4. ఎ. రత్నం
5. కె. సుబ్బాచారి
6. ఎస్.ఎ. రహిమాన్
7. బి. శివరామి రెడ్డి
8. బి. సోమన్న
9. టి. సుంకన్న నాయుడు
11. యు. శేషిరెడ్డి
12. సి. నాయుడు
13. బి. సత్యం
14. ఎస్.టి. అబ్దుల్ గఫార్
15. ఎమ్. దైవాదీనం
16. జి. దాసు
17. వై.బి. వెంకటేశ్వర్లు
18. ఎస్.ఎ. కలామ్
19. బి. సుదర్శనం
20. టి. జంబులయ్య

అనంతపురం రైతుల 40 గంటల రాస్తారోకో!

అది అనంతపురం జిల్లా . . . నిరంతర కరువులకు జిల్లా , వేరుశనగ పంట దుంప నాశనం విరిగింది రైతాంగం నడ్డి.

ఆపై వెంటబడే అప్పుల బాధ - సంస్కరణల పోటు సాయం చేయ నిరాకరించే కసాయి పాలకులు.

అందుకే . . . బతుకుపై ఆశసడలింది. అవమానాలకన్నా మరణమే మేలన్న దుస్థితి మొదలయ్యింది.

ఆత్మహత్యల పర్వం, సంవత్సరంలో ఆసంఖ్య పెరిగింది 150కి.

***

ప్రజల అనంతృప్తికి ఉద్యమరూపం ఇచ్చింది. సి.పి.ఐ.(యం). మండల కేంద్రాల వద్ద ధర్నాలు జరిగాయి. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసింది. ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకు 30 గంటల కలక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. బళ్ళు, ట్రాక్టర్ల పై 2500ల మందికి పైగా రైతాంగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా రైతాంగాన్ని వుత్తేజపరచింది. వారిలో ఆశ చిగురించింది. ఉప్పెనలా ఉద్యమ మార్గం పట్టారు.

బయట పోరాటానికి అసెంబ్లీలో వామపక్షాలు, కాంగ్రెస్ ఈ సమస్య పై ప్రభుత్వంపై పోరాడటంలో అనివార్యమై చంద్రబాబు ప్రభుత్వం ఈ జిల్లాకు ప్యాకేజ్ ప్రకటించవలసి వచ్చింది. సమస్యమూలాన్ని పరిష్కరించలేని ఈ ప్యాకేజిని రైతాంగం తిరస్కరించారు.

40 గంటల రాస్తారోకో :

తమ న్యా సమ్మతమైన డిమాండ్ల సాధనకు సమరశీలపోరాటాలకు సిద్ధం కావాలని సి.పి.ఐ(యం), సి.పి.ఐ. వగైరా వామపక్షాలతో పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 20, 21 తేదీలలో 40 గంటల రాస్తారోకో జయప్రదంగా జరిగింది. గ్రామాలలో పాదయాత్రలు, సైకిల్ ర్యాలీలు నిర్వహించి రైతాంగంలోకి సందేశం తీసుకెళ్ళారు. ప్రజల స్పందన నాయకుల అంచనాలకు మించింది.

జిల్లాలోని అన్ని కేంద్రాలలో రాస్తారోకో కార్యక్రమం జరిగింది. బండ్లు, ఎద్దులు, ట్రాక్టర్లు ఎక్కడికక్కడ అడ్డంగా నిలబెట్టి రోడ్లు దిగ్బంధనం చేశారు. రోడ్లుపైనే గుడారాలు, కుటుంబాలతో సహా, ఆడ, మగ, పిల్లలు, వృద్ధులు వుప్పెనలా గ్రామాలు వదలి రోడ్డుపై చేరారు. అక్కడే వంట, అక్కడే సామూహిక

భోజనాలు. పాటలు, హరికథలు, చెక్కభజనలతో అనేక కేంద్రాలలో ఆందోళన కారులను వుత్తేజపరిచాయి. రాత్రంతా గడిపారు.

ఈ పోరాటం జిల్లా ప్రజలకు నూతన అనుభవం స్ఫూర్తిని ఇచ్చింది. 25000 ల మందికి పైగా పాల్గొన్నారు. 6500 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఉద్యోగులు, కార్మికలు సంఘీభావం :

30 గంటల కలెక్టరేట్ ముట్టడిని రైతులు చేవడితే కలెక్టరేట్‌లోని ఉద్యోగులంతా మూకుమ్మడిగా ఆఫీసుకు ఎగనాం పెట్టారు. గతంలో వేరే మార్గాల్లో ఆఫీసుల్లోకి వెళ్ళే ఉద్యోగులు సైతం రైతులతోపాటు రోడ్డుపై నిలిచారు. సి.పి.ఐ (ఎం) ఆధ్వర్యంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు బియ్యం పంపిణీ చేస్తే యన్‌జివో సంఘం జిల్లా అధ్యక్షులు, మెడికల్ రెప్స్ రాష్ట్ర అధ్యక్షులు, యల్‌ఐసి కడప డివిజన్ నాయకులు, రెవిన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షులు అందులో పాల్గొన్నారు. 30గంటల ముట్టడిని సిపిఎం నిర్వహించిన తీరు, రైతుల పోరాట పటిమ, వారి కష్టాలను చూసి కమర్షియల్ టాక్స్ ఎంప్లాయీస్ యూనియన్ రూ.1116 సిపిఎం జిల్లా కమిటీకి విరాళంగా ఇచ్చింది. మెడికల్ రెప్స్ ప్రత్యక్షంగా రోడ్డు బంద్‌లో పాల్గొన్నారు. ఐక్య ఉపాధ్యాయ సంఘం సహాయ సహకారాలు అందించింది. వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల సంఘం గ్రామ సేవకుల సంఘం ఎంతో సహకరించాయి.

ఉద్యమ అణిచివేత

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన వెంటనే జిల్లా కలెక్టర్ వైర్‌లెస్ సెట్స్ ద్వారా రోడ్డు బంద్‌ను విచ్ఛిన్నం చేసేందుకు ఎంఆర్వోలకు హుకుం జారీ చేశారు. అనేక మంది రెవిన్యూ అధికారులు మీరు పోరాడితేనే నా వంటి వారా గ్రా ప్యాకేజీఅయినా వచ్చింది. రోడ్డుబంద్ జయప్రదమైతే కొంతైనా న్యాయం జరుగుతుందని నాయకులకు చెప్పి ఉత్సాహపరిచారు. ప్రభుత్వం ఉద్యోగులపై చేస్తున్న దాడి వారిచేత ఆమాట అనిపించింది.

మీడియా స్పందన :-

రోడ్లపై కుటుంబాలతో సహా సహపంక్తి భోజనాలు చేసిన తీరు అన్ని పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రధాన పత్రికలు రాత్రి 12గంటలప్పుడు నిద్రిస్తున్న ఉదఉద్యమ కారుల ఫోటోలను ప్రముఖంగా ప్రచురించాయి. అలాగే 40గంటల రోడ్డు బంద్ ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చాయి. అన్ని పత్రికలలో 40గంటల బంద్‌పై ప్రత్యేక వ్యాసాలు ప్రచురించారు. 20,21 తేదీలలో జరిగిన బంద్‌కు రాష్ట్రవ్యాపిత ప్రచారాన్ని ఇచ్చాయి. ప్రజలు కదలిన ఈ ఉద్యమానికి పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా సముచిత ప్రాధాన్యతనిచ్చాయి.

సామాన్యుడిని మోసపుచ్చిన రాష్ట్ర బడ్జెట్

టి. అజయ్ కుమార్

"మాయాజాలం !" - ఈనాడు

"అప్పులు పైకి, పైపైకి, అందనంత స్థాయికి-టైమ్స్ ఆఫ్ ఇండియా

"కసరత్తు చేసినా కరువైన కొత్తదనం - వార్త

"మొక్కుబడి బడ్జెట్" - ఆంధ్రభూమి

"మార్పులేని మూస బడ్జెట్" - ప్రజాశక్తి

2003-2003 సంవత్సరానికి టిడిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ప్రముఖ పత్రికలు వ్యాఖ్యానించిన తీరు అది. పారదర్శకత పేరుతో బడ్జెట్ ప్రతిపాదనలు ముందుగానే ప్రజల ముందుపెట్టి వచ్చిన అభిప్రాయం ప్రకారం మార్పులు, చేర్పులు చేశామని గొప్పలు చెప్పుకోవటం పెద్ద జిమ్మిక్కని తెలిపోయింది. ఏతావాతా ఈ బడ్జెట్ సామాన్య ప్రజానీకాన్ని మోసంచేసి వారికి వ్యతిరేకంగా తయారు చేసిందిగా చరిత్రలో మిగులుతుంది.

కనపడకుండా వీపు మోత

1753 కోట్ల రూపాయలు పన్నులు వేస్తామని ప్రతిపాదనల్లో చూపారు. అసలు దాంట్లో పన్నులు కంటికి కనపబకుండా చేశారు. కొన్ని పత్రికలు కూడా కొత్త పన్నులు లేవకున్నాయి. ప్రభుత్వాసుపత్రుల్లో వినిమయా ఛార్జీలు 400 కోట్ల రూపాయలు వసూలు చేసుకోవచ్చున్నారు. రోడ్ల మీద టోలు టాక్సు వసూలు చేసుకోమన్నారు. అంతకుముందే ఇంటి పన్నులు పెంచారు. కొత్తగా పన్నులు వేసి ఖర్చుపెట్టే బదులు, సౌకర్యాలకు ఛార్జీలు వేయటం, ఇప్పటికే వసూలు చేస్తుంటే వాటిని పెంచుకోమని ఆయా శాఖలకు చెప్పటం ఈ బడ్జెట్ ప్రత్యేకత.

సబ్సిడీల కోత

646 కోట్ల రూపాయల విద్యుత్ సబ్సిడీ 594 కోట్ల రూపాయల ఇతర సబ్సిడీలు తగ్గిస్తామని ప్రతిపాదనలు చేసి కొన్ని సబ్సిడీలు ఎంత తగ్గిస్తారో బడ్జెట్లో చెప్పతెగా చెప్పకపోయినా 400 కోట్ల రూపాయలు విద్యుత్ సబ్సిడీకోస్తారని తెలిసింది. చంద్రబాబు నాయుడు గారు కూడా విద్యుతు&త ఛార్జీలు పెంచాల్సివన్తుందని తరువాత ప్రకటించారు. రెండెళ్ళ క్రితం 849 కోట్ల రూపాయలు ఉన్న బియ్యం సబ్సిడీని వచ్చే ఆర్థిక సంవత్సరంలో 500 కోట్ల రూపాలకు కుదించారు. ఆచరణలో అంతకూడా ఇస్తారని నమ్మకం లేదు. ఎందుకంటే ఈ పద్దు క్రింద 2001-2002 సంవత్సరానికి 600కోట్ల రూపాయలు ఇస్తామని 475 కోట్ల రూపాయలే ఖర్చు చేశారు. అదేమంటే కూపన్ పద్ధతి ప్రవేశపెట్టాం. అక్రమ కార్డులు రద్దు చేశా. అందుకని సబ్సిడీ తగ్గిందంటున్నారు. కానీ, 2, 3 లక్షల కొత్త కార్డులు అర్హులయిన వారికి ఇవ్వకుండా తొక్కిపట్టిన వాస్తవాన్ని బయటపెట్టడం లేదు. ఆ విధంగా ఆ కుటుంబాలన్నింటికీ సబ్సిడీ లేకుండా చేశారు.

పక్షపాత పూరిత ద్రవ్య సంస్కరణలు

ఆదాయం పెంచాతారట. ఖర్చులు తగ్గిస్తారట. ఇది సంస్కరణల్లో భాగమని చెప్పారు. పరిశ్రమలకిక పన్నురాయితీలు ఇవ్వం అన్నారు. కానీ దాని మీద నిలబడకుండా ఇండియా సిమెంట్స్ వంటి కంపెనీలకు వందలాది కోట్ల రూపాయలు రాయితీలిస్తున్నారు.

అదే సమయంలో ఖర్చు తగ్గించే పేరుతో సబ్సిడీలు టంచనుగా తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్యను తగ్గించి వారికిచ్చే జీతాల ఖర్చును క్రమంతప్పకుండా కుదిస్తున్నారు. 1999-2000 సంవత్సరానికి రాష్ట్ర ఆదాయంలో జీతాలు పెన్షన్ల ఖర్చు 81.1 శాతం ఉన్నదాన్ని 2002-2003 లో 74 శాతానికి తగ్గించారు.

విజన్ 2020 రంగుల కళ్ళజోడు

రాష్ట్ర నికరస్థూల ఉత్పత్తిలో ఉత్పత్తి రంగ వాటా 19 శాతం ఉన్నదాన్ని 5 సంవత్సరాలలో 25 శాతానికి పెంచుతారట. తన బడ్జెట్ ఉపన్యాసంలో ఆర్థిక మంత్రిగారు శెలవిచ్చారు. గత ఐదు సంవత్సరాల్లో అదే 19 శాతం చుట్టూ పరిశ్రమల వాటా ఎందుకు తిరిగిందో మాత్రం చెప్పలేదు. మరో ప్రక్క ప్రైవేటు పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వ రంగాన్ని టిడిపి ప్రభుత్వం మూసివేస్తున్నది. ప్రైవేటు రంగంలో కూడా ప్రభుత్వ దివాళాకోరు ప్రపంచబ్యాంకు విధానాల వలన అనేక పరిశ్రమలు మూతపడుతున్నాయి. పరిశ్రమల ఖాయిలాకు పరిష్కారం చూపని ప్రభుత్వం విజన్ పేరుతో ప్రజలను ప్రక్కదారి పట్టించజూస్తున్నది.

అదేమంటే రెడీమెడ్ బట్టలకి పార్కులు పెడతాం. రత్నాలకి, అభరణాలకి పార్కులు పెడతాం అని, కంప్యూటర్లకి పార్కులు పెడతా అని చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం చెపుతున్నది. ఇటువంటి వాటివల్ల కలవారి అభివృద్ధి ఒక్కటే జరుగుద్దేమోగానీ, పారిశ్రామిక అభివృద్ధి మాత్రం జరగదు.

అప్పు మీద అప్పు

మనం తీర్చాల్సిన అప్పు చంద్రబాబు గారి పుణ్యాన ఇప్పటికే 50 వేల కోట్ల రూపాయలకు చేరింది. మరో ఆరెళ్ళల్లో లక్ష కోట్ల రూపాయలకి చేరుకుంటుందని ప్రభుత్వమే చెపుతున్నది. ఇంత అప్పు, దానితో పాటు ప్రతి సంవత్సరం 6 వేల కోట్ల రూపాయల వడ్డీ మనం కట్టాలి. కంప్యూటర్ కంపెనీలుగానీ, సిమెంట్ కంపెనీలుగాని, కంట్రాక్టర్లుగానీ ఈ అప్పులు తీర్చరు. వారికింకా ప్రభుత్వమే ప్రపంచబ్యాంకు అప్పులు తెచ్చి ఎదురుపెడుతున్నది.

మనకి ఉపయోగపడని అప్పులు, వాటి మీద వడ్డీ కట్టాల్సి వచ్చే విధానాల్ని వ్యతిరేకించి నిలబడకపోతే అర్జెంటీనా దేశంలోలాగా నిలువుదోపిడికి గురవుతాము.

ఉపాధి నిల్

బడ్జెట్ పత్రాలతో పాటు వ్యూహ పత్రాలు విడుదల చేశారు. ఉపాధి విషయంలో వాటిని ఊహ పత్రాలనటం మేలు. జేమ్స్‌బాండ్ సినిమాలో హీరోనో, విలనో గుర్రం మీద మన మండల కేంద్రంలాంటి ఊళ్ళో గుండాపోతువుంటే రంపంకోసేవాళ్ళు, హోటల్ వర్కర్లు, లాండ్రీ షాపులవాళ్ళు, మెకానిక్కులు అంతా బయటికి వచ్చి చూస్తుంటారు.

మన రాష్ట్రంలో కూడా 4-5 గ్రామాలకి కలిపి సర్వీసు సెంటర్లు పెడతారట. ఎరువుల దుకాణాలు, లాండ్రీలు, మెకానిక్ షాపులు, బ్యూటీపార్లర్లు, ఎలక్ట్రినిక్స్ వస్తువుల దుకాణాలు పెట్టించి ఉపాధి కల్పిస్తారట. ఒక ప్రక్క వ్యవసాయ రంగం సంక్షోభంలో పడి గ్రామాలు దెబ్బ తింటూ ఉంటే బ్యూటీ పార్లర్లు పెట్టిస్తాం, ఉపాధి కల్పిస్తాం అని చెప్పి ప్రభుత్వం మోసపుచ్చుతూ రంగుల కలలు చూపిస్తున్నది.

మరోప్రక్క అదే ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్ని మూసేసి వేలాది మందిని ఉపాధినుండి తొలగిస్తున్నది. ప్రభుత్వ శాఖలు ఎయిడెడ్ సంస్థల్లో ప్రతి సంవత్సరం 2.4 శాతం మంది ఉద్యోగుల సంఖ్యన్ని తగ్గించింది. గ్రామసేవకులు, అంగన్‌వాడీ వర్కర్లు, టీచర్లు, సొసైటీల సెక్రటరీలు, ఎ-ఎన్.యంలు, వి.డి.వోలు, వి.ఏ.వోలు, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు తదితరులందరినీ గ్రామపంచాయితీల కిందకి తెచ్చి వారినందరినీ వదిలించుకోవాలని పథకం వేసింది.

వ్యవసాయ రంగంలో ఉపాధి పరిస్థితి ఇంకా దారుణంగా వుంది. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల వలన మరింత సంక్షోభం వ్యవసాయ రంగంలో ఏర్పడబోతున్నది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాల వలన రైతులు కష్టాలు ఎదుర్కోబోతున్నారని, జోక్యం చేసుకోటానికి 10 కోట్ల రూపాయల సహాయనిధి పెడతామని ప్రభుత్వమే బడ్జెట్‌లో ప్రకటించింది.

లోగుట్టును తెలుసుకోవాలి ప్రభుత్వ విధానాల్ని ఓడించాలి.

విజన్ 2020 పేరుతో ప్రజలపై భారాలు వేసి కలవారికి కట్టబెడుతున్న విధానాల్ని వ్యతిరేకించాలి. కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు అంతా ఐక్యంగా ఈ విధానాలకి వ్యతిరేకంగా పోరాడిన నాడు బడ్జెట్‌ను తమ అనుకూలంగా మార్చుకునే వీలుంది.

సామాన్యులపై భారాలు - సంపన్నులకు వరాలు

ఫిబ్రవరి 28న దేశ ఆర్థిక మంత్రి యశ్వంత్‌సిన్హా 2002 -20003 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగంగా, లోతుగా అమలు చేసేందుకు బ్లూప్రింటుగా ఈ బడ్జెట్ పత్రం ఉంది.

సాధారణ ప్రజలు, కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగులపై బడ్జెట్ ద్వారా పాలకులు యుద్ధం ప్రకటించారు. స్వదేశీ, విదేశీ పెట్టుబడి దార్లకు బ్రహ్మరథం పట్టి, వారికి పూర్తి స్వేచ్ఛను ప్రసాదిస్తున్నది. జాతీయ పరిశ్రమలు - ముఖ్యంగా చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు, వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసే విధంగా బడ్జెట్ రూప కల్పన ఉంది.

కొన్ని ప్రమాధకర అంశాలను పరిశీలిద్దాం

రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ప్రపంచ బ్యాంకు సంస్కరణలు అమలు పరచి తీరాలన్న వత్తిడిని నిధుల కేటాయింపు విధానంలో పొందు పరిచారు. కేంద్రం, రాష్ట్రాలకు మంజూరు చేసే నిధులను సంస్కరణలకు ముడిపెట్టారు. ఈ నిధుల మొత్తం రూ. 28 వేల కోట్లు. పశ్చిమ బెంగాల్, త్రిపుర వామపక్ష ప్రభుత్వాలు, ప్రజానుకూల విధానాలు, సంక్షేమ పధకాలు, సామాజిక బాధ్యతలు నిర్వర్తించకుండా ఆటంక పరిచేందుకు ఈ సూత్రం ప్రయోగించనున్నారు.

సామాన్యులపై భారాలు : సామాన్య ప్రజలు మధ్యతరగతి వుద్యోగులు, కార్మికులపై పలు భారాలను బడ్జెట్ ప్రతిపాదించింది.

పోస్టల్ చార్జీలు, కిరోసిన్, వంటగ్యాస్ ధరలపెంపు, సర్వీస్ చార్జీల పేర యూజర్ చార్జీలు ప్రజల నడ్డివిరుస్తున్నాయి. వంటగ్యాస్ సిలెండరు ధర రూ.40లు కిరోసిన్ లీటరు రూ.1.50లుగా మార్చి 1నుండి పెరుగుతాయి. నాన్‌ప్లాన్ బడ్జెట్‌ను కుదించాలన్న పేర వుద్యోగులు, కార్మిక సంఖ్యను భారీగా కుదించనున్నారు. ఉన్న వుద్యోగాలు ఊడగొట్టడం తప్ప ఉద్యోగ కల్పన ప్రతిపాదనలు లేవు. చిన్న పొదుపు మొత్తాలపై వడ్డీరేటు 0.5% తగ్గించడం సామాన్యులను నిరాశ పర్తుస్తున్నది.

వ్యవసాయరంగంలో యూరియా ఎక్కువ మంది రైతాంగం వాడే డయా అమ్మోనియం ఫాస్ఫేటు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లపై 5% సబ్సిడీ తగ్గించాలని నిర్ణయం పేద, మధ్యతరగతి రైతాంగాన్ని కృంగదీస్తుంది.

ప్రైవేటీకరణల జోరు : బడ్జెట్‌లోటు పూడ్చుకొనేందుకు రూ. 12500ల కోట్లు కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మాలని కేంద్రం మరణ శాశనం వ్రాసింది. ఓడ రేవులు, బొంబాయి, డిల్లీ, కలకత్తా, మద్రాస్ వంటి పాత విమానాశ్రయాలు, బ్యాంకులు, విద్యుత్ ట్రాన్స్‌మిషన్, పంపిణీ, బి.హెచ్.పి.వి., హెచ్.సి.ఎల్, జింకు, స్పాంజి ఐరన్ వంటి సంస్థలను ఈ జాబితాలో ప్రకటించారు. లక్షలాది మంది ఉపాధి కోల్పోతారు. వేల కోట్ల రూపాయల ప్రజల ఆస్థి లూటీ అవుతుంది.

పెట్టుబడిదార్లకు వరాలు : గతించిన ఆర్థిక సంవత్సరంలో 20వేల కోట్ల రూపాయలు సంపన్నులు ప్రత్యక్ష పన్నులు ఎగ్గొట్టారని బడ్జెట్ పేర్కొంది. కానీ వాటిని ఎలా, ఎప్పటిలోగా వసూలు చేస్తారన్న అంశం పేర్కొనక పోవడం ఆశ్చర్యకరం.

ప్రవాస భారతీయులు ఇక్కడ సంపాదించే డబ్బు డాలర్ల రూపంలోనే నూటికి నూరు శాతం విదేశాలకు తరలించుకు పోయేందుకు అనుమతించారు. ఇది మన విదేశీ కరెన్సీ నిల్వలను హరించి వేస్తుంది.

50 రకాల సరుకులను చిన్న పరిశ్రమల రంగంనుండి తప్పించారు. కునారిల్లుతున్న ఈ రంగానికి ఇది మరింత దెబ్బతీస్తుంది.

విదేశీ కంపెనీలకు స్వేచ్ఛ : దేశంలోని విదేశీ కంపెనీలపై విధించే పన్నును 48 నుంచి 40%నికి తగ్గించారు. విదేశీ పెట్టుబడులు వినియోగానికి ఎలాంటి ఆంక్షలు లేవు. పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. విదేశీ బ్యాంకులు తమ శాఖలను మన దేశంలో స్వేచ్ఛగా ప్రారంభించవచ్చు.

స్పెషల్ ఎకనమిక్ జోన్స్‌లోని పారిశ్రామిక వేత్తలు విడిబాగాలు, యంత్రాల దిగుమతులు ఎలాంటి దిగుమతి సుంకం చెల్లించనవసరం లేదు.

మొత్తంమీదనే ఈ సంవత్సర కాలంలో అభివృద్ధిరేటు 6.8 నుండి 2.5%కు తగ్గింది. ఎగుమతులు 0.6%కు తగ్గాయి. పరోక్ష పన్నులు 118వేల కోట్ల నుండి 140 కోట్లకు పెరిగాయి ప్రత్యక్ష పన్నుల వసూలు 20,683కు తగ్గింది. జీతాల బిల్లు డి.జి.పిలో 7.1% నుండి 6.6%కు కోత పెట్టారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 37.7 లక్షల నుండి 34.5 లక్షలకు పడిపోయింది.

ఈ దివాళా కోరు బడ్జెట్‌ను ప్రతిఘటించాలి. మార్చి14న జాతీయ నిరసనదినం అందుకు మంచి సందర్భంగా గమనిద్దాం.

విశాఖ ఆటో కార్మికుల ర్యాలీ

ఆర్టీవో రెన్యువల్ ఫీజులు, అపరాద రుసుం పెంచేందుకు ఉద్దేశించిన జివోలను వెంటనే రద్దు చేయాలని ఆటోరిక్షా కార్మిక సంఘం (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో విశాఖలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం ఆర్టీవో కార్యలయం ఎదుట జరిగిన బహిరంగ సంభలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.బి. రాధాకృష్ణ సిటు నగర కార్యదర్శి ఆర్.కె.వి.ఎన్. కుమార్ ప్రసంగించారు. ఇప్పటికే ఏటేటా అనేక పన్నుల రూపంలో రెండు వేలకుపైగా కార్మికులు చెల్లిస్తున్నారు. లైసెన్సు రెన్యువల్ ఫీజు, ట్రాఫిక్ అపరాద రుసుం భారీగా పెంచాలని ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయం, కేరళ, తమిళనాడులలో మాదిరిగా ఆటో కార్మికుల వెల్ఫేర్ ఫండ్‌ను ప్రవేశ పెట్టాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యల సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సభ తర్వాత డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ గార్కి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో భారీ వశూళ్ళు వసూలు చేసి వారిపై చర్యలు తీసుకోవాలి. ఎఫ్.సి. ఫీజు తగ్గించాలి. మొ॥లైన డిమాండులు చేశారు. మామూళ్ళపై చర్యలు తీసుకుంటామని, ఎఫ్.సీ. ఫీజు వీలైనంత వరకు తగ్గిస్తామని డి.టి.సి. హామీ ఇచ్చారు. వినతి పత్రంలోని మిగిలిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తామని తెలిపారు.

ప్రమాదకర రాజకీయాలు

ఇటీవల ఎన్నికల సమయంలో భావో ద్రేకం కల్గించే రెండు సమస్యలను బి.జె.పి చర్చనీయాంశాలు చేసింది. మొదటిది రామాలయ నిర్మాణం, రెండవది పాకిస్తాన్ ఆట కట్టించేందుకు దౌత్య యుద్ధం సరిహద్దుల్లో సైన్యాల మోహరింపు. ఒకటి మతోన్మాదం కాగా మరొకటి యుద్ధోన్మాదం, ప్రజల సమస్యలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల విషయం చర్చకు రాకుండా చూశారు. ప్రజలలో ఉద్రేకాన్ని రెచ్చగోట్టి ఒట్లు దండుకొనే పథకాన్ని బిజెపి పకడ్బందీగా నిర్వహించింది. ఉన్నికల ప్రచారంలో ప్రధాని మొదలు, రాష్ట్ర నాయకుల వరకూ ఈ అంశాలనే ప్రచార అస్త్రాలుగా సంధించారు.

ఎన్నికల జూదంలో అయోధ్య రాముడు చిక్కుకున్నాడు. బిజెపి సంఘ్ పరివార్ సంస్థ విశ్వహిందూ పరిషత్ ఈ సమస్యను రంగం మీదికి తెచ్చింది. జనవరి 27న సాధువుల హెచ్చరిక యాత్రపేర ఢిల్లీ వీధుల్లో వీరంగం వేశారు. అయోధ్యలో బాబ్రీ మసీదుకు ఆనుకొనిఉన్న 67 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రామాలయ నిర్మాణం కోసం తమకు అప్పగించాలంటూ కుప్పి గంతులు వేశారు.

అస్థలం విషయంలో నేనేం చేయలేను న్యాయశాఖ ఒక నిర్ణయం తీసుకుంటుం దంటి ప్రధాని వాజ్‌పేయి చేతులెత్తేశారు. రామ మందిర నిర్మాణం విశ్వాసానికి సంబంధించినది న్యాయస్థానాల తీర్పుతో సంబంధం లేదని వి.హెచ్.పి. నాయకుడు అశోక్ సింఘాల్ వికృత వాదనను ముందుకు తెచ్చాడు.

మార్చి 12 (శివరాత్రి) తరువాత ఆ స్థలంలో రామాలయ నిర్మాణం ప్రరంభిస్తామని ఏశక్తీ తమను ఆపలేదని వేరొక వి.హెచ్.పి నాయకుడు ప్రవీణ్ తోశాడియా బహిరంగ సవాలు విసిరాడు.

మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం ఎంత ప్రమాదకరమో కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి., యన్.డి.ఎ. నాయకులకు తెలుసు సంకుచిత ఎన్నికల ప్రయోజనం కోసం జాతి సమైఖ్యతను బలిపెట్టడానికే వారు నిర్ణయించుకున్నారు. ఈ సంకుచిత రాజకీయంలో బి.జె.పి. తెరవెనుక నాటకం ఆడించేది ఆడేది విశ్వహిందూ పరిషత్, సంఘ్ పరివార్.

4 రాష్ట్రాల ఎన్నికలు

ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాంచల్, మణిపూర్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బి.జె.పి. దాని మిత్రులు చిత్తుగా ఓడిపోయారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్‌లో బి.జె.పి. అధికారం కోల్పోయింది. ఈ రాష్ట్రాలలో ప్రపంచ బ్యాంకు సంస్కరణల పేర అవలంభించిన విధానాలకు ప్రజలు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. రామాలయం పేర సంఘపరివార్ శక్తులు సృష్టిస్తున్న అరాచకాలను మెజరిటీ ఓటర్లు తిరస్కరించారు. సమాజ్‌వాది పార్టీ నాయకత్వం లోని ప్రజాసంఘటన అతిపెద్ద కూటమిగా ఎంపిక అయింది. కాంగ్రెస్ వంటి శక్తులను కలుపుకొని ప్రభుత్వం ఏర్పాటుకు యస్.పి.నాయకుడు ములాయం సింగ్ యాదవ్ ప్రయత్నం ప్రారంభించారు. బి.జె.పి. ప్రతిపక్షంలో కూర్చుంటామని ప్రకటించింది. కానీ ప్రభుత్వం ఏర్పాటులో తనసకు సహకరించవలసిందిగా బి.ఎస్.పి. నాయకురాలు మాయావతి బి.జె.పి.ని కోరారు.

రైల్వే బడ్జెట్

❖ కేంద్రమంత్రి నీతీష్ కుమార్ ఫిబ్రబవరి 26న పార్లమెంట్‌లో రైల్వేబడ్జెట్ ప్రవేశపెట్టారు. ప్రయాణికులపై రూ. 920కోట్లు. సరుకుల రవాణాపై రూ. 450లు అదనపు భారాలు వేశారు. మొత్తం రూ. 1360కోట్లు భారం ప్రజలపై వేశారు.

❖ సెకండ్ క్లాసు (ఆర్డినరీ) ప్రయాణ చార్జీలు 4 నుండి 14.5శాతం పెంచారు. మొదటి తరగతి, ఎయిర్‌కండీషన్ (ఎ.సి.) ప్రయాణీకులపై చార్జీలు తగించారు. ఇందుకు విమాన ప్రయాణీకులను ఆకర్షించాలన్న కుంటిసాకు చూపించారు.

❖ రైల్వే రవాణా చేసే సరకులను 52 నుండి 39 తరగతులుగా తగ్గించారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు, యూరియా, బొగ్గు, ఉక్కు రవాణా చార్జీలు పెంచారు.

సంపన్నులకు వరాలు

డబ్బులు లేవని బాబు అప్పుకు ప్రపంచబ్యాంక్ ముందు చేయిచాచాడు. తన శాఖలలో బకాయిలు మాత్రం చేయి చార్చుకున్నాడు. ఎందుకు ? ఇవి కట్టాల్సినవి పెట్టుబడిదారులు, వ్యాపారులు వీరు ఆయనకు అయినావారు.

1. కాగ్ నివేదిక ప్రకారం 31 మార్చి 2000 నాటికి రాష్ట్రంలో వివిధ శాఖల్లో వసూలు చేయకుండా నిలిచిపోయిన బకాయిలు మొత్తం **రూ. 2,264.00 కోట్లు**

2. 2000 మార్చి నాటికి వాణిజ్య పన్నుల బకాయిలు **రూ. 672.26 కోట్లు**

3. 2000 మార్చి నాటికి ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు, స్వయం ప్రతిపత్తిగల సంస్థలు, సహకార బ్యాంకులు, కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు **రూ. 7,511.00 కోట్లు**

4. 2000 మార్చి నాటికి అమ్మకం పన్ను బకాయిలు **రూ. 45,006.00 కోట్లు**

రూ. 55,453.00 కోట్లు

మార్చి 8

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రత్యేక సంచిక

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం

డెన్‌మార్క్‌లోని కోపెన్‌హెగెన్ పట్టణంలో 1910 సంవత్సరం, ఆగస్టు 27న జరిగిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు మహిళల మహాసభలు ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరపాలని తీర్మానం చేసింది. మార్చి 8వ తేదీని నిర్ణయించడానికి కారణం 1908 సంవత్సరం న్యూయార్క్ పట్టణంలో మార్చి 8న సూదుల తయారి వృత్తిలో పనిచేసే శ్రామిక మహిళలు మొట్టమొదటి సారి మహిళలకు “ఓటు హక్కు మరియు ఎనిమిది గంటల పని దినం” డిమాండ్ పై ప్రదర్శన నిర్వహించారు. ఆ స్ఫూర్తిని కొనసాగించడానికి మార్చి 8ని నిర్ణయించడం జరిగింది.

ఈనాడు మహిళలు అనుభవిస్తున్న హక్కుల సాధనలో సుదీర్ఘ పోరాటాలు జరిపి, అనన్యత్యాగాలు చేసిన లక్షలాది మహిళా............... 'కార్మికలోకం' నివాళు లర్పిస్తుంది

కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పేదరికం, హింసకు వ్యతిరేకంగా మహిళలు సాగించే పోరాటంలో నిరంతరం మీకు అండగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

అసమానతలకు మూలబిందువైన ప్రపంచీకరణకు సరళీకరణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా దేశంలో, యావత్ ప్రపంచానికి మహిళలు చేసే పోరాటంలోఆంధ్రరాష్ట్ర మహిళాలోకం భుజం, భుజం కలిపి సాగాలని 'కార్మికలోకం' కాంక్షిస్తున్నది.

తమ హక్కుల రక్షణకు, కొత్త హక్కుల సాధనకు దోపిడీ, పీడన, నిరక్షరాస్యత, ఆకలి, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారందరికీ కార్మికలోకం జేజేలు పలుకుతున్నది.

ప్రపంచ వ్యాపితంగా గనిలో, వనిలో, కరాజనాలో, పొలాలు, కార్యాలయాలు, మార్కెట్లు, విద్యాలయాలు, ఆసుపత్రుల్లో పని చేస్తున్న శ్రామిక హిళలందరికీ కార్మికలోకం సౌహార్ధతను తెల్పుతున్నది





వర్ధిల్లాలి! అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం!!

సామ్రాజ్యవాదం ప్రపంచీకరణ దాడిని - ప్రపంచ వ్యాపితంగా ప్రతిఘటించాలి!!

యం. విజయవాణి
ఛైర్‌పర్సన్
రాష్ట్ర మహిళా విభాగం
APNGO's అసోసియేషన్

ప్ర॥ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఏవి ?

జ॥ మహిళా ఉద్యోగులు పనిచేసే చోట లంచ్‌రూం, మంచినీటి వసతి, ప్రత్యేక టాయిలెట్స్ లేవు. బదిలీల విషయం లోను, పని కేటాయించటంలోను చాలామంది అధికారులు మహిళాల పట్ల వివక్షత చూపుతున్నారు. పనిభారం ఎక్కువగా వున్నా చోట మహిళలను నియమిస్తున్నారు.

ప్ర॥ మహిళా ఉద్యోగులపై సంస్కరణల ప్రభావం ఎలా ఉంటుంది ?

జ॥ సంస్కరణలలో భాగంగా, అన్ని స్థాయిలలో పనిభారం పెరిగింది. క్రింది స్థాయి ఉద్యోగుల నుండి, అధికారుల నుండి వేధింపులు ఎక్కువవటం వల్ల, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దీనితోపాటు యింట్లో పనిభారం కూడా పెరిగి అనారోగ్యం పాలవుతున్నారు.

ప్ర॥ సంస్కరణల వల్ల వచ్చే సమస్యలను ఎలా ఎదుర్కొవలని మీ అసోసియేషన్ భావిస్తున్నది ?

జ॥ మహిళా ఉద్యోగులలో అవగాహన పెంచి, చైతన్య వంతులను చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేయ్యాలని భావిస్తున్నాము.

ప్ర॥ మహిళా ఉద్యోగుల స్పందన ఎలాఉంది?

జ॥ పైన చెప్పినట్లుగా సంస్కరణల వల్ల మానసిక ఒత్తిడికి గురవటం వల్ల 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసినవారు వి.ఆర్.ఎస్. వైపు మొగ్గు చూపుతున్నారు. రాబోయే కాలంలో సౌకర్యాలు, రాయితీలు తగ్గిపోయే పరిస్థితుల్లో ఉద్యోగ భద్రత ఏ విధంగా వుంటుందనే గందరగోళ పరిస్థితుల్లో, భయాందోళనల్లో వున్నారు. మా మహిళా విభాగం ఏర్పాటైన తర్వాత, మహిళా ఉద్యోగినుల్లో చైతన్యం పెరిగింది.

ప్ర॥ మహిళా ఉద్యోగుల అసోసియేషన్ నడపడంలో మీ అనుభవాలు ఏమిటి ?

జ॥ మహిళా ఉద్యోగుల అసోసియేషన్‌ను నడిపించడంలో ప్రోత్సాహకర అనుభవాలే యెదురౌతున్నాయి. మహిళా విభాగం పెట్టడం పట్ల హర్షాన్ని ప్రకటిస్తూ, ఉత్సహంగ సంఘ కార్యకలాపాల్లో అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొనడం ఆనంద దాయకంగా వుంది. ఈ సందర్భంలో మహిళా ఉద్యోగులను ప్రోత్సాహిస్తూ, మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసిన మా మాతృసంస్థ APNGO's అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు తదితర నాయకులందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేది మహిళా దినోత్సవాన్ని ఆనవాయితీగా కాక మహిళల సమస్యలపై స్పందించి వాటిపై ప్రభుత్వం పరిష్కార మార్గాలను ప్రవేశపెట్టాలి. కార్యాలయాల్లో, లైంగిక వేధింపులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయటానికి చట్టం చేయాలి.

రైస్‌మిల్లు మహిళా కార్మికులతో ఇంటర్వ్యూ

రాష్ట్రానికి అన్నపూర్ణ అని పేరు రావటానికి కారణం రైతులు, బియ్యం మిల్లు కార్మికులు. బియ్యం మిల్లు కార్మికులు తమ పొట్టకూటి కోసం నేడు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఇద్దరు మహిళా కార్మికుల వ్యధని వారి మాటల్లోనే క్రింద ఇస్తున్నాం...

రామగిరి సత్తెమ్మ 45 సం॥రాలు,
మిర్యాలగూడ, నల్గొండ జిల్లా.

12 సం॥ సర్వీసు ఉన్నా ఇంకా రోజు కూలీగానే పని చేయవలసివస్తున్నది. రోజుకు 12 గం॥ పనిచేసినా రూ.75/-లు మాత్రమే ఇస్తున్నారు. పని చేసినరోజుకే జీతం ఇస్తారు. ఇద్దరు చేసే పనిని ఒకరితోనే చేయిస్తున్నారు. 75 కేజీల బస్తా ధాన్యం ఎత్తి జాలీలో పోయటం కూడా మహిళలతో చేయిస్తున్నారు. బస్తాల నుండి ధాన్యం ఖాళీ చేసేటప్పుడు దుమ్ము పూర్తిగా మమ్మల్ని కప్పేస్తుంది. దుమ్మువల్ల దగ్గు, ఆస్తమా వంటి వ్యాధులొస్తున్నాయి. రోజంతా నిలబడి పనిచేయుటం వల్ల, బరువులెత్తటం వల్ల వెన్నునొప్పి వస్తున్నది. వ్యాధులు వస్తే వైద్య సౌకర్యంలేదు. మా స్వంత ఖర్చులతో వైద్యం చేయించుకోవాలి. అలసిపోయి కొంచెంసేపు విశ్రాంతి తీసుకోవాలంటే కుదరదు ఇంటికెళ్ళమంటారు. గంటకు రూ.6/-లు చొప్పున ఎన్ని గంటలు పనిచేస్తే అన్ని గంటలకే వేతనం ఇస్తామని బెదిరిస్తారు.

రాత్రి షిప్టులో ఒక్కోసారి ఒకమహిళే ఉంటంవల్ల భద్రత లేకుండా పోయింది. మిల్లులో పనిచేసే పర్మినెంట్ సిబ్బంది మహిళలను వేధిస్తున్నారు. మహిళలకు ప్రత్యేక టాయిలెట్ సౌకర్యం లేదు. పనిదినాలు తగ్గిపోతున్నాయి. ఒక్కోనెలలో 4 రోజులు మాత్రమే పని ఉంటుంది. మిగిలిన రోజులలో ఆదాయంలేక కుటుంబం గడవటంలేదు.

నాలుగు నెలల క్రితం ధర్నాచేసి కలెక్టర్, లేబర్ ఆఫీసర్‌లకు మెమొరాండంలు ఇచ్చాము. జన్మభూమి నోడల్ అధికారికి కూడా సమస్యలు చెప్పుకున్నాము. ఇంతవరకు ఎవరూ ఏ చర్య తీసుకోలేదు.

రోజుకు 8 గంటలు పనికావాలి. పి.యఫ్., గ్రాడ్యూటి, ఇతర సౌకర్యాలు కల్పించాలి, వేతనం పెంచాలని డిమాండ్ చేసారు.

దుమ్ము బుక్కి నల్గురు సచ్చింద్రు

కొడిగంటి మంగమ్మ, హైదరాబాద్
మున్సిపల్ స్వీపర్ కాంట్రాక్టు లేబర్

రాత్రి సమయంలో రోడ్లు శుభ్రం చేసే చెనోటోల్ల గ్రూపులో ఎంత మంది వసే&త వాళ్ళే అందరి పని చేయ్యాల. రాని వాళ్ళ స్థానంల మనిషిని తీసుకోరు. పగటిపూట అయితే పర్మనెంటు వాళ్ళు రాకపోయితే కాంట్రక్టు కార్మిఉలం మా పని పూర్తి చేసిన తరువాత పర్మినెంటు వాళ్ళ పనిని కూడా పూర్తి చేయ్యాల. దుమ్ము బుక్కి ఉపరితిత్తులు దెబ్బతిని ఇప్పటికి నాకు తెల్సి నలుగురు చచ్చింద్రు. కొందరైతే పని చేయ్యలేక మానేసింద్రు. ఎంది ఈ అన్యాయం ? అంటే నన్ను వేరెకాడికి పనికి పోమన్నారు. పి.ఎఫ్‌కు రూ.50/- పట్టుకుంటారు. దానికి రసీదు లేదు. కాంట్రాక్టరు పైకి పంపిండని బరోసలేదు. మా బతుకు అరిటి ఆకులాంటిది. కాంట్రాక్టురుకు కోపం వచ్చినా, మాకు కోపం వచ్చినా మేమే పని మానెయ్యాల.



ప్ర॥ డ్వాక్రా లక్ష్యం ఏమిటి ?

జ॥ మహిళా సాధికారత సాధించడం. సబ్సిడీలతోనే మేలు జరుగుతుంది అనే అభిప్రాయానికి బదులు పేద ప్రజలలో పొదుపు అలవాటు చేయడం. ఒక్కరు రోజుకు రూ.20 పొదుపు చేస్తే 60 సం॥ల వయసు వచ్చే సరికి రూ.2,50,000 పోగు అవుతాయి. జీవితం చివరి కాలంలో ఈ డబ్బులతో మంచిగా బతకడానికి వీలౌతుంది. పొదుపు చేసిన డబ్బు ఉంటే అత్యవసరాలకు మధ్యలో అప్పు కూడా తీసుకోవచ్చు. ఆర్థికంగా బలం చేకూరడంతో పేద మహిళలకు సహితం సమాజంలో పురుషులతో సమాన స్థానం చేకూర్చడం.

ప్ర॥ మన రాష్ట్రంలో ఎలా అమలు చేస్తున్నారు? వివరించగలరు.

జ॥ దేశంలో మరియు మన రాష్ట్రంలో ఇప్పటి వరకు పేదలకు పొదుపు అలవాటు చేయడానికి పూనుకున్నది కేవలం స్వచ్ఛంద సంస్థలు మాత్రమే. అయితే ఇప్పుడు మన రాష్ట్రంలో ప్రభుత్వం పేదల మహిళలలో పొదుపును అలవాటు చేస్తున్నది. రాష్ట్రంలో 55 లక్షల మహిళలు 4 లక్షల గ్రూపులలో ఉన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇతర పథకాలకంటే దీనిలోనే అత్యధిక మంది సభ్యులు భాగస్వాములు కావటం ఒక విలక్షణంగా చెప్పవచ్చు.

ప్ర॥ డ్వాక్రా సంఘాలు ఏ జిల్లాలో ఆదర్శ వంతంగా పని చేస్తున్నాయి ?

జ॥ అన్ని జిల్లాల్లో మరియు నగరాలలో డ్వాక్రా సంఘాలు ఆదర్శవంతంగా పని చేస్తున్నాయి. ఒకదానికి ఒకటి తీసిపోకుండా పని చేస్తున్నాయి. ఒక్కొక్క జిల్లా ఒక్కొక్క ప్రత్యేకత కల్గిఉన్నది. అక్కడి నిర్దిష్ట పరిస్థితిని బట్టి అవి పని చేస్తున్నాయి. ఉదాహరణకు శ్రీకాకుళంలో జూట్ రంగంలో, తూర్పుగోదావరిలో అప్పులు ఇవ్వటం, ఖమ్మంలో మార్కెటింగ్ వ్యవస్థను కల్పించటం, మెదక్‌లో శిక్షణ ఇవ్వటం ఇలా చెప్పుకోవచ్చు.

ప్ర॥ మహిళల సాధికారత సాధించడంలో డ్వాక్రా పాత్రను మీరు ఏ విధంగా వివరిస్తారు?

జ॥ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా చేసే పరిస్థితిని సాధించడానికి కృషి చేస్తున్నాము. గ్రూఫ్ సభ్యులలో పొదుపు, ఐక్యత వలన ఆత్మవిశ్వాసం

వి. ఉషారాణి, డైరెక్టర్, డ్వాక్రా. ఇంటర్వ్యూ.

పెరిగింది. గతంలో గ్రామాలకు రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు వచ్చిన సందర్భంలో కేవలం పురుషులే వారి దగ్గరకు వెళ్ళి గ్రామాభివృద్ధి గురించి మాట్లాడేవారు. గ్రామాభివృద్ధి అనేది పురుషులకు మాత్రమే పట్టిన విషయముగా ఉండేది. నేడు అలాకాదు. గ్రామాభివృద్ధి గురించి చర్చించే చోటుకు మహిళలు ధైర్యంగా వస్తున్నారు. వారి అభిప్రాయాలు కూడా చెప్తున్నారు. పొదుపు వలన డబ్బు పోగుపడినది ఆ డబ్బుతో ఉత్పత్తులు చేసి అమ్మటం జరుగుతున్నది. మహిళలు సాధికారత వైపు సాగటానికి ఇదిఒక మెట్టుగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

ప్ర॥ మహిళల అభ్యున్నతికి డ్వాక్రా విధానాన్ని ఇంకాఎలా అభివృద్ధి పర్చదల్చుకున్నారు?

జ॥ డ్వాక్రా గ్రూపులలో పేద ప్రజల డబ్బు పోగు చేయబడుతున్నది. ఈ డబ్బు పై అజమాయిషీ ఒక్కరి పెత్తనంగా మారకుండా లెక్కలు తయారుచేయటం, అందరికి జవాబుదారిగా వాటిని నిర్వహించటం ఎలా అనేదానిపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ప్రస్తుతం ఎక్కువ గ్రూపులు పొదుపుకే పరిమితం అవుతున్నాయి. ఉత్పత్తులు చేసే దశకు ఎదగాలి. కాని సభ్యులకు నైపుణ్యంలేదు. ఆ లోటు పూడ్చడానికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఉత్పత్తిలో భాగస్వాములు అయ్యేలా చేయాలని భావిస్తున్నాం. ఇప్పటికీ 2 లక్షల గ్రూపులకు బ్యాంక్ ఋణాలు అందినవి. మిగతా గ్రూఫ్‌లకు ఋణాలు అందేలా కృషి చేయాలి. ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఆ గ్రామంలోని అన్ని గ్రూఫ్‌లను సమన్వయ పరుస్తు ఫెడరేషన్‌గా ఏర్పాటు చేస్తే పటిష్టంగా ఉండటానికి తోడ్పడుతుంది. అందుకు చర్యలు చేపట్టాల్సివున్నది.

ప్ర॥ అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మీరు మహిళా లోకానికి ఇచ్చే సందేశం ఏమిటి ?

జ॥ సమాజంలో మహిళలు పురుషులతో పోల్చుకొని "మేము కూడా తీసిపోము" అనే భావం కల్గించుకోవాలి. మహిళల పట్ల అసమానత భావం, చిన్నచూపు పోవాలి. పిల్లల పెంపకంలో అమ్మాయిల పట్ల వివక్షత చూపకుండా అమ్మాయిలను, అబ్బాయిలను ఒకేలా పెంచాలి. మహిళలు అన్ని రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నారు. శాస్త్రవేత్తలుగా, డాక్టర్లుగా, పైలెట్లుగా ఇలా అన్ని రంగాలలో ప్రతిభావంతులుగా రాణిస్తున్నారు. కావున మేము కూడా పురుషులతో సమానం అనే ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవాలి. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి.

ఈమె పేరు **సుంకర సాయమ్మ**. నిజామాబద్ జిల్లా ఎడపల్లిగ్రామ పంచాయితీ లో గత 12సం॥ల నుంచి స్వీపరుగా పనిచేయుచున్నది. ఈమె పనే ఇంటిపేరై స్వీపర్ సాయమ్మగా పిలువబడుతున్నది. వీరికి పని గంటలు

లేవు. పెత్తందార్లు, పంచాయితీ అధికార్లు వీరిని పశువులకన్నా హీనంగా చూస్తున్నారు. గొడ్డుచాకిరీ చేయిస్తున్నారు. చెత్తఎత్తివేయటం వల్ల అనేక అంటువ్యాధులు వస్తున్నాయి. వైద్యసదుపాయాలు లేక అనేక మంది చనిపోయారు.

ఎన్నికలకు ముందు సర్పంచ్ ఈమె జీతం రూ.750/-లు పెంచారు. ఎన్నికల తర్వాత కొత్త సర్పంచ్ రూ.620/-లకి తగ్గించారు. అది కూడా సక్రమంగా ఇవ్వటం లేదు. ఈ జీతమే ఆమెకు జీవనాధారం. భర్తకు కూలీ తరచుగా దొరకదు. ఉన్న ఒక్క కూతురు అనారోగ్యంతో బాధపడుతుంది. వైద్యం చేయించే ఆర్థిక స్తోమతలేదు. బ్రతుకు భారమై చావుతప్ప మార్గంలేదని విలపిస్తున్నది.

సాయం చేస్తారని డ్వాక్రా గ్రూఫ్‌లో చేరినది. వారు చెప్పేదొకటి చేసేదొకటి. అందుకే ఆమె పైనలు తీసుకొని బయటకు వచ్చినది. చంద్రబాబు విధానాల వల్ల మాకీగతి పట్టింది. ఆ విధానాలు అపాలి. అందరం సంఘం పెట్టుకొని మా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నాం అని ఆమె అంటుంది.

సిమెంట్ కార్మికుల పోరాటం







నల్గొండ జిల్లాలోని ఇండియా (రాశి) సిమెంట్స్, కాకతీయ సిమెంట్స్, సురభి పాలీప్లాస్టీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 24న జిల్లా పరిషత్ భవనాన్ని ముట్టడించారు. సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ పిలుపు మేరకు జరిగిన ఈ ముట్టడిలో 1200 లమంది కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా సిఐటియు కార్యాలయం నుండి జడ్.పి వరకు ప్రదర్శనగా వెళ్ళారు. కార్మికులను కార్యాలయంలోకి వెళ్ళకుండా 30 నిముషాలపాటు పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు పెద్ద సంఖ్యలో సమీకరించారు.

సమావేశం జరుగుతున్న హాలు వద్దకు కార్మికులు, వారి నాయకులు వెళ్ళి మంత్రి ఉమామాధవరెడ్డి, ఛైర్మన్, జిల్లా కలెక్టర్ సమావేశం హాలు నుండి బయటకు వచ్చి వినతి పత్రం స్వీకరించారు. వారం రోజులలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ధర్నానుద్దేశించి సిఐటియు రాష్ట్ర వుపాధ్యక్షులు పి.అనంతరామశర్మ, జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జె.రంగారెడ్డి, టి.వీరారెడ్డి, సిపియం జిల్లా కార్యదర్శి సి.వి.శీతారాములు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి టి.గోపి, జె.బసవయ్య,డి. మల్లేశం, అంజయ్య, చంద్రశేఖర్, జె.శ్రీనివాస్, కె.నర్సిరెడ్డి, యస్.డి.హషం సలీం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజా పరిషత్తు సమావేశం సి.పి.ఎం. జిల్లా ప్రజా పరిషత్తు వైస్‌ఛైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మాణం క్రింది విధంగా వుంది. సమావేశం తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

జిల్లాలోని ఇండియా సిమెంట్స్ (రాశి), మేళ్ళ చెరువు మండలం దొంతపాడు వద్ద గల కాకతీయ సిమెంటు, నార్కట్‌పల్లి సురభి పాలీ ప్లాస్ట్ కంపెనీల యాజమాన్యాలు కార్మికులు చట్టబద్దంగా యూనియన్ పెట్టుకోవడాన్ని సహించలేక కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. ప్రభుత్వంతో అనేక రాయితీలు పొందుతున్న యాజమాన్యాలు కార్మికుల హక్కుల ఎడల చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి. చట్టబద్దంగా యూనియన్ పెట్టుకున్న దానిని సహించలేక ఇండియా సిమెంట్స్ యాజమాన్యం 30 మంది కార్మికులను సురభి యాజమాన్యం 25మంది కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించాయి. 5,6 నెలలుగా పరిశ్రమల కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని అనేక ఆందోళనలు చేస్తున్నారు.

కాకతీయ సిమెంటు యాజమాన్యం కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ చట్ట వ్యతిరేకంగా యూనియన్ అధ్యక్షున్ని బదిలీ చేసింది. ఆ ప్రాంత రైతాంగం ప్రయోజనాలను దెబ్బ తీస్తుంది. కార్మికులు, రైతాంగం సమస్యలపై ఫిబ్రవరి శాంతి యుతంగా ప్రదర్శనలు చేస్తున్న ప్రజాప్రతినిధులపై, కార్మికలు, రైతులపై అమానుషంగా లాఠిచార్జి చేయించి, అక్రమ కేసులను బనాయించింది. ఇండియా సిమెంటు యాజమాన్యం కూడా ఫిబ్రవరి 8న కార్మిక ప్రదర్శనపై లాఠీచార్జి చేయించి కేసులు బనాయించింది.

జిల్లాలో పరిశ్రమ యాజమాన్యాలు ప్రభుత్వంతో అనేక రాయితీలు పొందుతూ, అక్రమ మార్గాలలో ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయలు గండి కొడుతున్నాయి. కార్మికుల చట్టబద్ధమైన హక్కులను, ప్రయోజనాలను కాలరాస్తున్నాయి. నెలలు తరబడి కార్మికులు ఆందోళన చేస్తున్నా యాజమాన్యాలు సమస్యను పరిష్కరించ కుండా కాలయాపన చేయడాన్ని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఖండిస్తున్నది. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మాణం చేస్తున్నది.

వెంకటగిరి మండల కార్మికుల ధర్నా

ఉద్యోగుల సంఖ్య కుదింపుకు నిరసనగా, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అన్ని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కార్మికులు నెల్లూరు జిల్లా వెంకటగిరి మండల కేంద్రంలో ఫిబ్రవరి 4న ధర్నా నిర్వహించారు.

యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు టి.వెంకట్రామి రెడ్డి, ఆర్.టి.సి.ఎస్.డబ్ల్యు.ఎఫ్. నాయకులు బి.క్రిష్ణయ్య, గోపాలయ్య, ఉదయ భాస్కర్, మండల గ్రామసేవకుల సంఘం అధ్యక్షులు మాధవయ్య, అంగన్‌వాడీ వర్కర్ రేవతి ధర్నానుద్దేశించి ప్రసంగించారు.

ప్రధాన సమస్యలు

1. జీ.వో.774ను రద్దు చేయాలి.
2. సమ్మె కాలంలో తొలగించిన ఆర్.టి.సి క్యాజువల్ కార్మికులను మరలా పనిలోకి తీసుకోవాలి.
3. అర్హులైన విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలి.

ధర్నా అనంతరం పైన పేర్కొన్న సమస్యలతో ఎం.ఆర్.ఒకు మెమొరాండం సమర్పించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఎం.ఆర్.ఒ.ని కోరారు.

బానిసత్వానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాటం సాగించాము.

విశాఖపట్నంలో 1200 వున్న విశాఖ ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్ (విఇపిజెడ్)లో వరల్డ్‌వైడ్ డైమండ్స్ కార్మికులు గత రెండు నెలలుగా సిఐటియు నాకయత్వంలో చేసిన పోరాటం అందరినీ ఆకర్షించింది. ఆకరణ అంటే కార్మికులు చేసిన సమరశీల పోరాటం అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశముగా మారింది. ఆ పోరాటంలో ఏక్షన్ కమిటీ సభ్యురాలు **ఈశ్వరి.** ఈశ్వరితో శ్రామిక మహిళా సమన్వయకమిటీ నాయకురాలు **రమ** ఇంటర్వ్యూ చేశారు.

1. ఈశ్వరిగారు మీరు ఎంతకాలం నుంచి విఇపిజెడ్‌లో పని చేస్తున్నారు? ఏం పని చేస్తున్నారు ?

మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. టాప్ ఫినిషింగ్ అంటే స్టోన్స్ చివరగా పాలిష్ పెట్టేది.

2. మీ ఫ్యాక్టరీ లోపల పని పరిస్థితులు వివరిస్తారా ?

నా అనుభవమే తీసుకోండి. నేను మొదట సెక్షన్ సూపర్‌వైజరుగా పనిచేసే దానిని. అనేక మందికి ట్రాయినింగ్‌లు ఇచ్చాను. అటువంటిది మా సెక్షన్‌లో పార్సిల్ మిస్ అయిందన్న (వాళ్ళే దాచేసి) నన్ను సెక్షన్ సూపర్‌వైజరు నుండి మామూలు వర్కరు చేశారు. మొత్తం సెక్షన్ అందరికీ 500 రూపాయల చొప్పున జీతం కట్ చేశారు.

3. డైమండ్స్ విలువయినవి కదా మరి మిస్ అయితే యాక్షన్ తీసుకుంటారుకాదా ?

అసలు మా కంపెనీలో చెత్తకూడా మిస్ కావడానికి అవకాశం లేదండి. ఎందుకంటే అన్ని సెక్షన్‌లకి కెమెరాలు సెట్ చేసి వుంటాయి. మేం ప్రక్కవాళ్ళతో మాట్లాడినా వెంటనే వచ్చి హెచ్చరిస్తారు. వాళ్ళే కావాలని మమ్మల్ని భయపెట్టి అదుపులో వుంచాలని అప్పుడప్పుడు అలా చేస్తుంటారు.

4. మహిళా కార్మికులు ఎదుర్కొనే సమస్యలు ఏమిటి ?

ప్రతినెలా మాకు వచ్చే ఇబ్బంది అప్పుడు ఒక్కోసారి బాత్‌రూంలో కెళ్ళి నిలబడుతాం రెస్ట్‌తీసుకోవాలని. అప్పుడు తలుపులు కొట్టి తోసేసి బయటకు రమ్మంటారు. మమ్మల్ని మాత్రం రెస్ట్ రూంకి పంపించరు. స్త్రైప్‌తో వచ్చే వేస్ట్ క్లాత్‌లు అర్జంటు అయితే మేం ఉపయోగించేవాళ్ళం. తరువాత అవి కూడా మమ్మల్ని వాడనిచ్చేవారు కాదు. పోనీ శలవు పెడదామంటే ఇవ్వరు. సస్పెండు చేస్తారని భయంతో ఎంత ఇబ్బంది అయినా మేం అలాగే 9 గం॥లు పని చేస్తాము. అర్జంటుగా స్టోన్‌లు చేయ్యమంటారు. అప్పుడు బాత్‌రూం పర్మిషన్ కూడా ఇవ్వరు. మంచినీళ్ళు త్రాగనివ్వరు.

ఇక్కడ ఇంకో ప్రమాదకరమయినది ఏమిటంటే గర్భవతి అయితే ఉద్యోగం నుంచి తొలగించడం. అలా చాలా మందిని తొలగించారు. లక్ష్మి అనే కార్మికురాలు తను గర్భవతినని తెలిస్తే ఎక్కడ ఉద్యోగం నుంచి తొలగిస్తారో అని వరుసగా రెండుసార్లు అబార్షన్ చేయించుకున్నది.

6. మీరు 40రోజుల పాటు సుదీర్ఘమైన సమ్మె చేశారు ? దానిలో మి అనుభవాలేమిటి ?

జోన్‌లో యూనియన్ గురించి మాట్లాడినా ప్రశ్నించినా తొలగిస్తారు. అటువంటి జోన్‌లో మాకంటే ముందు సినర్జీస్ దొరె కంపెనీ కార్మికులు సమ్మె ద్వారా వాళ్ళ సమస్యలను పరిష్కరించుకోగలిగారు. మేం కూడా అదే స్ఫూర్తితో సిఐటియు నాయకత్వంలో సమ్మె చేశాము. మొత్తం కార్మికులందరినీ ఇందుకు సన్నద్ధం చేసిన తరువాతే సమ్మెకు దిగాము. అందువలనే ఇన్ని రోజులైనా మా ఐక్యత చెక్కు చెదరకుండా విజయం సాధించాము.

7. మిమ్మల్ని పోలీసులు అరెస్టు చేశారా ?

అరెస్టు చేయ్యడమే కాదు కామర్స్ సెక్రెటరీ వచ్చినపుడు మమ్మల్ని విపరీతంగా కొట్టారు. అందరూ మగపోలీసులే. అంతకుముందు ఎప్పుడూ పోలీసులని దగ్గర నుంచి చూడలేదు. ఆడపిల్లల్ని రోడ్ మీద లాగెశారు. కొట్టారు. అదంతా భయంకర వాతావరణం.

8. పోరాట సంఘీభావం మద్దతు గురించి తెల్పండి ?

పోలీసుల నిర్బంధం పెరిగిన కొలదీ మాలో ఐకమత్యం, పోరాటపటిమ మరింత పెరిగాయి. వరల్డ్‌వైడ్‌లో వున్న ఇంక్ యూనిట్ బెల్జియం కార్మికులు కూడా సమ్మెలోకి దిగడం మా బలం 350 నుంచి 1200 అయ్యింది. విశాఖపట్నం సిటీలో కార్మికులు ప్రదర్శన చేశారు. మాకు సంఘీభావంగా విశాఖ పట్నంలో వున్న కార్మిక వర్గం అంతా పెద్ద ర్యాలీ, బహిరంగసభ గాజువాకలో నిర్వహించారు. ఇది మాకు చాలా ధైర్యాన్నిచ్చింది. మద్రాస్ ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్ నుంచి యూనియన్ ప్రధాన కార్యదర్శి మా పోరాటానికి మద్దతు తెలియజేయటానికి వచ్చారు. అప్పుడు మౌన ప్రదర్శన చేశాము. మా సమస్య జాతీయ స్థాయికి వెళ్లారు. అలాగే మాకు మద్దతుగా మా పోరాట విజయాన్ని కోరుకుంటూ విశాఖపట్నంలో వున్న ప్రభుత్వరంగ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 60 వేల మంది మా కోర్కెల బ్యాడ్జీలు ధరించారు. మేం ఎక్కడికి వెళితే అక్కడ మమ్మల్ని సాదరంగా ఆహ్వానించి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమం వలన మాకు నైతికం వున్న బలం తెలిసింది. అంతిమ విజయం మాదే అన్న విశ్వాసం కలిగింది. ధర్నాలు, నిరహారదీక్షలు రోజు ఏదో కార్యక్రమం పేపర్లలో మిడియాలో రోజు మా పోరాటం పై చర్చ జరిగింది. వీటన్నింటికి పరాకాష్టగా సిఐటియు ఆలిండియా కార్యదర్శి ఎం.కె.పాంధే కూడా వచ్చి మాకు మద్దతు తెలియజేశారు. అన్ని వైపుల నుంచి మాకు సానుభూతి, సంఘీభావం వచ్చింది.

9. సమ్మె పోరాట విజయాలను తెలియజేస్తారా ?

ఈ పోరాటం ద్వారా మేం పొందిన మొట్టమొదట బహోమతి కార్మికుల ఐక్యమత్యం. గతంలో మాకు లేని సంఘటిత శక్తి ఇప్పుడు మాకు వచ్చింది. ఈ బలం చాలు మాకు లోపల జరిగే అన్యాయాలను, వేధింపులను ఎదుర్కొనటానికి. అలాగే మేనేజ్‌మెంట్ మొండి వైఖరి కారణంగా జిల్లా కలెక్టరు, మంత్రి, ఎం.పి, గార్లు చొరవ తీసుకొని ఖచ్చితమైన హామీలు ఇచ్చారు. See backside ఆ హామీలతో మేం లోపలికి వెళ్ళాము. ఇది పెద్ద విజయమే మాకు.

10. యాజమాన్యం ఎందుకు మొండిగా వున్నది ?

రాష్ట్ర ప్రభుత్వం విఇపిజెడ్ పెట్టుబడిదారులతో చేసుకున్న ఒప్పందం వలనే.

విఇపిజెడ్‌లో ఎటువంటి యూనియన్లని, సమ్మెల్ని అనుమతించాం మీరు కావలసినంత దోపిడి చేసుకొండి అంటూ ఒప్పందం చేసుకున్నది. మా పోరాట కాలంలో ఆ యం.ఓ.యును బయట పెట్టమని మేం కోరాము. కానీ ప్రభుత్వం నుంచి సమాధానం లేదు.

11. చివరగా ఒక శ్రామిక మహిళగా మిగిలిన కార్మిక వర్గానికి, శ్రామిక మహిళలకి మీరు మీ అనుభవం నుండి చెప్పేది ఏమిటి ?

నేను పెద్ద అనుభవం ఉన్నదానిని కాదు. అయితే ఇప్పుడు మేం చేసిన పోరాటం మాకు ధైర్యాన్నిచ్చింది. కార్మికులంతా ఐక్యంగా ఉండీ సాధించలేనిది అంటూ ఏవీ లేదనిపించింది. మేం ఇదే స్ఫూర్తితో మా యూనియన్ ద్వారా మా సమస్యలను పరిష్కరించుకుంటాము. ముఖ్యంగా మహిళలు కదలరు వాళ్ళకి భయం అంటారు. కానీ పోరాటం జరిగేటపుడు వాళ్ళు తెగిస్తారు అనేది మా అనుభవం.

స్ఫూర్తి దాయకం.... ఈ వర్క్‌షాపు

ఫిబ్రవరి 19,20 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య కళానిలయంలో జరిగిన వర్క్‌షాప్ వుత్తేజాన్ని నూతన స్ఫూర్తిని ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థల సమాఖ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుచెరగుల నుండి ఉద్యోగులుహాజరయ్యారు. పాల్గొన్న వారందరూ శ్రద్ధతో మేధావుల వుపన్యాసాలు విన్నారు. లోతుగా చర్చించారు. అనేక వ్యయ ప్రయాసల కోర్చి నిర్వహించిన ఈ రెండు రోజుల వర్కుషాపు సెషన్స్ జయప్రదంగా జరిగాయి.

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సుకుమల్‌సేన్ వర్క్‌షాపును ప్రారంభించారు. ఆయన ఉపన్యాసపాఠం :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను బలిచేస్తున్నాయి. ప్రభుత్వ రంగంపై ఆధారపడి ప్రైవేట్ రంగం బలపడింది. ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాల్లో నడుస్తున్నాయని తప్పుడు ప్రచారం చేసి తక్కువ ధరకు ప్రైవేట్ వారికి అమ్ముతున్నారు. ప్రభుత్వ రంగంని నాశనం చేస్తే దేశం మొత్తం సంక్షోభంలో పడుతుంది. దేశ ప్రయోజనాల కోసం ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలసిన బాధ్యత ఆ సంస్థల ఉద్యోగులపై ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవటంలోనే ఉద్యోగ భద్రత కూడా ఉంటుంది. సరళీకరణ ఆర్థిక విధానాల కారణంగా ఈ పదేళ్ళలో నిరుద్యోగుల సంఖ్య కోటి 20 లక్షలకు చేరింది. ప్రస్తుతమున్న వ్యవస్థను మార్చకుండా సంక్షోభాన్ని తొలగించలేము. అందుకోసం అన్ని వర్గాలను కలుపుకొని కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

త్వరగా లాభాలు తెచ్చిపెట్టే పరిశ్రమలలోనే ప్రైవేటీ సంస్థలు పెట్టుబడులు పెడతాయి. నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి లాంటి వాటిలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రవేట్ సంస్థలు ముందుకురావని జవహార్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ జయతీఘోష్ అన్నారు. ప్రభుత్వ రంగసంస్థల అమ్మకాల్లో పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకుంటుంది. లాభార్జనేధ్యేయంగా కల ప్రైవేట్ సంస్థలు ప్రజలకు సేవలు అందించలేవు. ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో ప్రభుత్వ ఉద్యోగుల శాతం తక్కువ. 10% ఉద్యోగాలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం వల్ల పెరిగే జనాభాకు సరైన సేవలందించలేక పోతున్నారు.

ప్రైవేట్ సంస్థ ఆధీనంలోని బ్రిటిష్ రైల్వేస్ లాభాలకు ప్రాధాన్యం ఇచ్చి భద్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదాలు పెరిగాయి. చార్జీలు పెంచటమేకాక ప్రజలకు సరైన సేవలందించ లేకపోయినది.

సంక్షోభంలో పడిన బ్రిటిష్ రైల్వేస్‌ని ప్రభుత్వం తిరిగి జాతీయం చేసినది. న్యూజిలాండ్ ప్రధాన సేవలందించే ప్రభుత్వ సంస్థలను 1990లలో ప్రైవేటీకరించినది. అవి అన్నీ ప్రజలకు సరైన సేవలందించ లేకపోయినవి. సంక్షోభంలో కూరుకుపోయిన వాటిని జాతీయం చేయనున్నట్లు ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించినది.

సెప్టెంబర్ ఉగ్రవాదుల దాడుల తర్వాత అమెరికా తన విమానాశ్రయాలలో ప్రవేటు భద్రతా సిబ్బంది స్థానంలో ప్రభుత్వ సిబ్బందిని నియమించింది. రీనేషనలైజేషన్ ఆర్డినెన్స్ రూపొందించిందన్న విషయం ప్రైవేటీకరణ మోజులో కొట్టుకుపోతున్న మన ప్రభుత్వాలు గుర్తించాలన్నారు.

రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి వి.కె.శ్రీనివాసన్ రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థల్లో జరుగుతున్న సంస్కరణలను సమీక్షించారు. ప్రభుత్వ రంగ సంస్థలు రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను వివరిస్తూ శ్రీ యం.జగ్గరాజు నేతృత్వంలో రూపొందిన వీడియో ఫిల్మ్‌ను ప్రదర్శించారు. డాక్యుమెంట్ ఉత్తేజాన్ని ఇచ్చింది. వర్క్‌షాపులో క్రింది అంశాలపై మేధావుల ఉపన్యాసాలు, చర్చలు జరిగాయి.

మొదటి రోజు 4 అంశాలపైన, రెండవరోజు 5 అంశాలపైన మేధావులు ఉపన్యసించారు. అంశాలు :1.ప్రారంభ సభ, 2.ప్రభుత్వ రంగ సంస్థల సంస్కరణలపై సమీక్ష. 3.ప్రైవేటీకరణ లేబరు సమస్యలు. 4.రాజ్యాంగం - ప్రభుత్వ రంగం సామాజిక బాధ్యతలు. 5.ప్రభుత్వరంగ సంస్కరణలు, నిమ్నజాతులపై ప్రభావం. 6.ప్రభుత్వ రంగంలో వర్క్‌కల్చరు. 7.ఎలక్ట్రిసిటీ రంగంలో సంస్కరణలు. 8.సంస్కరణలు - పారిశ్రామిక ప్రగతి. 9.భవిష్యత్ కర్తవ్యాలు.

ఈ వర్క్‌షాపులో సుకుమల్‌సేన్, అప్పన్ వంటి ఆలిండియా ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రముఖ ఆర్థికవేత్త ప్రొ॥జయతి ఘోష్, కేంద్ర కార్మిక సంఘాల నాయకులు. ప్రొఫెసర్లు, మేధావులు, రిటైరయిన ఐ.ఎ.ఎస్. అధికారులు, పలు ప్రభుత్వ శాఖల వున్నతాధికారులు పలు అంశాలపై ప్రసంగించారు.

ఎ.పి. పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వర్క్‌షాప్



దృశ్యమాలిక





Printed & Published by Sri Nanduri Prasad Rao On behalf of CITU A.P. State Committe from N.V.B Smaraka Kendram, 1-1-1-60/4, Musheerabad, Hyderabad - 20, Type setting & Printing at Prajasakti Daily Printing Press, RTC'X' Roads, Hyderabad - 20. Editor Y. Siddhaiah.

Vision of Andhra Government

Development of Women & Children for a better tomorrow

CM's Vision 2020 - Empowering Women & Children

"Empowerment of Women & Child through proactive measures"
— Nara Chandrababu Naidu
(Hon'ble Chief Minister of A.P.)

Goals under Vision 2020 Empowering Women

- Increasing gender sensitisation through training.
- Address gender inequalities in education, employment and nutrition.
- Increasing gender sensitivity in Health, Welfare and Economic Programmes
- Prevent atrocities against women.
- Launching social security schemes for aged, disabled and widowed.

POLICIES

Women empowerment policy.

INSTITUTIONS

For orphan children & destitute women :

• Shishuvihars • Children Homes • Collegiate Home • Working Women Hostels • Service Homes • State Homes • Old Age Homes • Rescue Homes.

Goals under Vision 2020 Development of Children

- Protecting child rights.
- Safeguarding child health.
- Ensuring maternal health.
- Eradicating Malnutrition.
- Expanding early childhood care & education.
- Ensuring education for every child.
- Eliminating child labour
- Special protection to girl child and adolescent.
- Caring for disabled children and children in difficult circumstances.

SCHEMES

Girl Child Protection Schemes -
To remove prejudices against the girl child by helping parents in ensuring proper education and prevention of early marriage.
Number of beneficiaries for 2001-2002 : 50,000
Budget Allocated Rs.30 crore.

Integrated Child Development Services -
Worlds largest network of Integrated Family & Community Services.
Number of beneficiaries : 82,51,757
Budget Allocated Rs.142.89 crore.

Balika Samrudhi Yojana -
To remove the negative attitude of family and community towards a girl child.
Number of beneficiaries for 2001-2002 : 54,000.
Budget Allocated Rs.3.45 crore.

Pradhan Mantri Gramodaya Yojana
To eradicate malnutrition amongst 0-3 yr children by adding nutritional coverage through ICDS.
The scheme has excellent acceptance from children and beneficiaries.
Number of beneficiaries for 2001-2002 : 4,52,744
Budget Allocated Rs.42.62 crore.

Supplementary Nutrition Programme at Anganwadi

ADOPTION

The government has taken comprehensive measures to strengthen & regulate the system of adoption.

- Adoption cell opened in the Directorate
- District level workshops conducted
- VCA reconstituted with a view to effectively facilitate incountry adoption
- Active software to monitor adoption cases
- Existing rules and regulations are being studied to bring out a comprehensive legislation on child adoption
- The necessary rules are being enforced to streamline the adoption process.

Training Programme at Mothers Committee

HOLISTIC DEVELOPMENT OF CHILDREN

36877 ANGANWADI NETWORKS

Operating as a village resource centre, Anganwadi aims to lay the foundation for integrated development of women and children. It is a unique concept that had been incorporated as one of the earliest among the states, in A.P. It also seeks to improve the conditions of children and offers a host of services.

Health : Immunization, Health checkups, Primary Health care, Treatment of minor illnesses.
Nutrition : Supplementary feeding, Growth monitoring, Health education
Convergence : Environmental sanitation, Women Welfare, Adolescent girls scheme.

2,95,016 MOTHERS COMMITTEE A DYNAMIC CHANGE AGENT

They are the catalysts, participants and recipients who -

- Promote sense of ownership
- Ensure contextuality and sustainability of the initiative.
- Mobilize community involvement.
- Change social attitude and community practices.
- Bring about advancement, development and empowerment of women.

Government of Andhra Pradesh

Department of Women Development & Child Welfare

Government of Andhra Pradesh
8-3-222, Vengal Rao Nagar, Ameerpet, Hyderabad - 500 038.

KLV01A 338

TWO-DAY WORKSHOP
ON
PROTECT PUBLIC SECTOR - PROTECT PUBLIC INTEREST
19th - 20th FEB. 2002
A P PUBLIC SECTOR EMPLOYEES FEDERATION
A.P. PUBLIC SECTOR EMPLOYEES FEDERATION
HYDERABAD
WORKSHOP
"PROTECT PUBLIC SECTOR TO PROTECT PUBLIC INTEREST"

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLV01A338
పుస్తకం పేరు	కార్తిక [illegible]
తారీఖు	25/8/23
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	41
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	31 TO 34
తయారు చేసినది	Nandini
పేజీలు విడదీసినది	Nandini
స్కాన్ చేసినది	Nandhu
పరీక్ష చేసినది	pragathi
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	No
పరిస్థితి	good